లేదని కొన్నాళ్ళ క్రితం సర్వే చేసి ఎల్ఐసి నుంచి లోన్ తీసుకుని సరైన పద్ధతిలో చేయాలని మొదటి పేజ్ తీసుకున్నారు. పాటిగడ్డ వద్ద ఇవాగరేట్ చేస్తారు. ప్రతి పక్షం వారికి కూడా తెలుసు. ఆ విధంగా ఉభయ నగరాలలో చేస్తున్నారు. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు స్పీకర్ గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

## NON - OFFICIAL RESOLUTION

**Re : Establishing Mineral based Industries in the State**

**Sri M. Omkar : I beg to move :**

"This House recamends to the Government that immediate appropriate steps be taken to establish mineral based industries in our State as plenty of raw materials are available in our State".

**Mr. Deputy Speaker : Resolution moved.**

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, సహజ వనరులకు పుట్టినిల్లు ఆంధ్ర ప్రదేశ్. అందులో భాగమే ఖనిజ సంపద. లోటు ఏ మాత్రం లేదు. పుష్కలమైన ఖనిజ సంపద ఉంది. బెరైటిస్, అస్బెస్టాస్, రాగి, సున్నం, బొగ్గు ఏ మినరల్ తీసుకున్నా చాలా హెచ్చుగా ఉంది. నేను సేకరించిన లెక్కల ప్రకారం చూస్తే భారత దేశంలో దొరికే మొత్తం ఖనిజాలలో మూడవవంతు ఆంధ్రప్రదేశ్‌లో ఉందని స్పష్టమవుతుంది. ఆరు కోట్ల జనాభా ఉంటే అందులో సుమారు ఒక కోటి మంది పూర్తి నిరుద్యోగులు, లేదా అర్ధ నిరుద్యోగులు. భారతదేశంలో లభ్యమయ్యే ఖనిజ సంపదలో మూడవ వంతు మన రాష్ట్రంలో పెట్టుకుని ఇంతమంది నిరుద్యోగులతో బాధపడుతున్నాం. పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఎన్నో అవకాశాలున్నప్పటికి మనం చేసుకోలేకపోతున్నాం. అంగట్లో అన్నీ ఉన్నాయి, అల్లుడి నోట్లో శని అన్నట్లు ఉంది మన పరిస్థితి. 1974-75 సంవత్సరంలోనే రిజర్వ్ బాంకు వారు, ఆంధ్ర బాంకు వారు ఒక కమిటీగా ఏర్పడి ఒక రిపోర్టు ఇచ్చారు. వారు చాలా సర్వే జరిపారు. చాలా వివరమైన రిపోర్టును ఆ రోజులలోనే ప్రభుత్వానికి పంపారు. ఇంతవరకు దాని అతీగతి తేలడం లేదు. అది ఉన్నట్లో లేనిట్లో పరిశీలిస్తున్నట్లో ఏమైనా రికమెండేషన్లు చేసినట్లో ఏమీ తెలియదు. పోయిన సారి కొన్నిటిలో ఇటువంటి తీర్మానం వస్తే పారిశ్రామిక మంత్రిగారు జవాబు ఇస్తూ 1981

జనవరిలో చీఫ్ సెక్రటరీ, ఇండస్ట్రీస్ సెక్రటరీ, పిడబ్ల్యు సెక్రటరీ వగైరాలతో ఒక
కమిటీ వేసినట్లు చెప్పారు. 1974-75 లో రిజర్వు బాంకు, ఆంధ్ర బాంకు వారు
ఏర్పాటు చేసిన కమిటీ రిపోర్టు ఏమైనది, సంవత్సరం క్రితం మీరు ఏర్పాటు చేసిన
కమిటీ ఏమైనా సర్వే చేసారా, రిపోర్టు ఇచ్చారా ఇవేమీ మనకు తెలియదు.

మనకు వున్న వనరులనుబట్టి చూసినపుడు మనము పారిశ్రామికంగా ఎంత
వెనుకబడివున్నామో ప్రత్యేకించి చెప్పవలసిన పని లేదు. ప్రధానంగా మన రాష్ట్రం 12-30p
వ్యవసాయ రాష్ట్రముగా వుంటున్నది. ఉన్న కొద్దిపాటి పరిశ్రమలలో కూడ ఖనిజ
సంపద ఆధారం చేసుకొని వృద్ధి చెందవలసిన పరిశ్రమలు తక్కువగా వున్నాయి.
అని చెప్పడానికి బాధగా వుంది. భారీ పరిశ్రమలు కాని, మధ్య తరహా పరిశ్రమలు
కాని 353 వుంటే అందులో ఖనిజ సంపద ఆధారంగా చేసుకొని నిర్మించిన పరి
శ్రమలు 17 మాత్రమే వున్నాయి. నూటికి 5 మాత్రమే ఈ రంగములో వున్నాయి.
బేరియం కెమికల్స్, గ్లాస్ ఫ్యాక్టరీ, స్పాంజి ఐరన్ ఫ్యాక్టరీ, కాస్టిక్ సోడా, కోల్
మైన్స్ ఇట్లా కొన్ని వున్నప్పటికి అవి కేవలము నూటికి 5 వంతులు మాత్రమే
వున్నాయి. ఈ ముఖ్యమైన సమస్యమీద రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసు
కొనవలసి వుంటుంది. శాసనసభలో గాని, శాసన పరిషత్తులో గాని అనధికార
తీర్మానాల రూపములో గాని, ప్రశ్నల రూపముతో గాని వచ్చినపుడు తప్పక శ్రద్ధ
తీసుకొంటాము, పరిశీలన చేస్తాము అని చెప్పేవి మాటలుగానే మిగిలిపోతున్నాయి
ఎంతకాలము మాటలతో కాలము గడుపుతారు ? ఇప్పుడైనా ఒక పరిశ్రమకు అవ
సరమైన నిపుణులు, వనరులు సమకూర్చుకొనడానికి మనకు వున్న యంత్రాంగాన్ని ఈ
రంగానికి సంబంధించినవారిని కదిలించి ప్రైవేటు రంగములో కాని ప్రభుత్వ రంగ
ములో కాని మన ఆత్మ గౌరవానికి భంగము కాని పరిస్థితులలో, రాష్ట్ర పారిశ్రా
మిక అభివృద్ధికి హాని జరగని పరిస్థితులలో, స్వాతంత్ర్య, వ్యక్తిత్వ ప్రతిపత్తికి
దెబ్బ తగలని పరిస్థితులలో విదేశాలనుంచి అయినా సహాయాన్ని స్వీకరించవలసి
వుంటుంది. అటువంటి సహాయాన్ని తీసుకొని మనకు వున్న ఈ ఖనిజ వనరులను
బాగా ఉపయోగంలోకి తీసుకువచ్చేట్లు పరిశ్రమలను స్థాపించాలి. పెద్ద ఎత్తున నిరు
ద్యోగ సమస్యను రూపుమాపడానికి పూనుకోవలసివుంటుంది. ఇది వివాదాస్పదమైన
తీర్మానము కాదు. ప్రభుత్వం దీనిని అంగీకరించడానికి సిద్ధముగా వుందని సభా
నాయకులు చెప్పారు. చాల సంతోషము. ఇల్లు అలకగానే పండుగ అయినట్లు
కాదు. అంగీకరించడమనేది చాలసార్లు వస్తున్నది. కార్య రూపములోకి తీసుకు
రావడమనేది ముఖ్య సమస్య. దీనిని దృష్టిలో పెట్టుకొని సంవత్సరంలోగానో,

రెండు సంవత్సరాలలోగానో ఇన్ని పరిశ్రమలు పెడతాము, ఇన్నివేలమందికి ఉద్యోగాలు చూపిస్తాము, ఇన్ని మెట్రిక్ టన్నులు ఉత్పత్తి చేస్తామనే విధంగా చెబితే ఒక అర్థము వుంటుంది. ప్రజలకు ఒక విశ్వాసము వుంటుంది. అదేమీ లేకుండా అంగీకరిస్తాము, తరువాత ఆలోచిద్దాము అని చెబితే ఉపయోగము లేదని చెబుతూ ఈ తీర్మానమును అందరూ ఏకగ్రీవముగా ఆమోదించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. శ్రీరామమూర్తి :— అధ్యక్షా, ఓంకార్‌గారు, తదితర మిత్రులు ప్రతిపాదించిన తీర్మానమును బలపరుస్తున్నాను. మనకు ఎన్నో రకాలైన ఖనిజాలు వున్నా వాటిమీద వచ్చే ఆదాయము మనకు అందకుండా ఇతర దేశాలకు పోయే పరిస్థితి వస్తున్నది. దీనివల్ల మన దేశానికి చాల నష్టము కలుగుతున్నది. అందువల్ల వారు ప్రవేశపెట్టిన తీర్మానమును సభ ఏకగ్రీవముగా ఆమోదించాలని మనవి చేస్తూ మన రాష్ట్రములో ఎటువంటి ఖనిజాలు లభ్యమౌతున్నాయి, వాటివల్ల ఎటువంటి ప్రొడక్ట్సు చేయవచ్చు అనేది సర్వే జరిపి ప్రతి జిల్లాకు ఒక రిపోర్టును తయారుచేయడం చాల అవసరము. చాలసార్లు శాసనసభ్యులు సూచించినప్పటికీ సర్వే రిపోర్టులు తయారుకాలేదు. ఐరన్ ఓర్‌ని ఉపయోగించుకొంటూ పరిశ్రమలను పెట్టుకొనవలసిన అవసరం ఎంతో వుంది, బచేలి, కిరెండేల్‌లలో కొన్ని వందల సంవత్సరాలు ఐరన్ ఓర్ ఎక్స్‌పోర్ట్ చేసినా కావలసినంత రామెటీరియల్ అక్కడ వుంది. మనము రు. 5/- లకు పంపించే వస్తువు రు. 1500/- లకు కొనుక్కొనే పరిస్థితి ఏర్పడుతోంది. విశాఖపట్నంలో స్టీల్ ప్లాంటు ఏర్పాటైనపుడు అక్కడున్న రామెటీరియల్‌ని సద్వినియోగం చేసుకొనడానికి అవకాశం వుంటుంది. వెనుకబడిన ఏరియాలలో పరిశ్రమలను పెట్టి తద్వారా రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలని చెబుతూ ఈ తీర్మానమును సభ ఏకగ్రీవముగా ఆమోదించాలని మనవిచేస్తున్నాము.

శ్రీ పి. శోభనాద్రీశ్వరరావు :— ఓంకార్‌గారు ప్రవేశపెట్టిన తీర్మానమును రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించడానికి సిద్ధముగా వుందని సభానాయకులు ఇంతకుముందు చెప్పారు. చాల సంతోషము. కేవలం తీర్మానము పాస్ చేయడముద్వారా మన బాధ్యత నెరవేరింది ఈరాష్ట్రములో పరిశ్రమల స్థాపన ఎక్కువగా జరుగుతుంది అనుకొంటే నేతి బీరకాయలో నెయ్యి ఎంత వుంటుందో దీనికి కూడ అదే గతి పడుతుంది. ఆంధ్రప్రదేశ్ ఫారమ్ అయినప్పటినుంచి యిప్పటివరకు ముఖ్యమంత్రులు మారారు. అప్పటినుంచి ఇప్పటివరకు కాంగ్రెసు పార్టీయే రాష్ట్రాన్ని పాలిస్తున్నది. కేంద్రప్రభుత్వం ఆంధ్ర ప్రజల అవసరాలను సీరియస్‌గా పరిగణనలోకి తీసుకొనడంలేదనేది నగ్న సత్యము. మొదట్లో మన దేశములో అంతకుముందున

స్టీలు ఫ్యాక్టరీలు గాక ప్రభుత్వ రంగములో ఇంకొకటి పెట్టాలన్నప్పుడు నిపుణుల కమిటీ మొదట విశాఖపట్టణాన్ని సూచించినది. విశాఖలో స్టీలు ప్లాంటు నిర్మాణము జరగాలని వేలమంది ఆంధ్ర యువకులు ఆందోళన చేసి ఎంతోమంది ప్రాణాలను అర్పించారు.

కాని వాస్తవానికి జరిగిందేమంటే చాలా తక్కువ క్వాలిటీ ఆఫ్ స్టీలు లభించే తమిళనాడులోని సేలంలో ప్లాంటును ఆల్రెడి పెట్టడం జరిగింది.

Salem steel plant is already producing steel.

మన దుక్క యినుము కాకపోయినా స్పెషల్ వెరైటీ తయారు చేస్తే మార్కెట్టులోకి వెళ్ళిపోయింది. అక్కడ డి యం కె గాని ఎ డి యం కె గాని ఏ ప్రభుత్వం వచ్చినప్పటికి గవర్నమెంటు ఆఫ్ యిండియా, మదరాసు రాష్ట్రం యిండస్ట్రియలైజేషను గురించి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటున్నారు ఆ రాష్ట్ర ప్రభుత్వముతో పాటు అక్కడ ఏ పార్టీ ప్రభుత్వానికి వచ్చినా సెంట్రల్ సర్వీసెస్‌లో వున్న తమిళియన్ ఫ్రెండ్స్ యీ సంవత్సరములో యీ ప్లానులో యీ యిండస్ట్రి పెట్టబోతున్నారు. మన తమిళనాడులో ఎక్కడ స్కోపు వుందో చూచుకోవాలని యింటిమేషను యివ్వడం, గవర్నమెంటు ల్యాండు ఎక్కడ ఎంత దొరుకుతుంది అనే అవకాశాలు, మిగతా యిన్సెంటివ్స్ ఏమిటి, నీటి సప్లయి వగైరాలన్నియు చూచుకోవడంతోపాటు దానికొరకు ఒక ప్లాను సిద్ధం చేసి పెట్టుకోవడం, గవర్నమెంటు ఆఫ్ యిండియా ఎప్పుడైతే ఎనౌన్సు చేస్తుందో మా రాష్ట్రములో పెట్టండి, యివి అన్ని అవకాశాలు వున్నవని చెప్పడం, ఆ విధంగా పరిశ్రమలను తెచ్చుకోవడం ఆ రాష్ట్రంలో జరుగుతున్నది. విశాఖపట్నములో యిటీవలి కాలములో గత రెండు మూడు సంవత్సరాల నుండి కొద్ది కొద్దిగా ఫండ్సు యిస్తున్నారు. అది ఎప్పుడు పూర్తి అవుతుందో అర్థము కావడం లేదు. అట్లాగే మంగళగిరి టైల్ల ఫ్యాక్టరీ స్థితి ఏమిటో కూడ తెలియని పరిస్థితి వుంది. నాగార్జున ఫర్టిలైజర్సు అండ్ కెమికల్స్‌కు సంబంధించి ఫిఫ్త్ రిపోర్టు అన్నారు, అది కూడ వస్తుందో లేదో అవగాహన లేదు. మన రాష్ట్రములో ఫ్యాక్టరీల స్థాపనకు ఎన్నో అవకాశాలు వున్నవి. వినుకొండలో కాపరు ఓర్సు వున్నవి. వాటిని వెలికి తీసి పెద్ద స్థాయిలో గాకపోయినా స్మాల్ అండ్ మీడియం స్కేల్‌లో యిండస్ట్రీస్ పెట్టే పరిస్థితి వుందని మనవిచేస్తున్నాను. కడపలో బెరైట్స్ వున్నవి. వాటి యజమానులు సంపాదించే డబ్బు ఏమి చేయాలో వారికే తెలియడం లేదు, ఎలక్షన్సులో 60 లక్షలవరకు ఖర్చు

పెట్టే పరిస్థితులు చూస్తున్నాము. అంత విలువ అయిన బెరైటు ఖనిజాలను ఎప్పుడో కొద్దిగా లీజ్‌కు యిచ్చినప్పటికి Why do you prefer an individual ? Why not the Government through S. T. C. Mineral Development Corporation take up.

అనేక ప్రభుత్వ ఏజన్సీలు వున్నవి. వాటిని తీసుకొని వీటి నిర్వాహణ క్రింద పెట్టి విదేశాలకు ఎగుమతి చేస్తే మన పబ్లిక్ సెక్టరుకు ప్రభుత్వానికి ఎంతో ఆదాయం వచ్చే అవకాశాలు వున్నవి, అది ఆలోచన చేయాలి. కృష్ణా జిల్లాలోని జగ్గయ్యపేటలో సున్నం రాయి కావలసినంత దొరుకుతుంది. సిమెంటు ఫ్యాక్టరీ పెట్టడానికి కావలసిన అన్ని వనరులు వున్నవి. అటువంటి పరిస్థితిలో సిమెంటు ఫ్యాక్టరీ పెట్టవలసిన అవసరం వుంది. స్వాతంత్ర్యం వచ్చి 34 సంవత్సరాలు అయింది. మనం వేసినా ప్రణాళికా విధానం సక్రమంగా వుందా ? ప్రజలలో నిరుద్యోగం తొలగించగలిగామా ? ఏ మేరకు తొలగించగలిగాము, ప్రత్యామ్నాయంగా ఏమి చేయాలని రీథింక్ చేయవలసిన అవసరం వుంది. 14 లక్షల మంది మన రాష్ట్రములో ఎంప్లాయిమెంటు లైవ్ రిజిస్టరులో నమోదు చేయించుకున్నారు. కనీసం 7 లక్షల మంది మెట్రిక్యులేషను పైన చదువుకున్నవారు వున్నారని చెప్ప వలసిన అవసరంలేదు. ప్రభుత్వం కేవలం కేపిటల్ యిన్టెంటివ్ యిండస్ట్రీస్ గాకుండా లేబరు యింటెన్సివ్ యిండస్ట్రీస్ Where with less capital we can start more industries creating an opportunity for lakhs of people to work in these industries.

గనుక క్రియేట్ చేయుగలిగితే కుటీర పరిశ్రమలకు మధ్యతరహా పరిశ్రమలకు ఎక్కువ ఎంకరేజ్‌మెంటు యిస్తే — ఎంకరేజ్‌మెంటు యిస్తేనే చాలదు — వాటికి పెద్ద యిండస్ట్రీస్‌నుండి ప్రొటెక్షను కావాలి. పెద్ద యిండస్ట్రీస్‌లో తయారు అయ్యే వస్తువులతో స్మాల్ యిండస్ట్రీస్‌లో తయారు అయ్యే వస్తువులు తట్టుకోవటం కష్టం. అందుకని ప్రభుత్వమే ప్రొటెక్షను యివ్వాలి. మన రాష్ట్రములో వ్యవసాయం తరు వాత ఎక్కువ మంది పని చేసేది చేనేత రంగం. అటువంటి చేనేత పారిశ్రామికు లకు మనం చేస్తున్నది ఏమిటి ? ఒకవైపున నూటికి 60 మందికి పైగా పావర్టీ లైనుకు క్రింద వున్నవారు, నగటున రెండు రూపాయల ఆదాయం లేనివారు వుంటే. గజము 200, 300 రూపాయలు గల సింథటిక్ బట్టలు ప్రజలకు అవసరం లేదు. సామాన్య ప్రజలకు టౌనులో వుండే పేద ప్రజలకు — కోటానుకోట్ల ప్రజలకు — కావలసిన బట్టను చేనేత రంగములో తయారు చేసేదానికి ప్రభుత్వం ముందుకు వస్తే, యీ క్లాత్‌ను ఎక్స్‌క్లూజివ్‌గా హ్యాండ్లూం సెక్టరుకు ఎలాట్ చేసూ చేనేత

పరిశ్రమకు ప్రోత్సాహకము ఇస్తే చేనేత రంగములో ఇప్పుడు పని చేస్తున్నవారికి కి వెల్లి నుండి ఆ రంగములో పని చేసుకోడానికి అవకాశాలు ఎక్కువ అవుతాయని చెబుతున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— వారు, మినరల్ బేస్డ్ యిండస్ట్రీస్ పోయి, చేనేతకు వచ్చారు.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :— స్మాల్, మీడియం అండ్ కాటేజ్ యిండస్ట్రీస్ డెవలప్ చేయడానికి అవకాశాలు వున్నాయని చెబుతున్నాను. ప్రభుత్వ పక్షంగా ఆలోచన చేయండి. మీకు కూడ సామాన్య బీదవాడి జీవన పరిస్థితులు మెరుగుపడాలని, దేశములో దారిద్ర్యం నిరుద్యోగ సమస్యలు పరిష్కారం కావాలని జెన్యూయిన్‌గా మీ మనస్సులో వుంటే చేయండి. ఇప్పటికే కాలాతీతం అయింది. ఇప్పటికైనా సరైన విధానాలు చేపట్టి వాటికి అనుకూలంగా ప్రభుత్వం ప్రణాళికలను వేస్తుందో యీరాష్ట్రములో నిరుద్యోగసమస్య పరిష్కారం చేయడానికిఎక్కడెక్కడైతే ఖనిజ వనరులు వున్నవో వాటిని బయటకు తీయాలి. పెద్ద యిన్వెస్ట్‌మెంటు అక్కర లేకుండా వీలైనంతవరకు స్మాల్ అండ్ మీడియం స్కేల్ యిండస్ట్రీస్‌లోకి వాటిని పంపించి వస్తువులు తయారు చేయించినప్పుడు మన రాష్ట్రం ముందుకు పోవడానికి వీలుంటుంది. ఓంకారుగారు పెట్టినటువంటి యీ తీర్మానాన్ని ప్రభుత్వం ఆమోదిస్తున్నందుకు అభినందిస్తూ, యీ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి :— అధ్యక్షా, ఓంకార్‌గారు మిగతా సభ్యులు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని ప్రభుత్వం ఆమోదిస్తున్నది. ఎందుకంటే అది మంచి తీర్మానం. వారు ఏదైనా మంచి మాట చెప్పినప్పుడు ప్రభుత్వం కూడ మంచిదని ఒప్పుకుంటుంది. నేను డిటేల్సులోకి పోకుండా కొన్ని విషయాలు ఏవైతే లేవనెత్తారో వాటికి మాత్రం సమాధానం చెబుతాను. నిజం చెప్పాలంటే ఆంధ్ర రాష్ట్రం భారత దేశములో బీహారు తరువాత మినరల్ రిసోర్సెస్‌లో రెండవ స్థానం ఆక్రమిస్తుంది. ఆ మినరల్ రిసోర్సెస్‌ను ఎక్స్‌ప్లాయిట్ చేసి వాడుకొని మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఎంతైనా వుంది. దేశములో దొరికే సున్నం రాయితో వన్ థర్డ్ మన రాష్ట్రములో లభిస్తుంది. బాక్సైట్ ఖనిజం 700 నుండి 800 మిలియను టన్నుల డిపాజిట్లు వున్నట్లు అంచనా వేయబడింది. బెరైట్స్ 60 మిలియను టన్నుల నిక్షేపాలు వున్నట్లు అంచనా వేయబడింది. చిత్తూరు ప్రాంతములో బంగారం

వున్నట్లు, వాటిని బయటకు తీయడానికి కేంద్ర ప్రభుత్వం వంద కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి చేయడానికి ఏర్పాటు చేస్తున్నది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో యిన్ఫిరియర్ కోల్ అయినప్పటికీ మన రాష్ట్రంలో 3500 మిలియను టన్నుల కోల్ వుందని అంచనా వేయబడింది. అందుకని రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేదంటే సమంజసం కాదు, నిజం కాదు. 1974 లోనే మినరల్ రిసోర్సెస్ ఏవేలబిలిటీ కొరకు సెంట్రల్ ఫైనాన్స్ కమిషను వారు ఒక కమిటీని ఏర్పాటు చేసి ఆంధ్ర రాష్ట్రం గురించి ఒక రిపోర్టును సబ్మిట్ చేశారు. ఏ ఏ మినరల్ నుండి ఏ ఏ యిండస్ట్రీ పెట్టడానికి అవకాశం ఉంటుందో యీ రిపోర్టులో చూపించడం జరిగింది. దానిపైన రాష్ట్ర ప్రభుత్వం 1981 లో కేబినెటులో ఒక నిర్ణయం తీసుకుంది. దానిని బేసిస్‌గా తీసుకొని యిండస్ట్రీస్ ఓపెన్ చేయాలని 81 లో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఒక కమిటీని ఎపాయింటు చేయడం జరిగింది. దానికి ఛీఫ్ సెక్రటరీ అధ్యక్షులు, పవరు సెక్రటరీ, ఎలక్ట్రిసిటీ బోర్డు చైర్మన్, యిండస్ట్రీస్ సెక్రటరీ మొదలగువారు సభ్యులుగా వున్నారు. ఇంతవరకు వారు కొన్ని మీటింగులు జరిపారు. యింకా జరుపుతున్నారు. ముఖ్యమైనటువంటి విషయం ఏమంటే, యీ మినరల్స్‌ను ఏ విధంగా వాడుకోవాలో సర్వే కాలేదనే విషయం సరైనది కాదు. సర్వే చేశారు, రిపోర్టు వుంది. ఏ విధంగా వాడుకోవాలనేదానికి నిజం చెప్పాలంటే ఫైనాన్షియల్ లిమిటేషన్సు కొన్ని వున్నవి. శోభనాద్రీశ్వరరావు గారు చెప్పారు, మదరాసుకు ఏదో క్లూ దొరుకుతుంది సపోర్టు వస్తుంది, అన్ని యిండస్ట్రీస్ వస్తున్నాయని. వారికి మనకు తేడా చూస్తే ఒక పాయింటు వుంది. మనకున్న ప్లాను బడ్జెటు 587 కోట్లలో మేజరు అండ్ మీడియం యిండస్ట్రీస్‌కు 13 కోట్లు మాత్రం కేటాయిస్తున్నాము. ఇండస్ట్రీస్‌కు ఎక్కువ కేటాయించాలని వున్నా, యింకా ప్రయారిటీస్ వున్నవి. మేజరు పోర్షన్ ఆఫ్ ది బడ్జెటు యిరిగేషను అండ్ పవరుకు పోతుంది, ఎడ్యుకేషను వుంది, సోషల్ వెల్ఫేరు వుంది. అందుకని, 13 కోట్లు మనం పెడితే మదరాసు ప్రభుత్వం 36 కోట్లు ప్లాను బడ్జెటులో యిండస్ట్రీస్ కొరకు పెట్టారు. వారికి యిరిగేషను, పవరు ప్రయారిటీ లేదు. వారు ఎక్కువ పెట్టారు. ఇండస్ట్రీస్ బడ్జెటులో స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషనుకు ఒక కోటి రూపాయలు యిస్తే అదనంగా 6 కోట్లు ఐ డి బి ఐ ద్వారా తెచ్చుకుంటారు. ఎ పి ఐ డి సి వుంది, నేను లాస్ట్ యియరు వరల్డ్ బ్యాంకు వారితో ఐ డి బి ఐ వారితో మాట్లాడినప్పుడు ఎ పి యిండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషను చాలా బాగా పని చేస్తున్నదని అప్రిషియేట్ చేశారు. నాలుగు కోట్లు యిస్తున్నాము — ఎ పి ఐ డి సి. కోటిన్నర — నాగార్జున ఫర్టిలైజరు ప్రాజక్టుకు కోటిన్నర, ఫైనాన్స్ కార్పొరేషనుకు, 1 కోటి 10 [illegible] వాగన్ ఫ్యాక్టరీస్ మరి యితర గవర్నమెంట్ సెక్షనులకు, ఇన్‌ఫ్రాస్ట్రక్చరు

కార్పొరేషనుకు 81 లక్షలు యిస్తున్నాము. వీటికి నిజంగా ఎక్కువ డబ్బు కేటా యిస్తే వేరే సోర్సెస్ నుండి యింకా ఎక్కువ డబ్బు తెచ్చుకోడానికి అవకాశం వుంది. దానికి సభ్యులు సహకారం ఇస్తే బడ్జెటు డిమాండ్సు వచ్చినప్పుడు మేము ప్రయత్నం చేస్తాము. మనకు ప్రయారిటీస్ ఉన్నవి. ఎడ్యుకేషనుకు ఎక్కువ కావాలంటాము, యిరిగేషను, పవరుకు కావాలంటున్నాము, అదేవిధంగా సోషల్ సర్వీస్‌కు తక్కువ చేసుకోడానికి లేదు. ఇండస్ట్రీస్‌కు యింకా ఎక్కువ ప్రయారిటీ యివ్వాలని నా పర్సనల్ అభిప్రాయం. ఎందుకంటే ఒక కోటి ఖర్చు పెడితే బయట నుండి 6 రెట్లు వస్తుంది. ఎ పి ఐ డి సి కి 4 రెట్లువరకు వేరే ఫైనాన్సు సోర్సెస్‌నుండి వస్తాయి. ఈ కార్పొరేషన్సు బాగా పని చేస్తున్నాయి. సభ్యులు చెప్పినట్లు ఐరన్ ఎక్స్‌పోర్టు చేస్తున్నామంటే వేరే దేశాలకు – ముఖ్యంగా జపాన్‌కు పోతుంది. ఇంకా నిల్వలు చాలా భాగంలో వున్నాయని అంచనా వేయబడింది. పోతే జగ్గయ్యపేటవద్ద సిమెంటు ఫ్యాక్టరీ కావాలని శోభనాద్రీశ్వర రావుగారు చెప్పారు. అక్కడ సూపర్ లైంస్టోన్ వుంది, దానిని స్టీలు ప్లాంటు కొరకు రిజర్వు చేయడం జరిగింది. అందువల్ల అటువంటి అవకాశం లేకుండా పోయింది. ప్రైవేటు పబ్లిక్ సెక్టరు యిండస్ట్రీస్ అన్నప్పుడు ఒక విషయం గౌరవసభ్యులకు చెప్పేదేమంటే, ఎంటర్‌ప్రీన్యూర్స్ ముందుకు రావాలి. మనరాష్ట్రములో ధనికవర్గం, యిండస్ట్రియల్ నాలెడ్జి వున్నవారు ముందుకు రావడంలేదు. బయటి రాష్ట్రాల నుండి వచ్చి యిండస్ట్రీస్ పెడుతున్నారు. బేక్‌వర్డు ఏరియాస్ డెవలప్‌మెంటు గురించి యీ మధ్యన కేంద్ర ప్రభుత్వం శివరామన్ కమిటీని వేసింది. పెద్ద టౌన్సుకు దగ్గరలో బేక్‌వర్డు ఏరియాస్ వుండకూడదు, చాలా దూరములో వుండాలి. మదరాసు, విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం, వరంగల్, కాకినాడ యిట్లా ఏదైనా 50 కిలోమీటర్ల నుండి 150 కిలోమీటర్ల వరకు డ్రైవ్స్ వుంటే యిన్సెంటివ్స్ పెట్టాలని శివరామన్ కమిటీ రిపోర్టు సబ్మిట్ చేసింది. కేంద్ర ప్రభుత్వం ఆ రిపోర్టును ఎగ్జామిన్ చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం యివి అన్ని ఆలోచన చేసి చూస్తే మనకు బేక్‌వర్డు ఏరియాస్ మిగలవు. ఎందుకంటే నెల్లూరు, చిత్తూరు జిల్లాలు మదరాసునుండి కవరు అయి వస్తాయి. ఒంగోలు, గుంటూరు, కృష్ణా, కాకినాడ, రాజమండ్రి, వెస్ట్ యీస్ట్ గోదావరిలు, వరంగల్ యిట్లా అన్ని కవరు అయి, ఆదిలాబాదు జిల్లాలాంటి చోట కొంత బేక్‌వర్డు ఏరియా మిగులుతుంది. ఈ విధంగా బేక్‌వర్డు ఏరియా రాష్ట్రంలో తక్కువగా మిగులుతుంది. దానిలో కొంత సవరించాలని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం జరిగింది. వారు యింతవరకు నిర్ణయం తీసుకోలేదు. ఈ విషయం కనిపెట్టి స్టార్టు కానటువంటి ఇండస్ట్రీసేమ ఫర్టిలైజరు ఫ్యాక్టరీ గాని ఏవి అయినప్పటికీ, మొత్తం రాష్ట్రములో వున్నటువంటి యిండస్ట్రీస్ అన్నింటిని స్టార్టు చేయాలనే శ్రద్ధతో

ప్రయత్నాలు జరుగుతున్నవి. అవి అన్ని సక్సెస్ అవుతాయనే నమ్మకం వుంది. ఇంకా ఎక్కువ యిండస్ట్రీస్ తెచ్చుకొని ఇండస్ట్రియల్ మ్యాప్‌లో ఆంధ్రప్రదేశ్ ప్లేస్ సంపాదించగలదనే నమ్మకం వుంది అని చెబుతూ యీ తీర్మానమును ఒప్పు కుంటున్నాను.

శ్రీ యం. ఓంకార్ :— వారు అంగీకరించినందుకు సంతోషం. 74-75 లో సర్వే చేసిన మాట వాస్తవం. కాని యింతవరకు యాక్షను తీసుకోలేదు. గత సంవత్సరం కమిటీని వేశారు. చీఫ్ సెక్రటరీ, యిండస్ట్రీస్ సెక్రటరీ, యితర సభ్యులు వున్నారు. ఏమైనా కమీషన్లు వేస్తే సరిపోదు, ఆచరణలోకి రావాలి. వారు బడ్జెటు గురించి రెఫరు చేశారు. అవసరమైన మొత్తం అంతా మన బడ్జెటు క్రిందనే పెట్టుకోవాలనేది ఏమీ లేదు. విదేశాల నుండి యితర ప్రాంతాలనుండి యితర ఏజన్సీల నుండి ఎక్కడి నుండి డబ్బు వచ్చినా తీసుకోండి— మన ఆత్మగౌరవానికి వ్యక్తిత్వానికి నష్టం రాని పరిధిలో పరిశ్రమల కొరకు ఏ రూపములో వచ్చినా తీసు కోవచ్చు. శివరామన్ కమిటీ రిపోర్టు ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఆదిలాబాదు ప్రాంతం తప్ప అన్ని కవరు అయిపోతాయంటున్నారు. ఇంతకుముందు వేసిన యిండస్ట్రియల్ కమిటీ మన రాష్ట్రములో వున్నటువంటి వివిధ ప్రాంతాలను దర్శించి ముఖ్యమైనటువంటి పట్టణాలు తప్ప మిగతా అన్ని ఏరియాస్ యిండస్ట్రియల్లీ బేక్ వర్డు అని చెప్పడం జరిగింది, ఆ లిస్టు వుంది. ఈ రెండింటి మధ్యన వైరుధ్యాలు వున్నవి. వాటిని తొలగించడానికి చూడాలి. ఆ వైరుధ్యాలను తొలగించడముతో పాటు ఎక్కడ ఏ పరిశ్రమను పెట్టడానికి వీలుంటే అక్కడ దానిని స్థాపించడానికి తక్షణ చర్య తీసుకోవాలి తప్ప కమిటీలు విచారణలతో కాలయాపన చేయకూడదని మనవి చేస్తున్నాను.

1-00 p.m. శ్రీ పి. శోభనాద్రీశ్వరరావు :— మాకు సంబంధించినంతవరకు బాగారెడ్డి గారు పరిశ్రమల మంత్రిగారు ఆయన పూర్తిగా ప్రయత్నం చేస్తారని మాకు నమ్మ కం ఉంది. లోగడ ఇంకో పోర్టుఫోలియోలో ఉన్నా వారు అసలు ఏదో ఒకదానిని గురించి ఆలోచన చేస్తారని క్షుణ్ణంగా తెలుసుకోడానికి ప్రయత్నం చేస్తారని నమ్మ కం ఉంది, కాని ఇప్పుడు మంగళగిరి టైర్ల ఫ్యాక్టరీని భారతదేశంలోని ఒక పెద్ద టైర్ల కంపెనీవారు వెస్టెడ్ ఇంటరెస్టుతో దీనికి అవరోధాలు కలిగిస్తున్నారనే ఇంప్రె షన్ ప్రజలలో ఉంది. దానికి యువ లోక్‌దళ్ కార్యకర్తలు కూడా మొన్న సత్యా గ్రహం చేశారు. ఆ విషయంలో ఇప్పుడు ఉన్న లేటెస్టు స్థితి ఏమిటో మంత్రిగారి దగ్గర సమాచారము ఉంటే క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి :— అధ్యక్షా, గౌరవ సభ్యులు ఓంకార్‌గారు చాల మంచి సలహా చెప్పారు. దాంట్లో డిలే జరగకూడదని న్యాయంగా మేము ప్రయత్నం చేస్తామని వారికి చెబుతున్నాను. మన రాష్ట్రంలో 353 లార్జి మరియు మీడియం ఇండస్ట్రీస్ ఇంతవరకు వచ్చినాయి. మరి వాటిలో మినరల్ బేస్‌డు ఇండస్ట్రీస్ కొద్దిగా తక్కువనే ఉన్నాయి. ఒక 5 పర్సెంటు ఇండస్ట్రీస్ మాత్రమే ఉన్నాయి. ఎంప్లాయిమెంటు విషయంలో చూస్తే 28 శాతము మినరల్ బేసుడు ఇండస్ట్రీస్‌లో అవకాశాలు దొరుకుతున్నాయి.........

శ్రీ ఎం. ఓంకార్ :— అది కోల్‌మైన్సు కవర్ చేసినవి.

శ్రీ ఎం. బాగారెడ్డి :— కరెక్టు. అయినా కోలుమైన్సు కాకుండా వేరే ఇండస్ట్రీస్‌లో చాలమంది మినరల్ బేసుడు ఇండస్ట్రీస్‌లో పని చేస్తున్నారు. నా పెర్సనల్ వ్యూ ప్రకారం దేశానికి అగ్రో బేసిడు ఇండస్ట్రీస్ కూడ చాల ముఖ్యమైనవి. ఏ ప్రాంతమైనా ఏ భాగము అయినా బాగు పడాలి అంటే వీటన్నిటికి డిలే జరగకుండా చూడాలి. ఈ రెడ్ టేపిజాన్ని కట్ షార్టు చేసేదానికి మేము ప్రయత్నం చేస్తున్నాము. ఇది అంత తొందరగా నా వల్లగాని ప్రభుత్వం వల్లగాని అవుతుందని రేపటినుంచే రెడ్‌టేపిజమ్ పోతుందని చెప్పలేము. కాని కొందరు ఆంధ్రులు అమెరికాలోను అక్కడా ఫారిన్‌లో ఉన్నవారు ఇక్కడ ఇన్‌వెస్టు చేసి కంపెనీలు పెడదామని వచ్చి ఇక్కడ రెడ్ టేపిజమ్ ఇక్కడ నుంచి అక్కడకు అక్కడనుంచి అక్కడికి తిరగవలసిన ఈ బాధలు చూసి విసుకు చెందుతున్నారు. కాని అది అంతా ఒకటే రోజు పోగొట్టలేము. కొద్ది కొద్దిగా చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. శ్రీ భవానీశ్వరరావుగారు టైర్ల ఫ్యాక్టరీ గురించి అడిగారు. ఇప్పుడు ఈ టైరు మాన్యుఫాక్చరింగ్ దేశంలో సర్ప్లస్‌గా ఉన్నది కాబట్టి మేము పైనాన్సు చేయము అని ఐ. డి. బి. ఐ వారు అన్నారు. అటువంటి పరిస్థితిలో ఎవరు వచ్చినా మొత్తం డబ్బు పెట్టుకుని చేసుకోవాలి. వారికి డైరెక్టు సోర్సు ఉండాలి అని అంటున్నారు. దీనికి నేను అన్ని విధాల ప్రయత్నం చేస్తున్నాను. నాకు నమ్మకం కూడా ఉంది. ఈ మధ్యనే చాలమందితో పెర్సనల్‌గా మాట్లాడడం వ్రాయడం కాంటాక్టు చేయడం చేశాను. సెంట్రల్ గవర్నమెంటు ద్వారాను వేరే ఆర్గనైజేషన్సు ద్వారాను నేను ప్రయత్నం చేస్తున్నాను. నాకు విశ్వాసం ఉన్నది. అది రాగలదని మనవి చేస్తున్నాను.

## MOTION ON ADDRESS BY THE GOVERNOR

Mr. Dy. Speaker :— Now the Members may move their Amendments to motion Governor's address.

Sri P. Sundarayya : Sir, I beg to move :

Add the following at the end :

"But regret for not mentioning about the attitude taken by our State Government prior to, during and after the visit of Sri Rajiv Gandhi, M.P., is also disgraceful that it has degreded the prestige of not only our State Government but also the prestige of the entire Telugu people".

Add the following at the end :

"But regret for not mentioning about complete break down of Law and Order in the State, continuous harassment of harijans, girijans and other weaker sections and atrocities on women, increasing high way dacoities ; and brutal repression on and assassinations of the C. P. I. (M) Cadres and sympathisers in Narsampet, Gudur taluks and other parts of Warangal and Nalgonda districts where some of the Congress (I) landlords in conjunction with all groups of Naxallites. utilising the police force".

Add the following at the end :

"But to regret for not mentioning of the complete failure in fixing up remunerative prices to the ryots and not undertaking to ensure proper distribution of essential commodities to rural and urban poor at cheaper rate and not implementing of minimum wages to agricultural labourers and industriel workers at the rate of Rs. 450/- and Rs. 550/- per month respectively for bringing them up from below poverty line".

Add the following at the end :

"But regret for not mentioning about the misuse of the State machinery and mass media to supress the general strike of the working class on 19-1-1982".

Sri Ch. Vittal Reddy : Sir, I beg to move :

Add the following at the end :

రాష్ట్రములో పేద మరియు బలహీనవర్గాలు పండించే పంటలకు అంటే వరి ధాన్యము గిట్టుబాటు ధర లభించే అందుకు, అవసరమైనచర్యలు తీసుకునుటానకు. ప్రసంగములో ప్రస్తావన లేనందుకు నిరసనగా.

Add the following at the end :

రాష్ట్రములో చెరుకు ఉత్పత్తి రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వగలందులకు ప్రసంగములో ప్రస్తావన లేనందుకు నిరసనగా.

Add the following at the end :

విశాఖ ఉక్కు పరిశ్రమ స్థాపించుటలో రాష్ట్రప్రభుత్వం సరిపడు నీరు సప్లయి మరియు విద్యుచ్ఛక్తి సప్లయి మరియు భూమి కేటాయించనందుకు మరియు బృహత్తర కార్యక్రమము చేపట్టనందుకు ప్రసంగములో ప్రస్తావన లేనందుకు నిరసనగా.

Add the following at the end :

జాతీయ సమస్య అయిన భూసంస్కరణ చట్టము ఖచ్చితంగ అమలు జరిపి అత్యధికంగా భూములు రాబట్టుటానకు చట్టపరమైన చర్యల గురించి ప్రస్తావన లేనందుకు నిరసనగా.

Add the following at the end :

తెలంగాణా యీనాం రద్దు చట్టములో కొన్ని చట్టపరమైన అవకతవకల మూలకంగా హైకోర్టు కొట్టివేయటం జరిగినది. అట్టి చట్టము తిరిగి సమగ్ర సవరణలతో సంపూర్ణమైన చట్టము తీసుకురావటానికి ప్రసంగములో ప్రస్తావన లేనందుకు నిరసనగా.

Add the following at the end :

లోకాయుక్త మరియు ఉప లోకాయుక్త యాక్ట్ ఈ సెషన్‌లో పాసు చేయుటాసుకు పూనుకునుటానకు ప్రసంగములో ప్రస్తావన లేనందుకు నిరసనగా.

Add the following at the end :

ప్రజాతంత్ర విధానములో పోలీసు శాఖలో తీసుకు వచ్చే అందుకు చర్యలను గురించి ప్రస్తావన లేనందుకు నిరసనగా.

Add the following at the end :

హరిజనుల, గిరిజనుల, మరియు బలహీనవర్గాలకు సాంఘిక న్యాయము.

సాంఘిక భద్రత, మరియు ఆర్థిక అసమానతలు తొలగించటానికి అవసరమైన విప్ల వాత్మక చర్యలు గురించి ప్రసంగములో ప్రస్తావన లేనందుకు నిరసనగా.

Add the following at the end :

శ్రీశైలం ఎడమ బ్యాంకు కాల్వద్వారా శాశ్వతంగా కరువుకు గురి అవుతున్న రాయలసీమ జిల్లాలకు నీరు సప్లయి గురించి మరియు శ్రీశైలం ఎడమ బ్యాంకు కాల్వ ద్వారా యిటు కర్నూలు మహబూబునగర్ మరియు ప్రకాశం జిల్లాలకు నీరు సప్లయి చేయటానకు, అవసరమైన ఆర్థిక నిధులు కేటాయించుటానకు ప్రసంగములో ప్రస్తావన లేనందుకు నిరసనగా.

Add the following at the end :

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో అవినీతి, అధికార దుర్వినియోగము, అత్యధిక డబ్బులు వ్యయము జరిగిన విషయము ప్రసంగములో ప్రస్తావన లేనందుకు నిరసనగా.

Add the following at the end :

రాష్ట్రములో పెరిగిపోతూవున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించనందుకు విప్లవాత్మక చర్యలు గురించిన ప్రసంగములో ప్రస్తావన లేనందుకు నిరసనగా.

Add the following at the end :

రాష్ట్రములో హరిజనుల, గిరిజనుల మరియు బలహీనవర్గముల పైన జరుగుతున్న అత్యాచారాలు అరికట్టటానికి చర్యల ప్రస్తావన లేనందుకు నిరసనగా.

Sri P. Janardhan Reddy : Sir, I beg to move :—

Add the following at the end :

"But regret that there was no mention about drinking water facility in villages and also creation of employment to rural youth and also did not mention about remunerative prices to agricultural produce".

Mr. Dy. Speaker : Amendments moved.

శ్రీ కె. వెంకటరామయ్య (గూటి) :— అధ్యక్షా, గవర్నరు ప్రసంగం చూచిన తరువాత ముఖ్యంగా మా పార్టీ ధ్యేయము శ్రీమతి ఇందిరాగాంధీ ప్రవేశ

పెట్టిన నూతన 20 సూత్రాల కార్యక్రమం ముఖ్యమంత్రి అంజయ్యగారు నాయకత్వంలో జరుగుతున్న కార్యక్రమాలు ప్రజలకు అందుతాయి అనేదానికి ఏమాత్రము శంకలేదు. శ్రీమతి ఇందిరా గాంధిగారు ప్రవేశ పెట్టిన 20 సూత్రాల కార్యక్రమాల వల్ల ప్రజలకు లాభం కలగాలని చేస్తున్న ప్రయత్నం చెప్పినందుకు గవర్నరుగారిని అభినందించాలి. ప్రతిపక్ష సభ్యులు ఎప్పుడూ విమర్శిస్తూనే ఉంటారు. వారి కళ్ళకు నిజం నిజంగా కనిపించదు అని నా అభిప్రాయం. ఎన్నో అభ్యుదయ కార్యక్రమాలు చేపట్టి పేద ప్రజల కోసం ఇల్లు, బడి, బావి, రోడ్డు అని ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ఎంతో చక్కగా నిర్వహిస్తున్నది ప్రభుత్వం. రోడ్డు లేనిచోట రోడ్లు వేసి నీటి ఎద్దడి ఉన్నచోట్ల నీళ్లు ఇచ్చి ఎన్నో విషయాలలో పాటు పడుతూ ఉంటే ఏమీ చేయలేదు అనడం చాల శోచనీయం. ఒక ముఖ్యమైన అంశం ఏమిటంటే రాయలసీమలో నీటి ఎద్దడి చాల ఉన్నది. ముఖ్యంగా అనంతపురం జిల్లా చాల బాధలకు గురి అవుతున్నది. ఈ విషయంలో ప్రభుత్వం ముందంజ వేసి శాశ్వతమైనటువంటి కరువు నివారణ కోసం ప్రయత్నం చేయవలసిందిగా నేను కోరుతున్నాను. కాని దీని విషయంలో గవర్నరు ప్రసంగంలో రాయలసీమ జిల్లాలలో ప్రజలు పడే పాట్లు ఏమిటి అంచనా ఏమిటి అనేది లేదు కాబట్టి అది నిజంగా కొంచెం బాధాకరంగా ఉంది. రాయలసీమ జిల్లాలకు అన్నిటికి కలిసి ఒకటే ఒకటి ఆధరువు. అది తుంగభద్ర నది. దానికి హైలెవెల్ కెనాలు లోలెవెల్ కెనాలు అని ఉన్నాయి. వాటి ద్వారా నీటి సరఫరా చేస్తున్నారేగాని సెకండు క్రాపుకి ఇప్పుడు ఫిబ్రవరి 15 వరకే నీళ్లు ఇస్తామని అంటున్నారు. డిసెంబరులో క్రాపు వేస్తే ఫిబ్రవరిలో క్రాపు పూర్తికాదు. ఇప్పుడు నీరు ఆపితే పేద రైతుల పంటలు అన్ని సర్వనాశనం అవుతాయి. అంతా వేరుశనగ వేసుకున్నారు, తుంగభద్రలో నీరు దండిగా ఉంది. కాని ఇంజనీర్లు నీళ్లు ఆపుచేస్తున్నారు. అట్లా కాకుండా మార్చి ఆఖరువరకు వాళ్ళకు నీళ్లు ఇవ్వాలని లేకపోతే రైతులకు అన్యాయం చేసినవారము అవుతామని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాము. ఇంజనీర్ల అశ్రద్ధ వల్లనే ఇట్లా పేద ప్రజలకు న్యాయం జరగకుండా ఉన్నదని నా అభిప్రాయం. రైతుల కోసమే ఈ దేశం పుట్టింది కనుక అటువంటి పేద రైతులను ఆదుకునేదానికి వెంటనే హైలెవెల్ చానల్ క్రింద గాని లోలెవెల్ చానల్ క్రింద గాని వీరికి నీటి వసతి రెండవపంట పాడుకాకుండా రెండవ పంట ప్రజలు చేతిలోకి వచ్చేట్లు వారు దానిని తీసుకునేదానికి అవకాశం కల్పించవలసిందని నేను కోరుతున్నాను. ఈ విషయంలో ఏమాత్రము జాప్యము చేయడానికి వీలు లేదు. ముఖ్యంగా ప్రధాని క్రొత్త 20 సూత్రాల కార్యక్రమంలో నీటి పారుదల అవుతున్న దానిని హెచ్చింప చేయడం మెట్ట వ్యవసాయం పద్ధతి పథకాల అభివృద్ధి, నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న గ్రామాలకు మంచినీటి సరఫరా మొదలైన కార్యక్రమాలు ఉన్నాయి. అవి చేపట్టి

సందుకు నేను ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. కాని ఇంకా కొంచెం ఎక్కువగా చేసి కరువు కాటకాలకు గురి అవుతున్న రాయలసీమ జిల్లాలను ఆదుకోవలసి ఉంది. చెరువులలో నీరు ఉంది. ఆ నీరును రైతులను వాడుకోకుండా చేస్తున్నారు. మనకు మేజరు ఇర్రిగేషను, మైనర్ ఇర్రిగేషను మీడియమ్ ఇర్రిగేషను అని ముగ్గురు మంత్రులు ఉన్నారు. ఫిబ్రవరి 15 కే నీరు ఆపినట్లయితే పంటలు సర్వనాశనం అవుతాయి. రాయలసీమ వాసులకు శనగకాయపంట చేతికి రాదు. చెరువులలో ఉన్న నీరును రైతులు ఉపయోగించుకోనీయకుండా ఇంజనీర్లు అడ్డము వస్తున్నారు. ముగ్గురు మంత్రులు కలిసినా ఏమీ చేయలేకపోతున్నారు. రాయలసీమ రైతులు సన్నకారులలో కొంతమంది రైతులు చాల బాధలు పడుతున్నారు. కాబట్టి రెండవ పంటకు ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడైనాసరే నీళ్ళు ఇచ్చేదానికి తక్షణమే చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను. లేకపోతే మన చేతులతోనే రైతులకు అన్యాయం చేసినట్లు అవుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. వెంకటరామయ్య : తరువాయి :— శ్రీమతి ఇందిరాగాంధీగారి 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని సత్వరంగా అమలు చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని మనవిచేస్తూ అధ్యక్షులవారికి నా నమస్కారములు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. గోవిందరావు :— అధ్యక్షా, ఈ డిబేటులో క్రమంగా గవర్నరు గారి ప్రసంగంలాగ మనకు కూడా శ్రద్ధ తగ్గిపోతున్నటువంటి సమయంలో నాకు అవకాశం లభించడం నా దురదృష్టం అనుకుంటాను. మనకు స్వాతంత్ర్యం వచ్చి చాలా సంవత్సరాలు అయినా మన బండి ప్రక్కదారి పట్టడంవల్ల, అరణ్యమార్గం పట్టడంవల్ల మన దేశం ఏ పరిస్థితికి వచ్చిందనే విషయం నేను వేరే చెప్పవలసిన అవసరం లేదు. ఇంకొక 10,20 సంవత్సరాలు అవకాశం ఇచ్చినప్పటికి ఒక తప్పుడు మార్గంలో వెళ్ళిన తరువాత మన ప్రజలయొక్క ప్రధానమైన సమస్యలను, మౌలికమైన సమస్యలను మనం మార్పు చేయలేమని స్పష్టంగా కనిపిస్తున్నది. ఈవేళ ఆంధ్రప్రదేశ్‌లో ధరవరల గురించి కాని అనెంప్లాయిమెంటు గురించి కాని ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం చూడవలసిన సమస్యల గురించి కాని మీరు చేయలేదని నేను అనడం లేదు. మన రాష్ట్రంలో ఉన్నటువంటి పరిస్థితులను చక్కదిద్దడానికి ఉన్న హద్దులలో అయినా మార్పు చేయడానికి ఎంతవరకు అవకాశం కలుగుతున్నది ? ఈ అవకాశాన్ని వినియోగించుకొని మార్పు చేస్తున్నారా, లేదా అనేది మనం జాగ్రత్తగా గమనించవలసిన అవసరం ఉంది. ఈనాడు కాపిటలిస్టిక్ పాటరన్ ఆఫ్ డెవలప్‌మెంటును మనం ఎన్నుకున్న తరువాత దాని రిఫ్లెక్షను ఆంధ్ర ప్రదేశ్‌లో ఏ రకంగా కనిపిస్తున్నదో ఒకటి, రెండు ఉదాహరణలు చెబుతాను. శ్రీ శోభనాద్రీశ్వర

రావుగారు, లచ్చన్నగారు నిన్న చెప్పారు. ధాన్యానికి సపోర్టింగు ప్రయిసు 10 రూపాయలు ఇస్తామని చెప్పి తరువాత కేంద్ర ప్రభుత్వం అంగీకరించలేదు, మేము ఇవ్వలేమని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ఇంతకుముందు ఇచ్చిన హామీనుంచి వెనుకకు వెళ్ళారు. అది ఎందుకు జరిగింది ? ఐ.ఎమ్.ఎఫ్ సమస్యలో భారత ప్రభుత్వం అంగీకరించినటువంటి అవమానకరమైన షరతులవల్ల ఆ సబ్సిడీ ఇవ్వడానికి వీలు లేకపోతున్నది.

ఈనాడు పౌల్ట్రీస్ ఉన్నాయి. పౌల్ట్రీసుకు మార్జినల్ ఫార్మర్సును అప్లికేషన్సు పెట్టుకోమని చెప్పి కొన్ని శాంక్షను చేసాము, కొన్ని వస్తున్నాయి. ఈనాడు ఫీడ్ కాస్టు పెరిగిపోయింది. డిశంబరు ఆఖరువరకు ఈ ఫీడ్ కాస్టుకు సబ్సిడీ ఉండేది. ఆ సబ్సిడీ జనవరి నుంచి ఎగిరిపోయింది. దానివల్ల పౌల్ట్రీసు అన్నీ అమ్ముకొంటూ పోతున్నారు. ఉన్నటువంటి పౌల్ట్రీసు అన్నీ మూసివేయవలసిన పరిస్థితి రాబోతున్నది. క్రయిసిస్ ఎంత దారుణమైన పరిస్థితి వెళుతున్నదో చెబుతున్నాను. ఒక మినీ హాస్పిటల్ కావాలంటే, ఒక చిన్న స్కూలు కావాలంటే, పెర్మనెంట్ క్లాసు ఓపెన్ చేయాలంటే - ఈ రకంగా ప్రతిదానికి ప్రజల కాంట్రిబ్యూషను తీసుకొని వస్తేకాని మేము చేయలేమనే పరిస్థితికి ప్రభుత్వం వచ్చిందని చెప్పకతప్పదు. ఎందువల్ల ఈ క్రయిసెస్ డీపెన్ అవుతున్నదనేది మనకు స్పష్టంగా కనిపిస్తున్నది. ఈమధ్య జరిగిన బంద్‌లవల్ల అయితేనేమి, కార్మికుల పోరాటాల వల్ల అయితేనేమి శ్రీమతి ఇందిరాగాంధీ పేద ప్రజలలో మార్పు చేసినట్లు కనిపించాలనే దృష్టితో కాని మేము 20 పాయింట్సు ప్రోగ్రాం పెడుతున్నాము, అది నేషన్ యొక్క ఎజెండా అని వారు చెప్పారు. ఇంతకుముందు ఉన్నటువంటి 20 పాయింట్సు కార్యక్రమానికి ఇప్పుడున్నటువంటి 20 పాయింట్సు కార్యక్రమానికి తేడా ఏమిటి ? దీని వెనుక ఎంత సీరియస్‌నెస్ ఉందనే విషయం ఆలోచించక తప్పదు. ఇంతకుముందు 20 పాయింట్సు ప్రోగ్రాంలో భూసంస్కరణలు చేస్తామనే చట్టం పెడితే పేద ప్రజలలో ఉత్సాహం వచ్చిన మాట వాస్తవం. కాని అది ఆచరణలోకి వచ్చేప్పటికి పాలకపక్షంవారు మొత్తం నిండిపోయి వారిచేతులనుంచి ఒక్క ఎకరం కూడా పోకుండా కాపాడుకొనడంవల్ల పేదవారి ఉత్సాహం పోయింది. భూసంస్కరణలు పెట్టాలని పెద్ద భూస్వాములకు కోపం వచ్చింది. చిన్నవారికి ఒక్క ఎకరం కూడా లభించలేదు. సంజయ్‌గాంధీ గారి 5 పాయింట్సు ప్రోగ్రాం పెట్టి చివరకు [illegible] నిరోధక కార్యక్రమం చేసారు. దానితో పేదవారిలో అసంతృప్తి వచ్చింది. ఇప్పుడు అది తీసి 20 పాయింట్సు ప్రోగ్రాం అని మరల పెట్టారు. ప్రయోజనకరమైనవి [illegible] అమలు. దీనివెనుక సీరియస్‌నెస్ లేదు. ఫీలింగు యొక్క మార్పు [illegible]

చెప్పారు. ఇంతకుముందు పెట్టినటువంటి సీలింగు యాక్టువల్ల మిగిలిన భూములలో 8% మాత్రమే ప్రజలకు ఇచ్చామని వారు ఇచ్చిన లెక్కల ప్రకారం తెలుస్తున్నది. ఒక్కొక్క జిల్లాలో చూస్తే ఏ భూకామందుకు ఒక్క ఎకరం పల్లం భూమిపోలేదు. అది మనకందరికి తెలుసు. అది చేయడానికి ఇష్టం లేనప్పుడు సిరియస్‌నెస్ లేనప్పుడు ప్రజలను ఎందుకు మభ్యపెడతారు. నేను, శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు గారు — ఇద్దరం కలిసి ఈ సీలింగు యాక్టు అమలు చేయడానికి కోర్టులు తీసుకొని వచ్చిన అవరోధాలను ఓవర్‌కమ్ కావడానికి ఒక బిల్లు తెచ్చాము. అది ఇచ్చి ఒక సంవత్సరం అయింది. అది గవర్నరుగారి దగ్గరకు తరువాత ప్రెసిడెంటు గారి దగ్గరకు వెళ్ళింది. కాని ఇంతవరకు అసెంబ్లీ ముఖం అది చూడలేదు. ఇందులో సీరియస్‌నెస్ ఏమైనా ఉందా అని అడుగుతున్నాను. అసలు ప్రభుత్వం అనేది కొన్ని గ్రామాలలో ఉందా, లేదా అనే అనుమానం ఉంది. విశాఖపట్టణం జిల్లా పీడిక అనే గ్రామంలో సీలింగు యాక్టుకు సంబంధించినంతవరకు ఒక పెద్ద గొడవ జరిగింది. తూర్పు గోదావరి జిల్లాలోని భూస్వామి వెళ్ళి అచ్చటి ట్రయిబల్సు దగ్గర ఉన్న భూములను లాక్కోవడానికి ప్రయత్నం చేస్తే అక్కడ కొట్లాటలు జరిగాయి. ఆ ఘటనలో గిరిజనులను కాపాడడానికిబదులు ఆ భూస్వాములను కాపాడడానికి ప్రభుత్వం ప్రయత్నంచేయడం శోచనీయంకాదా? శ్రీకాకుళంజిల్లాలో పలాస తాలూకాలో కంబిరి అనే గ్రామంలో ఒక విచిత్రమైన సంఘటన జరిగింది. దానిని గురించి 4 ఆర్టికల్సు ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో వేసారు. ఆ గ్రామంలో ఉన్న ముఖాసాదారుకు 700 ఎకరాల భూమిఉంది. ఎస్టేట్ ఎబాలిషన్ యాక్టు వచ్చినా దానినుంచి ఆయన తప్పించుకున్నారు. తరువాత ఇనాం ఎబాలిషన్ యాక్టు వచ్చింది. తరువాత దానివల్ల కూడా ఒక్క ఎకరం పోలేదు. కంబారి అంటే కూలీలు అని అర్థం. ఆ పొలం చేస్తున్న రైతులందరిని తన కూలీలుగా సంతకం పెట్టించుకొని చెలామణి అవుతున్నాడు. ఈ మధ్య అక్కడ ఫైరింగు కూడా జరిగింది. ఆ రైతులు ఆ భూములనుంచి తప్పుకొనడానికి నిరాకరిస్తే ఫైరింగు జరిగింది. ఇటువంటి పరిస్థితులలో ఆ గ్రామంలో ప్రభుత్వం అనేది ఉందో లేదో తెలియకుండా ఉంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఈ రోజువరకు రెవిన్యూ డిపార్టుమెంటు ఒక్క నయాపైసా వసూలు చేయలేనటువంటి దుస్థితిలో ఉంది. దానిని గురించి ప్రభుత్వం ఆలోచించాలి, మొత్తం హౌసు అంతా ఆలోచించాలి. ఇటువంటి పరిస్థితులలో భూకామందులను విడిచిపెట్టి రేసు కుక్కలులాగ వారు ప్రజలపైన విడుచుకొని పడుతూ ఉంటే వారిని ఏమీ అనకుండా కూర్చోబెట్టి వారినందరిని పార్టీలో పెట్టుకొని వారినందరిని కీలకమైన స్థానాలలో ఉంచి భూసంస్కరణలు అమలు చేయడం అసాధ్యమైన విషయమని మనవి చేస్తున్నాను.

అందువల్ల దీనికి సీరియస్‌నెస్ లేదని మనవిచేస్తున్నాను. అది పోతే పోయింది. మన సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటు సరఫరా చేసే విషయం గురించి చెప్పాలంటే అది ఒక పెద్ద గాథ. ఈ క్రొత్తగా పెట్టిన 20 అంశాల కార్యక్రమంలో పాత 20 అంశాల కార్యక్రమంలో ఉన్నటువంటి చవకధర గుడ్డ పేదవారికి అందించాలనేది డ్రాప్ చేశారు. ఎందుకు డ్రాప్ చేసినారో అర్థం కాకుండా ఉంది. మన సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటు సరఫరా చేసే దాని గురించి చాలామంది మిత్రులు చెప్పినారు. దీనిమీద కొంత అజమాయిషీ ఉండాలనే ఉద్దేశ్యంతో అన్ని రాజకీయ పార్టీలతో తాలూకా లెవెల్‌లో ఫుడ్ కమిటీలను నియమించడానికి ప్రభుత్వం అంగీకరించి ఆర్డరు యిష్యూ చేసింది. కొన్ని చోట్ల అమలుజరపడం జరిగింది. ఈ లోపల మరల ఆ యిచ్చిన ఆర్డరును వెనక్కు లాగి డీలర్సుతో కూడిన తాలూకా లెవెల్‌లో ఫుడ్ కమిటీలు యేర్పాటు చేసిన విషయం వాస్తవం కాదా ? మీరేదైనా ఒకటి చెప్పవచ్చును. దీనికి సీరియస్‌నెస్ ఉండేటట్లు చూడాలని కోరుతున్నాను. అంతేకాదు ఒక విషయం నవ్వులాటగా తయారయింది. మొన్న ఒక గ్రామంలో ఒక కిలో పంచదార యిస్తే యెన్ని గ్రాములు తగ్గించాలనేది ఒక చర్చ జరిగింది. డీలర్సును యెందుకు తగ్గించడం అని అంటే డీలర్సు యేమంటారంటే కనీసం పంచదార కె. జి. కి 100 గ్రాములు అయినా తగ్గించడానికి అంగీకరిస్తే తప్ప మేము గ్రామాలలో నరిపుచ్చలేమని, ఎందుచేతనంటే ఎఫ్.సి.ఐ నుంచి యీ జబ్బు ప్రారంభం అయిందని. ఎఫ్.సి.ఐ నుంచి 10 గ్రాములు, తాలూకా లెవెల్‌లో 15 గ్రాములు మాకు రావలసిన మరికొన్ని గ్రాములు యిన్ని కలిపి 50 నుంచి 100 గ్రాములు అయినా అంగీకరించకపోతే స్టాక్ విడుదల చేసే సమస్య లేదని, అంటే అందరు అంగీకరిస్తే తప్ప పంచదార రాదు కాబట్టి గ్రామాలలో ప్రజలందరూ విధిలేక బిగ్ర వంచుకొని చివరకు ఒప్పుకోవలసిన పరిస్థితి యీ నాడు వచ్చింది. ఎన్నిసార్లు జిల్లా పరిషత్తులలో, యిక్కడ చెప్పినా ప్రభుత్వం దీనిని సరిచేయకపోతే మన ప్రభుత్వం ఉండి ప్రయోజనం యేమిటని అడుగుతున్నాము. ఇండస్ట్రీస్ గురించి చాలా చెప్పినారు. అందులో అల్విన్ గురించి చెప్పినారు. కాని విశాఖపట్టణం లో స్టీల్‌ప్లాంట్ చాలా ముఖ్యమైనది అయినప్పటికి దీనిని గురించి యిందులో చెప్పలేదు. అల్యూమినియం గురించి క్రిందటి సభలో చెప్పినారు కాని యిందులో చెప్పలేదు. మంగళగిరి టైర్ల ఫ్యాక్టరీ అప్పుడు ఉన్నటువంటి పరిస్థితిలో ఉన్నట్లు కనపడుతోంది. విశాఖపట్టణం స్టీల్ ప్లాంట్ గురించి ఒక విషయం చెప్పవలసి ఉంది. అక్కడున్నటువంటి మేనేజింగ్ డైరెక్టరు ఆయన సరిగా దానిని నిర్వహించడం లేదని కొంత ఆలస్యం జరుగుతోందని, అనవసరంగా కొన్ని బ్లండర్ మిస్టేక్స్ కమిట్ చేయడం వల్ల రెండు, మూడు సంవత్సరాలు వెనక్కు వెళ్ళిపోయినాము. ఈ స్టీల్ ప్లాంట్ మేనేజింగ్ డైరెక్టరు [illegible]

లలో వచ్చింది. ఆయనకు కొచ్చిన్‌కు ట్రాన్స్‌ఫర్ చేసి యిక్కడున్న ఫార్‌ను ఆయన స్థానంలో వేసినారు. కాని ఆ మేనేజింగ్ డైరెక్టరు యిక్కడ నుంచి వెళ్ళడం లేదు. యిక్కడనే ఉంటాడో లేక వెళ్ళిపోతారో తెలియకుండా ఉంది. ఇది చాలా బాధతో చెబుతున్నాను. ఎందుచేతనంటే విశాఖపట్టణం స్టీల్‌ప్లాంట్ ప్రోగ్రెస్ చాలా స్లోగా జరుగుతోంది. అక్కడ వాటర్ విషయంలో కాని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విషయంలో కాని, యితర అరైంజ్‌మెంట్స్ విషయంలో కాని మన రాష్ట్ర ప్రభుత్వం కాని, కేంద్ర ప్రభుత్వం కాని త్వరితగతిని చేయడానికి ముందుకు వెళ్ళడం లేదు. విశాఖపట్టణం స్టీల్ ప్లాంట్‌లో లోగడ జరిగినటువంటి యింజనీరింగ్ రెక్టిఫై చేయడానికి పెట్టుకున్న స్టీల్‌ప్లాంట్‌కు మొన్న మొన్ననే ఫౌండేషన్ పూర్తి చేసిన విషయం వాస్తవం. ఇప్పటికయినా దీనిని ఆలస్యం చేయకుండా ప్రోగ్రెస్ సరిగా జరిగేటట్లు చూడాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పోతిన చిన్న :— గవర్నరు గారు చేసిన ప్రసంగాన్ని బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పక తప్పదు. ఇంత అభివృద్ధి జరిగినప్పటికీ కూడా ప్రతిపక్షాలు దానిని అంగీకరించకుండా ఉండడం చాలా విచారకరమైన విషయం.

ప్రతిపక్షాల వారు ఏకరువు పెట్టడంకాకుండా వాస్తవాన్ని గుర్తించి యీ ప్రభుత్వం చేసిన కొన్ని పనులు అంగీకరించాలని కోరుతున్నాను. ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో సరోజినీ ఆసుపత్రిలో నేత్ర వైద్యులుగా ఉన్న రంగారెడ్డిగారు యీ నాడు చిన్నపిల్లలకు వస్తున్న కంటి జబ్బులను ఆపరేషన్ చేయకుండా నయం చేయడానికి పోలియో డ్రాప్స్ కనిపెట్టినారు. దీనిని గురించి మన గవర్నమెంటుకు, సెంట్రల్ గవర్నమెంటు దృష్టికి తీసుకొని వస్తే పట్టించుకోకపోవడం రంగారెడ్డి గారు రెండు సార్లు అమెరికాకు వెడితే దీనికి 50 లక్షల రూపాయలు యిస్తాము ఆ రైట్ మాకు యివ్వండని అమెరికా వారు రంగారెడ్డిగారిని అడిగినప్పుడు అందుకు ఆయన అంగీకరించకుండా యిక్కడనే సరోజినీ ఆసుపత్రిలో ఉన్నారు. కనుక ప్రభుత్వం దీనిని గుర్తించి యీ పోలియో డ్రగ్‌కు పెట్టుబడి పెట్టి యీ పరిశ్రమను మన స్టేట్‌లోనే స్థాపించాలని కోరుతున్నాను. ఇంకొక విషయం యేమిటంటే రజక్ జన సేవా సంఘం వారికి గ్రామాలలో బట్టలు ఉతుకుదామనుకుంటే అక్కడ చెరువులలో చేపలు పెంచుతున్నాము కనుక ఉతకనివ్వడం లేదు. పట్టణాలలో కాని, మున్సిపాలిటీలలో కాని, జిల్లా పరిషత్తులలో కాని దోబీఖానాస్ కడతారా అంటే కట్టడం లేదు. అందువల్ల వీరు మురికి నీళ్ళలో బట్టలు ఉతుకుతున్న విషయం మనందరికీ తెలిసినదే. రజకజన సేవా సంఘం వారికి బట్టలు ఉతుకుకోవడానికి ధోబీ ఖానాలు నిర్మించాలని 20 సంవత్సరాలనుంచి ప్రభుత్వానికి విన్నవించుకోవడం జరుగుతూనే ఉంది. కాని ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కనుక ప్రభుత్వం దీనిని గురించి శ్రద్ధ తీసుకొని

ప్రజక జన సేవా సంఘం వారికి సహాయం చేయాలని కోరుతున్నాను. ఇంకొక విష యం యేమిటంటే సిమ్మెంటు ఫర బస్తా రూ. 92 లు దాకా పోవడం వల్ల సామాన్య ప్రజలు సిమ్మెంటును కొనలేక భవన నిర్మాణం కష్టతరంగా ఉండి తాపీ, వడ్రంగి, కమ్మరి మున్నగు వారికి పని దొరకకుండా పోతున్నది.

బయట సిమెంట్ బస్తా ఒక్కొండికి రు. 92 లు అమ్ముతున్నారు. కోటాను కోట్ల రూపాయలు వ్యయముచేసి కొన్న సిమెంట్ ఎక్కడ పోతున్నదో అర్థము కాకుండా వుంది. ఈ లోపాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. సిమెంటు లేకపోవ డంతో తాపీపని చేసే వారికి పనిలేకుండా పోయింది. వాళ్లు కట్టిన లక్షల విలువచేసే ఈ బిల్డింగులలో మనమిక్కడ హాయిగా వుంటున్నాము. సిమెంటు లేకపోవడంతో తాపీ వడ్రంగులు వారి భార్యా బిడ్డలు తిండిలేక మాడుచున్నారు. సిమెంటు పంపిణీ సక్రమంగా జరిగేలా చూడవలసిందిగా కోరుచున్నాను. 1-30 p.m

( బెల్ )

ముగిస్తాను కొద్దిగా వుంది. విజయవాడలో అండర్ డ్రైయినేజిలేక దోమల బాధతో జబ్బులుపడి చాలా బాధపడుతున్నారు. విజయవాడలో సర్వే చేయించి, 7 కోట్ల 80 లక్షల రూపాయలు కేటాయించదానికి వీలులేని పరిస్థితిలో ఎస్టిమేట్స్ శాంక్షన్ అయినాయి. విజయవాడలోని అండర్ డ్రైయినేజికి గాను కోటి రూపాయ లైనా కేటాయించవలెనని, దోమల బాధనుండి విజయవాడ ప్రజలను విముక్తులను చేయాలని కోరుతున్నాను. 7 కోట్లు ఇపుడే యివ్వమని అడగడం లేదు. కోటి రూపాయలు యివ్వండి చాలు. విజయవాడలో 8 సంవత్సరాల క్రిందట 12 లక్షలు పెట్టి హైవేస్ రోడ్డు వేయాలని టన్నెలు కూడా కొట్టారు. రోడ్డు ఇంకవరకు వేయ లేదు. తొందరగా చేయవలసిందిగా కోరుతున్నాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— త్వరగా ముగించండి. టైం అయిపోయింది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— వారి పేరు 'పోతిన చిన్న', ఉపన్యాసము చిన్న. ఫలితము సున్న.

శ్రీ పోతిన చిన్న :— ఫలితము చాలా వుంది. విజయవాడ కార్పొరేషన్ చేయలేదా? లేబర్ క్లాస్ కాలనీస్ విశాఖపట్టణము, కాకినాడ, నెల్లూరు, గుంటూరులో వున్న లేబర్ క్లాస్ ఇండ్లు పడిపోతున్నాయి. అవి అచ్చెన్నగారు మంత్రిగా వున్న పుడు లేబర్ కాలనీ కట్టారు. ప్రభుత్వము రిజిస్ట్రేషన్ కు పర్మిషన్ యిస్తే వాళ్ళ యిండ్లు కూలిపోకుండా, కార్మికులు చెల్లిపోకుండా వుండేటందుకు వీలు వుంటుంది.

త్వరగా రిజిస్ట్రేషన్ పర్మిషన్ యిప్పించవలసిందిగా కమిషనర్‌కు తెలియజేయవలసిందని మనవి చేస్తున్నాను.

అమాలిస్ యాక్ట్ 1-12-78 లో ఈ అసెంబ్లీలో పాసు చేశారు. వారి బిడ్డలకు తగిన విద్యా సౌకర్యాలు లేక అనేక యిబ్బందులకు గురవుతున్నారు. అపోజిషన్ వారు అడగవలసింది అడుగుతున్నాను. బొంబాయిలో వాళ్ళ లేబర్ యూనియన్ నేషనల్ కాన్ఫరెన్సు జరుగబోతున్నది. ఆ యాక్ట్‌ని త్వరలో అమలుపరచి వారి బిడ్డలను కాపాడవలసిందిగా కోరుచున్నాను.

Mr. Deputy Speaker :— The House now stands adjourned to meet again at 8-30 a.m. on 15th February, 1982.

1-35p.m. (The House adjourned till 8-30 a.m. on Monday the 15th February, 1982).

Sri E. Ayyapu Reddy : When you have permitted him for a postponement, can he ask a question?

Mr. Deputy Speaker :— That pertaining to which subject, I don't know. So, I have permitted.

Sri E. Ayyapu Reddy :— Then where is the question.

Sri S. Jaipal Reddy :— The Speaker is also not competent to postpone the question.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

When the question is already printed in the list, he has no option. Even when the answer is ready,

కొన్ని సందర్భాలలో the course he adopts is that he will contact the concerned M.L.A., who put the question and takes his willingness.

ఏదైనా అత్యవసర పని వుంటే వ్రాయవలసిన పరిస్థితి వచ్చినప్పుడు it can be postponed. In the instant case he has not contacted Mr. Omkar. వున్నటువంటి సమాచారం ప్రకారం సమాధానం చెప్పాలి.

Mr. Deputy Speaker : When he has asked my permission, I not aware of the subject matter of the question. My intention was to get the complete answer so that all the members may be satisfied.

Sri S. Jaipal Reddy : We are not challenging the bonafides of the Speaker.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :— మిమ్ములను దెబ్బ గొట్టడం కాదు. ఈ ప్రభుత్వంవద్ద ఆయనకు ఎంత పలుకుబడి వుందనేది దీనివల్ల అర్థం అవుతుంది.

Mr. Deputy Speaker : If I have known that also and if the Ministers resort to such things, I will never allow.

Sri M. Venkaiah Naidu : Whether they get the answer or not, when it is in the list of business of a particular day, it is the duty of the Government to get it reached to the House. There are rulings of the House. So, he must present in the House.

Mr. Deputy Speaker : I will direct them. As regards this question, on Monday, it will be answered. You have to cooperate.

Sri E. Ayyapu Reddy : When the members go on putting questions to the Chair, there is no end to this. They are practically questioning the decision given by the Speaker. About the postponement, you have permitted already.

Mr. Deputy Speaker : This is not a place where you can exchange.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :— అధ్యక్షా, చాలా ప్రధానమైనటువంటి ప్రశ్న. సమాధానం చెప్పడానికి యీ రోజు కొరకు పోస్ట్ అయినదని నిన్న ప్రకటించిన తరువాత సభ్యులం ఉపప్రశ్నల కొరకు సమాచారం సేకరించుకొని సిద్ధంగా వచ్చి కూర్చున్న సమయములో ఒకవేళ ఏ కారణం వల్లనైనా, మీరు చెప్పినట్లు, వారికి సమగ్రమైనటువంటి సమాచారం యివ్వాలనే సదుద్దేశము వుంటే, దానికి సాంప్రదాయం వుంది, సభ్యులను కాంటాక్ట్‌చేసి మీకుచెప్పి పోస్ట్‌పోన్ చేయించుకోవచ్చు, రూలు కూడ వుంది.

It is a question of propriety.

స్పీకరుగారు అనుమతించారు, అడిగేదానికి లేదని మమ్మలను దబాయించడం మంచిది కాదు.

శ్రీ అయ్యపురెడ్డి :— స్పీకరుగారు పర్మిషను ఇచ్చిన తరువాత మీరు మమ్మలను దబాయించవచ్చునన్నమాట. అది ఏ ప్రెడిషను?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— తప్పకుండా. స్పీకరుగారు మన ప్రెడిషన్ కు, ప్రొసీడింగ్స్ వ్యతిరేకంగా చేస్తే వారిని మేము అతిక్రమించడం కాదు కాని వారు చేసినటువంటి పొరపాటు గురించి వారి దృష్టికి తీసుకొని వస్తాము. స్పీకరుగారిమీద ఒత్తిడిచేసి పోస్ట్‌పోన్ చేయించుకున్న ప్రభుత్వాన్ని దబాయించి మందలించి చేసే అధికారం మాకు ఉంది.

Sri E. Ayyapu Reddy :— It is a reflection on you. I want you to expunge.

Sri M. Venkaiah Naidu :— They may bring pressure on the Spearker.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— స్పీకరుగారిపైన మేము ప్రెషర్ పెడుతున్నామనేది రాంగ్.

శ్రీ ఎస్. చంద్రమౌళి :— అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకరు :— అందులో పాయింటు ఆఫ్ ఆర్డరు లేకపోతే ఏమి చేయాలి.

Sri M. Venkaiah Naidu :— Even when Sri Kondaiah Choudary was the Speaker, this Government brought pressure and number of times absented.

శ్రీ ఎస్. చంద్రమౌళి :— మీరు రూల్ అవుట్ చేయవచ్చు.

Sri M. Venkaiah Naidu :— You can rule out.

Mr. Deputy Speaker :— Yes. I can rule out.

శ్రీ ఎస్. చంద్రమౌళి :— పాయింటు ఆఫ్ ఆర్డరు. ఈ ప్రశ్న వేసినటువంటి సభ్యునికి సమాధానం చెప్పవలసి వస్తుందనే భయంతో స్పీకర్‌గారికి సరైన ఇన్ఫర్మేషన్ ఇవ్వకుండా స్పీకరుగారిని తప్పుదారి పట్టించే మంత్రిగారిమీద మీరు చర్య తీసుకోవాలని మనవి చెస్తున్నాను.

Mr. Deputy Speaker :— This question will be answered on Mondy.

Sri S. Jaipal Reddy :— The Minister must come to the House and explain to the House.

Sri M. Venkaiah Naidu :— There is scarcity for commodities but no scarcity for Ministers.

Sri S. Jaipal Reddy :— We demand that the Minister should come to the House.

(Interrputions)

Sri E. Ayyapu Reddy :— This is not the way. You cannot prohibit the Speaker.

( interruptions )

Sri S. Jaipal Reddy :— We want to probe the erring Minister.

Sri E. Ayyapu Reddy :— But you are probing the Speaker. You cannot do such things.

( interruptions )

Mr. Deputy Speaker :— Let me say a few words.........

శ్రీ ఎస్. చంద్రమౌళి :— మంత్రిగారిని పిలిపించే హక్కు స్పీకరు గారికి ఉంది.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— మీరు అయినా సభ్యుడిని అడగాలి, సభ్యుడిని అడుగలేదు. స్పీకరుగారి పట్ల సంపూర్ణమైన గౌరవ ప్రతిపత్తులు ప్రకటించే వారిలో ప్రతిపక్షాలు ప్రథమం, అయితే ఈ సందర్భాలు వచ్చినప్పుడు సభ్యుడిని స్పీకరుగారు ఛాంబరులోకి పిలిపించుకొని మీ ప్రశ్న గురించి మంత్రిగారు ఇలా అంటున్నారని చెప్పడం జరుగుతున్నది.

Mr. Deputy Speaker : In good faith I have given the permission.

Sri S. Jaipal Reddy : Don't give anything in good faith to the Minister.

Sri CH. Rajeswara Rao : It is an etiquette that the member be consulted either by the Speaker or the Minister.

Mr. Deputy Speaker : I see that such things don't recur. సంపూర్ణమైన జవాబు వచ్చిన తరువాత సభ డిస్కస్ చేస్తే బాగుంటుందనే అభిప్రాయంతో నేను ఎలా చేసాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :— ఒక నెల అయినా సంపూర్ణమైన జవాబు రాలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకరు :— మీరు సోమవారం అడుగవచ్చు.

Sri M. Venkaiah Naidu : I have some precious information with me. I may bring to the notice of the Chair. సరూరునగర్, రామచంద్రాపురం, సైఫాబాద్ పోలీసు స్టేషనులలో ఉన్నటువంటి లాండు గ్రాబింగు, ఎట్రాసిటీస్ అన్ ది వ్యూమెన్ మొదలైన కేసులను ప్రభుత్వం ఏకపక్షంగా విత్ డ్రా చేసుకున్నది. What will happen tomorrow we don't know. ఈ ప్రభుత్వం సోమవారంలోగా మొత్తం కేసులన్నీ విత్ డ్రా చేసుకొని పోయిందనుకోండి. చేసేది ఏమీ ఉంది? ఇప్పుడు పర్మిషను తీసుకున్నామని అంటున్నారు. అయ్యపురెడ్డిగారు ఏమంటున్నారంటే చెయిర్‌ను అగౌరవపరిచే విధంగా హేళన చేస్తున్నారని అంటున్నారు. మాకు అటువంటి ఉద్దేశం లేదు. వీరు ఏమీ చేయలేరు. వీళ్ల శాసనసభలో అరిస్తే ఐ డోంట్ కేర్ ఫర్ దెమ్ అనే విధంగా పత్రికలు పెట్టుకొని వ్రాసుకొంటూ ఉంటే మేము గమ్మున ఉండాలా ఇక్కడకు వచ్చి. Is it an ordinary question? The Speaker may not know the background of this question.

Mr. Deputy Speaker : I will see that such things won't recur in future. I have to give them also one opportunity. For this particular Minister this is the first opportunity given to him.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి (ముషీరాబాద్) :— ఈ ఇబ్రహీం ఖాన్‌కు సంబంధించిన సమాచారం అంతా రాజధాని నగరంలోనే సేకరించాలి. ఇచ్చటి సమాచారం సేకరించడానికే 6 మాసాలు పడితే ఏమి చెప్పాలి. వీరు రౌడీలకు, గూండాలకు షెల్టరు ఇస్తున్నారు. ఇందులో ఈ మంత్రులందరూ కొల్యూడ్ అయినారని ఆరోపణ చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— సమాచారం సేకరించడం అయితే మంచిదే. సమాచారం లేకుండా సమాధానం స్ట్రెస్ అయిపోతుంది.

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ (పెందుర్తి) :— సభ్యుడిని సంప్రదించాలి. సంప్రదించిన తరువాత మ్యూచివల్ అండర్‌స్టండింగుతో ఇది వాయిదా వేయడం సభలో సాంప్రదాయంగా ఉంది. మీరు రూలింగు ఇచ్చారు. ఆయన నాకు ఇచ్చారు నేను యాక్సెప్ట్ చేసాను కనుక ఇకపైన ఈ రకంగా జరుగకుండా చూస్తాను అని మీరు అన్నారు. అటువంటప్పుడు ఇంకా డిస్కషను చేసుకొంటూ పోతే సమస్య ఎక్కడ పరిష్కారం అవుతుంది.

Sri M. Venkaiah Naidu :— We request the Chair to send for the Minister. The Minister should be brought to the House and given a warning. Is the Minister above the House?

Mr. Deputy Speaker :— I have given the permission.

Sri E. Ayyapu Reddy :— This type of attack is not justified and fair.

Sri M. Venkaiah Naidu :— Even at the end of the business today you may call him.

Mr. Deputy Speaker :— I will see that the answer is given to you on Monday, positively.

Mr. Deputy Speaker :— Question No. 29 is postponed.

Sri S Jaipal Reddy :— What was the ground on which my question is postponed. I would like to know it from the Minister?

Mr. Deputy Speaker :— For want of up to-date information it is postponed. What am I to do?

Sri V. Shobanadreeswara Rao :— This Government has no moral right to rule this State.

Sri S. Jaipal Reddy : — It is scandalous. What is the ground on which my question has been postponed without my knowledge?

Mr. Deputy Speaker :— It is not specified in this.

ఇన్ కంప్లీట్ సమాధానం ఎందుకు అనుకున్నారేమో. ఏ గ్రౌండ్స్ వల్ల పోస్టుపోన్ చేయమన్నారో స్పెసిఫిక్‌గా లేదు.

Sri S. Jaipal Reddy : I want you to read the letter of the Minister.

Mr. Deputy Speaker : 'The upto-date information required for the answer to the question posted on 12th February 1982 is not yet ready. I therefore request that my business may be postponed to any other day.'

Sri S. Jaipal Reddy : What is this sir. I put this question more than three months back.

Mr. Deputy Speaker : This time you be generous. He will answer it on Monday.

Sri S. Jaipal Reddy : The Minister was totally impertinent.

శ్రీ ఎ. వాసుదేవరావు (కోదాడు) :— సోమవారం నాటికైనా పూర్తి సమాధానం వస్తుందో రాదో తెలియదు కదా. సభానాయకులు ఆ మాట చెబితే బాగుంటుంది.

Sri M. Venkaiah Naidu : Minister must come and say that will be able to answer it on Monday. పూర్వం, సాంప్రదాయాల విరుద్ధంగా మీరు పర్మిషన్ ఇచ్చినప్పుడు మేము అడగడం తప్పు కాదు కదా.

Mr. Deputy Speaker : I can only direct. That is all.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— మా అనుమతి కూడా తీసుకోవాలని మేము అడగడం తప్పు కాదు కదా.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— తప్పు కాదు.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి :— తమరు పర్మిషన్ ఇవ్వడం పూర్తి విరుద్ధం

కాదు. ఈ సభలో అయిదు పదిమంది ఒకేసారి లేచి ఇర్రెలివెంట్ విషయాలు మాట్లాడినా మేము వింటున్నాము..........

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— మేము ఇర్రెలివెంట్ మాట్లాడింది కోట్ చేయండి. రూల్సుకు విరుద్ధంగా మాట్లాడింది ఏమిటో చెప్పండి.

Sri E. Ayyapu Reddy : I am on my legs. You have not taken permission. That itself is against the rules.

Sri M. Venkaiah Naidu : He is directly addressing.

Sri E. Ayyapu Reddy : I am addressing the Chair.

Sri M. Venkaiah Naidu : The Hon'ble Minister addressed three times as 'you'. What is this 'you' business ?

Sri E. Ayyapu Reddy : You have been also addressing us as 'you'. This has become the custom and tradition of this House.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— మంత్రి పోస్టుపోన్ చేయవలసిందని అడిగారు. నేను సరే నన్నాను.

Sri S. Jaipal Reddy : It was I who put the question. My question can be postponed only with my consent. Since this question has been postponed without my knowledge, much less my concern. it is a question of privilege of the House. It is a question of the dignity of the Member, and in the instant case the member concerned happened to be myself. What am I to do ?

Sri E. Ayyapu Reddy : When we seek your permission and when you give your permission we naturally expect that the permission is final and your ruling is final. To attack us on the ground that you have permitted us, is not good. How is it relevant ? In the question paper itself it is written as postponed.

Sri M. Venkaiah Naidu : It is not written like that.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— పోస్టుపోన్ చేయవలసిందని మంత్రిగారు కోరినప్పుడు నేను పోస్టుపోన్ చేశాను.

Sri E. Ayyapu Reddy : At any rate we should not be made liable.

Mr. Deputy Speaker :— They send the request to may chambers, to postpone.

Sri E. Ayyapu Reddy :— You have got a Secretariat you have got the assistance. You know the rules and you are expected to find out the rules.

( interruptions )

Sri Dronamraju Sathyanarayana :— Point of order.

( interruptions )

Sri M. Venkaiah Naidu :— We understand that they are trying to put the Speaker in an embarassing situation. I don't want to press.

Sri E. Ayyapu Reddy :— When a Speaker has given rulling he must stick to that. There ends the matter and no further dissus-sion can be permitted. తమరు రూలింగ్ ఇచ్చిన తరువాత అది ఫైనల్. అది ఫైనల్ కాదని అనుకోవలసిన ఆగత్యం లేదు.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :— నేను అడిగిన ప్రశ్నను పోస్ట్‌పోన్ చేస్తున్నప్పుడు నన్ను అడగాలి.

Sri Ayyapu Reddy :— The why in which Mr. Jaipal Reddy is asking this is my question, how have you permitted', is not the correct way.

Mr. Deputy Speaker :— No further discussion on this.

శ్రీ కె.నరసింహా రెడ్డి :— అధ్యక్షా, తమరు ప్రశ్న అడిగిన సభ్యుని అభిప్రాయం తెలుసుకోవాలి. అలా కాకుండా......

Mr. Deputy Speaker :— I could discharge according to my conscience. We will pass on to the next question.

శ్రీ పి. అప్పారావు (రామచంద్రాపురం) :— అధ్యక్షుని స్థానం వద్దకు వచ్చి అధికార పక్షానికి మాత్రమే హక్కు లేదంటున్నారు కాని ప్రతిపక్షానికి కూడా హక్కు లేదు.

Sri M. Venkaiah Naidu : What is this Sir. They want to send somebody to Speaker and pressurise him.

Mr. Deputy Speaker : Don't attribute such things. Mr. Pilli Apparao was interested to speak on the motion of thanks.

Sri S. Jaipal Reddy : He was not interested in answering the question put against him in the last session. He was conveniently absent in the House. What happened to my question ? Can Mr. Ayyapu Reddy prevent the Speaker ?

(interruptions)

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :— మంత్రిగారు తమకు వ్రాసినంత మాత్రాన మా పర్మిషన్ అవసరం లేదా ?

Sri S. Jaipal Reddy : It shall not be a precedent also now. You kindly assure the House that it shall not be made as a precedent.

Mr. Deputy Speaker : It will not be a precedent. I will see that such things will not occur again.

(interruptions)

Sri M. Venkaiah Naidu : Can anybody other than the Speaker address the House from the dias of the Speaker ?

Mr. Deputy Speaker : He cannot.

Sri M. Venkaiah Naidu : Can you admonish the person who has gone there. Why I have taken it seriously is, the Member may be ignorant of the rules. He has gone there and started to address. Instead of redressing the mistaken address, these people are laughing.

Sri Ch. Rajeswara Rao : We can excuse him publicly.

## RAMAGUNDAM CHEMICAL FERTILISERS PLANT

30—

*8731 Q.—Sri M. Jayaramulu (Vanaparthy) :— Will the Minister for Major Industries be pleased to state :

whether it is a fact that production came to a stand still at the Ramagundam Chemical Fertilisers Plant due to the irregular supply of power ?

శ్రీ భారీ పరిశ్రమల శాఖా మంత్రి (శ్రీ ఎమ్. బాగారెడ్డి :— యూనిట్ కి

విద్యుచ్ఛక్తి సరఫరాచేసేలైన్లు ఊహించని విధంగా, అనివార్యంగా పాడయినందు చేత ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌కు చెందిన రామగుండం యూనిటు ఉత్పత్తిలో కొన్ని అవరోధాలు కలిగాయి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— ఈ విద్యుచ్ఛక్తి లైన్స్ చెడిపోయినాయని చెప్పినారు. అవి యెప్పుడు చెడిపోయినాయి. ఈ విధంగా సంవత్సరానికి 10 సార్లు అయినా జరుగుతోంది. ఇప్పుడు కూడా అట్లాగే ఉంది. దాని వాస్తవికత యేమిటి ? ఎప్పు డెప్పుడు చెడిపోయింది చెప్పండి ?

శ్రీ ఎం. బాగారెడ్డి :— 26-8-1981 నుండి 29-8-1981 కు 5-9-1981 నుంచి, 8-9-1981 వరకు, 26-8-1981 నాడు యీ విధంగా 5-9-1981 నుండి 8-9-1981 వరకు అవి చెడిపోయినాయి.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :— ఇది చాలా దురదృష్టకరమైన విషయం, మన రామగుండం యెరువుల ఫ్యాక్టరీ మీద కొన్ని కోట్ల రూపాయలు పెట్టుబడిపెట్టి ఉన్నారు. కంట్రీలో ఫెర్టిలైజర్ ప్రొడక్షన్ పెరగాలి పుల్లెస్ట్ కెపాసిటీ ఉపయోగించు కోవాలని యింకొక క్రొత్త ఫ్యాక్టరీ పెట్టుకోవాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ ప్రక్కన కొత్తగూడెం థర్మల్ స్టేషన్‌లో జనరేట్ చేస్తున్నారు. ఆ కరెంట్ రాక పోవడం వల్ల యీ ఫ్యాక్టరీ పనిచేయడం లేదు. దీనికి అందరం బాధ పడవలసి ఉంది. కరెంటు కొరతవల్ల యీ ఫ్యాక్టరీ పని చేయడంలేదు కాబట్టి యిటువంటి పరిస్థితి పునరావృత్తం కాకుండా యీ ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందా అని అడుగుతున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి :— గౌరవ సభ్యులు చెప్పిన విషయం వాస్తవమే. ఇది పెద్ద పెట్టుబడితో యేర్పాటు చేయబడినటువంటి ఫ్యాక్టరీ. ఇందులో చాలా విలువైన మెషినరీ ఉంది. ఒక నిముషము ఎలక్ట్రిసిటీ లేకపోతే కొన్ని దినాల వరకు ఆ ఫ్యాక్టరీని క్లోజ్ చేయవలసి వస్తుంది. కాబట్టి యిక ముందు ఆ విధంగా జరగకుండా ఉండడానికి యేర్పాట్లు చేయవలసిందిగా ఎలక్ట్రిసిటీ బోర్డుకు లిఖితంగా చెప్పడం జరిగింది.

శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి (మార్టూరు) :— నిన్నటి పేపర్లో బొగ్గు ద్వారా యూరియా ఉత్పత్తి చేయడం లాభసాటి కాదని, కనుక యీఫ్యాక్టరీని మూసి వేయబోతున్నారని అర్థం అయింది. అది యెంతవరకు నిజమో మంత్రిగారు చెబుతారా ?

శ్రీ ఎం. బాగారెడ్డి :— బొగ్గుతో ఫర్టిలైజర్ యూరియా ఉత్పత్తి చేసేది ఏషియాలో మొదటి ఫ్యాక్టరీ అన్నది మనందరికి తెలిసిన విషయమే. బొగ్గుతో చేయకపోతే నాఫ్త లేక ఫ్యూయల్ ఆయిల్ నుంచి చేయవలసి వస్తుంది. నాఫ్త ఆఫ్ ఫ్యూయల్ ఆయిల్ ఎవైలబిలిటీ లేక మనకు చాలా యిబ్బంది కల్గుతోంది. బొగ్గు క్రొత్త టెక్నాలజీ కావడం వల్ల, టీదింగ్ డిఫికల్టీస్ యిండస్ట్రీస్‌కు కొంత ఉన్నా ప్రొడక్షన్ ఫుల్ కెపాసిటీలో జరగకపోయినా దానిని డెవలప్ చేసి యింప్రూవ్‌మెంట్ చేసుకుంటూనే మనకు రామెటీరియల్ సమస్య ఉండదనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉంది. క్లోజ్ చేసే విషయం నాకు తెలియదు.

శ్రీ పి. సుబ్బయ్య :— ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుకు యీ భారీ పరిశ్రమ డిపార్టుమెంటుకు సమన్వయం లేదా? ఎలక్ట్రిసిటీ ఒక రోజు ఆగిపోతే కొన్ని లక్షల రూపాయలు విలువగల ఉత్పత్తి ఆగిపోతుంది. రైతాంగం దెబ్బతింటారు. రావలసిన రాబడి రాదు. దీనికి ప్రభుత్వం యేమి ఆలోచన చేసింది.

శ్రీ ఎం. బాగారెడ్డి :— అధ్యక్షా, యీ యిండస్ట్రీస్‌కు యెప్పుడయితే ఎలక్ట్రిసిటీవల్ల యిబ్బంది కలిగిందో వెంటనే వారు డైరెక్టుగా ఎలక్ట్రిసిటీ బోర్డుతో కరస్పాండ్ చేసి చెప్పడం జరిగింది. ప్రభుత్వ దృష్టికి యీ ప్రశ్న వచ్చింది కనుక యిది చెప్పడం జరిగింది. లేకపోతే వారే ఎలక్ట్రిసిటీ బోర్డుతో డైరెక్ట్‌గా డీల్ చేస్తున్నారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :— ఈ ఫాక్టరీ కెపాసిటీలో 17 పర్సెంటు మాత్రమే ప్రొడక్షన్ చేస్తున్నదనేది ఇది కర్రెంటు యిబ్బంది కారణంవల్లనైనా లేక యింకేమైనా కారణం ఉందా? కెపాసిటీలో యెంత ప్రొడక్షన్ చేసింది?

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఇది పర్ డే 1500 టన్నుల ప్రొడక్షన్ చేయవలసి ఉంది. గౌరవ సభ్యులు చెప్పినట్లు అందులో 23 పర్సెంటు మాత్రమే ప్రొడక్షన్ జరుగుతోంది. దీనికి యెన్నో కారణాలు ఉన్నాయి. ఇది కొంత టెక్నాలజీ కనుక ఆ యిబ్బంది కూడా ఉంది. ఎలక్ట్రిసిటీ షార్టేజ్ కూడా ఒక కారణం. అంతేకాకుండా మెషినరీకి టీదింగ్ ట్రబుల్ కూడా ఉంది. ఇటువంటి యిబ్బందులు ఉన్నాయి. రాను రాను కొంత పికప్ అవుతుంది.

1-00p.m. Mr. Deputy Speaker :— There is one notice under Rule 329, in the name of Sri Niranjan Rao. It is postponed.

Sri M. Venkaiah Naidu :— 329 cannot be postponed. There is no instance at any time.

Mr. Deputy Speaker :— Minister will answer it on Monday.

శ్రీ బి. నిరంజనరావు :— ఇప్పటికే ఇది కాలాతీతం అయిపోయింది. దాదాపు 40 వేల యకరములకు నీరు లేకుండా ఉంది. దీనిని తర్వాత ఆన్సర్ చేయడానికి యీ సభ ఉంటుందో ఉండదో నేనుకూడా ఉంటానో ఉండనో తెలియదు.

Sri S. Jaipal Reddy :— On what ground it was postponed ?

Mr. Deputy Speaker :— I read it. Then you were not there. He said questions No. 8040, 6158 stand in the name of the Minister for Minor Irrigation. In fact the subject matter is concerned with major irrigation porffolio. On 12th February 1982 I will have to go New Delhi on appointment with the Union Minister for irrigation regarding a discussion on certain outstanding issues.

Sri S. Jaipal Reddy :— The permission must be obtained from the Chair.

Mr. Deputy Speaker :— Permission was given on 10th.

Sri S. Jaipal Reddy :— Consent of the member should be obtained.

Mr. Deputy Speaker :— I will insiste on that hereafter.

శ్రీ బి. నిరంజనరావు :— రెండు విషయాలు వినండి. దీనిని పోస్టుపోన్ చేస్తే చేసినారు. దీనికి క్యాబినెట్ మినిష్టరు ఇంకొకరు అయినా సమాధానం చెప్పవచ్చు కదా. 25,000 యకరములకు నీరు యివ్వకుండా జిల్లా కలెక్టరుగారు చేసింది చాలా ఘోరం. రైతులకు దాదాపు యకరానికి రూ. 2,000లు ఖర్చు అయింది. దీనిని గురించి చూడాలి, ఇక నాలుగు రోజులయితే యిది ఎక్కడ నుంచియో తీసుకొని వచ్చినాము అనవచ్చు. ఇది మా నియోజకవర్గం దగ్గరనుంచి స్వయంగా తీసికొని వచ్చినాను. దీనికి బాధ్యులు జిల్లా కలక్టరో, యింజనీరా అన్నది చూడాలి. దాదాపు 25 వేల యకరములకు నీరు లేదు. రైతులకు చాలా నష్టం అయింది.

Mr. Deputy Speaker :— On Monday I will ask the Minister to give his answer. Now I will go to the calling attention.

Sri M. Venkaiah Naidu :— Yesterday the Minister for Revenue promised to give the latest information on the House today about R.T.C. strike.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :— ఇప్పుడు నిరంజనరావుగారు ఆవేదన పడుతున్నట్లు కొంత భూమికి నీరు అందడం లేదని వాస్తవమే. అయితే అది కేవలం జిల్లా కలెక్టర్లే కాదు శాసన సభ్యులు, సమితి ప్రెసిడెంట్లు, ప్రజాప్రతినిధులు సిఫార్సుపై డిపార్టుమెంటు వేల యకరములకు నీరు యిస్తూ అంతకు మించి యింకా 30 వేల యకరములకు వత్తిడి, చేసి యిప్పించిన ఫలితంగా యీ పరిస్థితి యేర్పడిందని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :— అధ్యక్షా, ఒక విషయం చెప్పవలసి ఉంది. ఆవేమిటంటే ఆ మంత్రిగారు ఎక్కడయినా పోతే యింకొక మంత్రిగారికి చెప్పి చదవమని చెప్పవచ్చునుకదా. ఇదీ చాలా ముఖ్యమైనది. ఈ విధంగా అయితే ప్రజలు యెట్లా సహిస్తారు? రైతుల వేల యకరముల పంట దెబ్బతింటే దీనికి సమాధానం చెప్పలేని ప్రభుత్వం యిక్కడ ఉంది. తమరు యిటువంటివి జరగకుండా చూడాలి.

Mr. Deputy Speaker :— We will go the calling Attention matters.

Sri M. Venkaiah Naidu :— What happened about the R T C affair? Yesterday the Minister was kind enough to assure the House.

Mr. Deputy Speaker :— As soon as the Minister comes we will take up.

శ్రీ బి. నిరంజన రావు :— నేను ఎపుడూ ఏ జిల్లా అధికారిని అదనంగా నీరు ఇవ్వండనిగాని, ఏ ఆఫీసరునూ వత్తాసు చేయడంగాని చేయలేదు. వాళ్లు చెప్పిన దానికి నేను......

శ్రీ వి. శోభనాద్రీశ్వర రావు :— నిరంజనరావు గారు అన్నారని నేను చెప్పలేదు.

Sri S. Jaipal Reddy : About the Russain boat affair, it was to be posted today. We made a request and you were kind enough to consider.

Mr. Deputy Speaker : Next time.

Sri M. Venkaiah Naidu : The sailor also is present, Sir.

Sri S. Jaipal Reddy : Will it be posted on Monday.

Mr. Deputy Speaker : Yes on Monday.

Calling Attention to Matters of Urgent importance

Re : Purchase of Vegetables and goats etc. at Cheaper rates by the brokers and selling on Higher rates in Twin Cities.

Minister Marketing (Sri Ch. Hanumaiah) :—

The wholesale markets for vegetables are functioning at Secunderabad, Miralam Mandi and Subjimandi under the control of the Agricultural Market Committee, Hyderabad. About 60 wholesale licencees transact purchase and sale transactions daily at these markets.

The producers bring their produce and offer the produce for sale in open auction through the licenced Commission Agents at these markets. There are no brokers operating in the markets. The bid is knocked in favour of the highest bidder. The producer sellers are thus assured of a competitive price commensurate with the quality. The sale proceeds are paid to the producers on the same day. The market charges are fixed under the bye-laws of the Agricultural Market Committee.

The retailers, street vendors purchase these vegetables in the open auction and arrange for their sale in twin cities adding margin covering their profit and transport. Though there is control on the wholesale transactions by the Market Committee, but there is no control over the retail transactions that are taking place in different parts of the twin cities. The street vendors are selling the vegetables at higher prices.

Government having observed that there is a wide margin between wholesale and retail prices and that the consumers are put to hardship due to high retail prices, have constituted a Committee in June 1980 with the Commissioner of Civil Supplies of Andhra Pradesh as Chairman/Convenor, to make study of the vegetable trade prices and find out the season for the high prices. Prevailing particularly the retail prices in the vegetable markets and suggest suitable measures to bring down the prices and also to give suggestions to bridge the wide gap between the wholesale and retail prices of vegetables. The Committee recommended that the Andhra Pradesh State Essential Commodities Corporation Limited may undertake the procurement, movement and distribution of vegetables through retail counters within the metropolitan area. While this recom-

mendation was under consideration. another committee was set up at the instance of the Government of India to go into the various aspects regarding fluctuating prices and the need for long term arrangements to protect the interests of both producers and consumers in tne case of perishable agricultural commodities like Onien, Tomato. Potato etc. and to prepare a note setting out in detail the problems in respect of those commodities. This later committee made certain recommendations which include interalia that the A. P. State Cooperative Marketing Federation should operate in the market yards as a wholesale trader and make bulk purchases for distribution or sale to the consumers. All the recommendations of the Committee were sent to the Government of India on 23-7-81 and their policy decision is awaited.

శ్రీ ఎం. ఓంకార్ :— అసలు లైసెన్సు పొందిన టోకు వర్తకులు ఎంతమంది వున్నారు? మార్కెటింగ్ చేసే బ్రోకర్స్ ఎంతమంది వున్నారు? ఒక విషయం మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. రైతు మార్కెట్‌కు కూరగాయలను తీసుకొని వచ్చినపుడు ఓపన్ మార్కెట్‌లో మధ్య దళారీలవల్ల రైతుకు గిట్టుబాటు ధర రావడంలేదు. చిల్లర వర్తకులు యిష్టము వచ్చిన ధరకు అమ్ముతున్నారు. ప్రభుత్వ అజమాయిషీ ప్రత్యేకంగా లేకపోవడంవల్ల ఈ విధంగా బ్రోకర్స్ యిష్టమైన ధరకు అమ్ముతున్నారు. పేరుకు ఓపన్ మార్కెట్ 'హర్రాజు' ఎవరు ఎక్కువ పాడితే వాళ్ళకు సరుకు యిస్తున్నారు. చిల్లర ధరకు, టోకు ధరకు మధ్య తేడా 8-10 రెట్లు వుంది. కూరగాయల విషయం చెప్పారు. గొర్రెలు మేకల సంగతి చెప్పలేదు. ఇది కూడా అవేవిధంగా జరుగుచున్నది. కమిటిని వేశామని అన్నారు గాని ఆ కమిటీ తీర్మానము ఎపుడు వస్తుందో తెలియదు. వాస్తవంగా ఉత్పత్తిదారులు, ఇటు కొనుగోలు దారులు నష్టపోతున్నారు. మధ్య దళారీలు లక్షలు గడిస్తున్నారు. వీరిని తొలగించడానికి మార్కెట్ కమిటి పైన ప్రభుత్వమే బాధ్యత తీసుకొనే ఏర్పాట్లు చేస్తారా?

శ్రీ సి.హెచ్. హనుమయ్య :— హైదరాబాదులో వున్న మార్కెట్ కమిటిని, రెండవది మునిసిపల్ మార్కెట్ కమిటిని ఈ రెండింటిని మేము కంట్రోల్ చేస్తున్నాము. ఒకటి, మార్కెట్ కమిటికి సంబంధించినంతవరకు కమిషనర్ స్థాయిలో ఒక ఆఫీసరుంటారు. రైతులు తీసుకొని వచ్చిన సరుకును, అక్కడ ఆఫీసరు వున్నప్పుడు, పబ్లిక్ ఆక్షన్ పెడతారు. ఆ ఆక్షన్‌లో ఎవరయితే ఎక్కువ పాట

కాకో వాళ్ళకు యిస్తారు. చిల్లర వ్యాపారస్తుల కొనుగోలుపై ఏమాత్రం మా అజమాయిషీ లేదు. మాకు సంబంధించింది కాదు. అయినప్పటికీ వున్న పరిస్థితిని మనవి చేస్తున్నాను. ఎక్కడయినా పొరపాటుగాని, అన్యాయముగాని రైతులకు జరుగుతూ వుందంటే, యింకా అవసరమైతే అక్కడ ఇద్దరు ఆఫీసర్లను పెట్టి అయినా చూస్తాము.

శ్రీ ఎం. ఓంకార్ :— వారు మంత్రి పదవికి వెళ్లుతూనే రైతులను దాచి పెడుతున్నారు. కమిషన్ ఏజెంట్సు ఓపన్ మార్కెట్‌లో ఎంతమంది వున్నారు? వచ్చి మోసం జరుగుచున్నది అక్కడ. ఎవరినీ రానివ్వరు ఆ బ్రోకర్సు? దీన్ని దృష్టిలో పెట్టుకొని, ఎట్లా దీన్ని సవరిస్తారు? వక్రమంగా జరుగుచున్నదని సమర్థిస్తే అన్యాయము కాదా? చిల్లర వ్యాపారస్తులకు అమ్మే అమ్మకముపై అజమాయిషీ వుండాలి. 8-10 రేట్లు హెచ్చించి అమ్ముతున్నారు. కొనుగోలుదారుకు, రైతుకు లాభము లేదు. మధ్య దళారీలు లాభము పొందుతున్నారు.

శ్రీ సి. హెచ్. హనుమయ్య :— నేను రైతులను దాచి పెట్టలేదు. సహజంగా ఎక్కువ పండించి మార్కెటుకు తీసుకొని వచ్చినప్పుడు సరియైన రేటు రాక పోవచ్చు. చెడిపోయె వస్తువులు అంటే ఏ రోజువి ఆ రోజే అమ్మే వస్తువులు చెడిపోయే అవకాశాలున్నాయి కాబట్టి, సరియైన మార్కెట్ రావడం కోసము 75 పర్సెంటు యిచ్చే ఏర్పాట్లు చేశాము. వీటికి ఎయిర్ కండిషన్ గోడవున్ కావాలి. 60 మంది లైసెన్సు పొందిన బ్రోకర్సు వున్నారు. వాళ్ళద్వారా (హోల్‌సెల్ లైసెన్సీస్) మొదట ఆక్షన్ జరుగుతుంది.

శ్రీ ఎం. ఓంకార్ :— 60 మంది లైసెన్సుడు బ్రోకర్సు వున్నారని అన్నారు. రోజు ఆవరేజిన అమ్ముకొనుటకు వచ్చే రైతులు ఎంతమంది వున్నారు?

శ్రీ సి. హెచ్. హనుమయ్య :— కరెక్ట్ ఫిగర్ నాదగ్గర లేదు. ఏమైనా చిల్లర వ్యాపారస్తులకు ఎక్కువ రేటుకు పోతున్నది. రైతుకు గిట్టుబాటు ధర రావలెనని, కన్‌స్యూమర్సుకు సరసమైన రేటుకు కూరగాయలు దొరకునట్లు దీన్ని ప్రత్యేకంగా అజమాయిషీ చేయువలసిందని సివిల్ సప్లయిస్ డిపార్టుమెంట్‌కు ఇది నాకు సంబంధించింది కాకపోయినా నేను రెకమెండ్ చేస్తాను. కన్‌స్యూమర్ కొనె రేటుకు, హోల్‌సెలర్ రేటుకు చాలా తేడా వుంది. దీనిని తగ్గించేట్లు చూడమని సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటుకు రెకమెండ్ చేస్తాను. రైతుకు అన్యాయము జరగకుండా ప్రయత్నము చేస్తాను.

శ్రీ ఎం. ఓంకార్ :— గొర్రెలు, మేకలు మార్కెటింగు విషయంలో ఏమని చెబుతారు ?

శ్రీ చేబ్రోలు హనుమయ్య :— పశుగణముల అభివృద్ధి కూడా మార్కెటు కమిటీల పరిధిలోనే ఉన్నందున వీటి క్రయవిక్రయాలు జంటనగరాలలో వివిధ మార్కెటులలో జరగవలసి ఉంది. ప్రస్తుతం నగరంలో పశుగణముల క్రయవిక్రయాలు నగర పురపాలక సంస్థ మధ్యశాల ఆవరణలో జరుగుతున్నాయి. పశుగణ క్రయవిక్రయాలు క్రమబద్ధము చేయవలసిందిగా కావలసిన స్థలాలు సేకరించుటకు హైదరాబాదు మార్కెటు కమిటీవారు నగర పురపాలక సంస్థతో సంప్రదింపులు జరుపుతున్నారు.

శ్రీ ఎం. ఓంకార్ :— ఇక్కడ పెద్ద మోసము జరిగింది. గత సంవత్సరం సుమారు రెండు వందలమంది గొర్రెల పెంపకం దారులు వ్యాపారస్థులు హైదరాబాదులో ప్రదర్శనలు చేసారు. సివిల్ సప్లయిస్ శాఖ మంత్రిగారి యింటిముందు, ముఖ్యమంత్రి గారి యింటిముందు కూడా వారు ప్రదర్శనలు చేసారు. దానిమీద ముఖ్యమంత్రిగారు ఆ ప్రదర్శకులకు ఒక హామీ యిచ్చారు. ఆ హామీ ఏమంటే మధ్య దళారీలను తొలగించడానికిగాను సివిల్ సప్లయిస్ శాఖ వారిచేత యీ వ్యాపారాన్ని రెగ్యులేట్ చేయిస్తామన్నారు. ఆ హామీ యిచ్చి అపుడే ఒక సంవత్సరం దాటింది. అక్కడ ఏమి జరుగుతోంది అంటే టోకు వ్యాపారులు యీ గొర్రెలను, మేకలను చౌక ధరలకు కొంటున్నారు. ఎక్కువ ధరకు అమ్ముకొంటున్నారు. అంతే కాకుండా యీ గొర్రెల పెంపకందారులకు, కూరగాయల పెంపకందారులకు కూడా వారు అమ్ముకున్న దానిని డబ్బు ఎప్పటికప్పుడు ముట్టడం లేదు. దీని విషయంలో కూడా న్యాయం చేస్తామని ఆ రోజున హామీ యిచ్చారు. అది అసలు జరగలేదు. ఈ విషయాలు మంత్రిగారి దృష్టికి వచ్చాయా ? దీని గురించి సివిల్ సప్లయిస్ శాఖ అధికారులు దీనికి సంబంధించిన అధికారులకు తెలియజేసి తగు విధంగా చేస్తారా ?

శ్రీ చేబ్రోలు హనుమయ్య :— మధ్య దళారీలను తొలగించవలసి ఉంటే తొలగించడానికి ప్రభుత్వానికి ఏమీ అభ్యంతరం లేదు. ఇమీడియట్‌గా ఏమైనా చర్యలు తీసుకుంటే రైతులకు డబ్బు సరిగా అందని పరిస్థితి వస్తుందేమోనని మా భయం. ఈ ఉత్పత్తిదారులకు యిచ్చే పెర్సంటేజ్ వారికి యివ్వడం జరుగుతోంది. ఈ మధ్య దళారీలను క్రమక్రమంగా లేకుండా చేయాలని ప్రయత్నం చేస్తున్నాము.

ఈ గొర్రెల పశువుల మార్కెటు యార్డుల గురించి అన్నిచోట్లా వేయలేము. 5, 6 చోట్ల మాత్రం చేసాము. వీటిని సరైన మార్గంలో పెట్టడానికి ప్రయత్నము చేస్తాము.

## Enhancement of water rates by the Municipal Corporation of Hyderabad.

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి :—

హైదరాబాద్ నీటి సరఫరా పద్ధతి నుండి జంటనగరాలకు సరఫరా అయ్యే నీటి టారిఫ్ రేట్లు 1976లో అయిన నిర్వహణ ఖర్చుల ప్రాతిపదిక మీద నిర్ణయించారు. అప్పటి రేట్ల ప్రకారం మీటరు ఉన్న 1/2 అంగుళం కనెక్షన్ నెల ఒక్కింటికి రూ. 12/- వసూలు చేయాలి.

ఆ తరువాత విద్యుచ్ఛక్తి టారిఫ్ రేట్లు 100 శాతం అధికం చేయబడ్డాయి. 50 శాతం మేర రసాయనాల ధరలు పెరిగాయి. ఈ నీటి సరఫరా పద్ధతిని అనేక చోట్లకు విస్తరింప జేయడంవల్ల సిబ్బంది ఖర్చులు బాగా పెరిగాయి. ఇంతేకాకుండా జంటనగరాలకు నీటి సరఫరా చేయడానికి మంజీరా నీటి సరఫరా పథకం రెండవ దశ చేపట్టబడింది. దీనివల్ల నిర్వహణ వ్యయం అదనంగా రూ. 2.15 కోట్లు అవుతుంది. పై విషయాలను దృష్టిలో ఉంచుకొని ఆదాయ వ్యయాలు సరిపోయేటట్లు ప్రభుత్వం నీటి సరఫరా రేట్లను 2.11.1981వ తేదీ నుండి ఈ క్రింది విధంగా పెంచారు:—

(1) మీటరువున్న 1/2 అంగుళం వ్యాసార్థం కనెక్షన్లకు నెల ఒక్కింటికి రూ. 7/- నుండి రూ. 10/-కి పెంచారు. అంతేగాని రూ. 30/- దాకా పెంచలేదు.

(2) మీటరులేని 1/2 అంగుళం వ్యాసార్ధం కనెక్షన్లకు నెల ఒక్కింటికి రూ. 12/- నుండి రూ. 30/-కీ పెంచారు. మీటర్లులేని కనెక్షన్లవల్ల నీరు వృధా అవుతున్న దృష్ట్యా అలాంటి కనెక్షన్లు నిరుత్సాహపరచాలనే ఉద్దేశంతో ఈ పెంపుదల ఈ మేరకు చేశారు.

1954, హైదరాబాదు నీటి సరఫరా చట్టం క్రిందను, దాని క్రింద చేసిన నియమావళి ప్రకారం మీటర్లు వేసుకోవాలని నిర్బంధించవచ్చు. అందువల్ల మీటర్లు అందరు నిర్బంధంగా వేసుకోవాలని ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది. తప్పని

తంగా మీటర్లులేని కనెక్షన్లు మీటర్లు ఉన్న కనెక్షన్లుగా మార్చబడాలి. తదను సారంగా వినియోగదార్లకు నోటీసులు జారీ అయ్యాయి.

ప్రభుత్వ క్వార్టర్లకు రవణా, రోడ్లు, భవనాల శాఖవారు నిర్వహిస్తున్నారు. కాబట్టివారే ఆ మీటర్లను వేయించాలి. మీటర్లు ఒకవేళ చెడిపోయివుంటే వాటిని బాగు చేయించుకోవాల్సిందిగా నీటి సరఫరా వ్యవస్థ వారు నోటీసులు జారీ చేస్తున్నారు. మీటర్లు బిగించినట్లయితే 1954, హైదరాబాదు నీటి సరఫరా చట్టం నిబంధనల క్రింద వినియోగదార్లు వాటిని బిగించే ఏర్పాట్లు చేసుకోవలసిందిగా కోరడమైంది.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా మంత్రిగారు చెప్పిన దానిని బట్టి నాకు ఒక సామెత జ్ఞాపకం వస్తున్నది. అదేమంటే త్రాగావడె కట్టాలి తాళ్ళే పన్ను అని. మీరు ఎలక్ట్రిసిటీ మీద, కెమికల్స్‌మీద అన్నింటిమీద మైన్‌టెనెన్స్ చార్జీలు పెరిగాయని చెప్పి వినియోగదారులమీద పన్నులు వేస్తున్నారు. అది ఒక యాస్పెక్ట్ ఉంది. రెండవది ఓవర్ హెడ్ చార్జెస్ మిగతావి అన్నింటినీ కూడా తగ్గించి వినియోగదారులకు చౌకగా సప్లయి చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అది చేయడంలేదు. ఇక్కడ కీలకమైన అంశం ఏమిటంటే మీరు ఏర్పాటుచేసిన మీటర్లు చాలా నాసిరకమైనవి, త్వరగా చెడిపోయేవి. పాడయిపోతే వాటిని రిపెయిర్ చేసే ఏర్పాట్లుకాని, రిప్లేస్ చేసే ఏర్పాట్లు కాని ప్రభుత్వం చేయడంలేదు. నాదగ్గర ఉన్న అధికారయుతమైన లెక్కలలో సుమారు 7 లక్షలు వాటర్ కనెక్షన్స్ ఉంటే అందులో ఒక లక్ష కనెక్షన్స్‌కు మీటర్లు లేవు. ఈ లక్షమంది మీటర్లు ఎక్కడనుంచి తెచ్చికోవాలి. వాటిని సప్లయి చేయడానికి ఏమైనా రికగ్నైజ్ కంపెనీలు ఉన్నాయా? రెండవది గవర్నమెంటు క్వార్టర్సులో మీటర్లు ఉన్నాయి. కిరాయి ఇచ్చిన యజమానులు మీటర్లు పెట్టకుండా ఉంటే యజమానులు మీటర్లకు డబ్బు కట్టకపోతే కిరాయికుండేవారు ఏమవాలి? వాస్తవంగా ఇంటి యజమాని పెట్టుకోవాలి. గవర్నమెంటు క్వార్టర్సు అయితే అవి పి.డబ్ల్యు.డి. లేక హవుసింగు బోర్డువారో మీటర్లు పెట్టవలసి ఉంటుంది. కిరాయిదారులు పెట్టుకోవాలంటే ఆ యింటిలో వారు ఒక 15 రోజులు, ఒక నెల లేక ఒక సంవత్సరం ఉండి పోతున్నప్పుడు కిరాయివారు కట్టవలసిన అవసరం ఏమిటి? ఇపుడు నాదగ్గర యిష్యూ అయిన నోటీసులు ఉన్నాయి. ఎవరు అయితే ముందుగా యీ మీటరు కనెక్షన్స్ యిచ్చారోవారే యీ మీటర్లు పెట్టినావికి అయ్యే డబ్బు ఏది అయితే ఉంటుందో దానిని మునిసిపాలిటీ వారే పెట్టి మీటర్లు కొన్ని తరువాత నెలకు యింత చొప్పున వసూలు చేసుకుంటే మంచిది. ఇపుడు మునిసిపాలిటీవారు తీసుకున్న నిర్ణయం మంచిదే. ఎందుకంటే నీటిని

స్వాధీనం కాకుండా చేయడానికి యీ మీటర్లు ఉపయోగపడతాయి. కిరాయి ఇళ్లు అయితే ఇంటి యజమానులు మీటరు కట్టాలి. ఏదివరకు మంత్రిగారు 30 రూపాయలు దాకా మీటరు రెంటు పెంచలేదని జవాబు ఇచ్చారు. కాని ఇచ్చిన స్టేట్‌మెంటులోని 12 రూపాయలనుంచి 30 రూపాయలు వసూలు చేస్తున్నట్లు ఉంది.

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి :— మునిసిపల్ కార్పొరేషన్ దగ్గర డెవలప్‌మెంటల్ ప్రోగ్రామ్ తీసుకోడానికి డబ్బులేదు. కార్పొరేషన్ వారు గాని, పబ్లిక్ హెల్త్ వారు గాని మీటర్లు సప్లయి చేయడం వీలుకాదు. 12 రూపాయలనుంచి 30 రూపాయలు దాకా వేసేది అప్పు చేస్తారా అని వారు అడిగినారు. మా శక్తినిబట్టి ఉండేటి వారు మీటర్స్ తీసుకుంటారు. అది చేయడానికి వీలుకాదు. 10-30 a.m.

Hon'ble Member, Mr. Omkar knows under what pressure the Water Works Department is working-

మంజీరా స్కీమ్ చేసినా కూడ సమ్మర్‌లో నీళ్ళకు ఎంతో కష్టం ఉంటుంది.

I am reminder of an old nursery line-"Jack and Jill went up the hill to get a pail of water". Even in those olden days, getting water was so difficult. They had to go up the hill for a pail of water.

రు. 12 నుంచి 30 దాకా చేసినది తగ్గించడానికి వీలుకాదు.

I don't want to misguide the House.

I would like to say that on account of maintenance of Manjira water supply, interest, depreciation, etc. the amount is running into near about Rs. 7 crores.

మళ్ళీ ఎలక్ట్రిక్ టారిఫ్ పెరిగింది అంటున్నారు.

I would like Mr. Omkar to cooparate. We have also the same sympathy for the consumer.

వాటర్ టాక్స్ కాకుండా బెంగుళూరులో గాని, మద్రాసులోగాని ప్రాపర్టీటాక్స్, వాటర్ టాక్స్ కంపోనెంట్ పెట్టి వసూలు చేస్తారు. అది మనదగ్గర లేదు. మన దగ్గర వాటర్ టాక్స్ మాత్రమే వసూలు చేస్తున్నాము.

This is most reasonable and they bear with me. We are not prepared to make it less

శ్రీ ఎమ్. ఓంకార్ :— నేను చెప్పిన నాలుగు పాయింట్స్‌ను రెండు బేసిక్ క్వశ్చన్స్‌గా విభజించవచ్చు. మొదటిది, పెంచిన రేట్స్ తగ్గిస్తారా ? తగ్గించడానికి వీలు లేదు అని చెప్తున్నారు. దానిని రెండవసారి కూడ పునరాలోచన చేయండి. రెండవది, మీటర్ సిస్టమ్. మీటర్స్ లేవు. నా అంచనా ప్రకారం దాదాపు లక్ష కన్స్యూమర్స్‌కు మీటర్ కనెక్షన్స్ లేవు. మా డిపార్టుమెంట్ దగ్గర డబ్బు లేదు కాబట్టి మేము పెట్టలేము అంటే ఈ లక్షమంది ఎక్కడికి పోయి తెచ్చుకుంటారు ? దానికి ఏమైనా అథరైజ్‌డ్ కంపెనీలు ఉన్నాయా ? అప్పు ఏమైనా ఏర్పాటు చేయగలుగుతారా? ఇంటిలో ఉన్న కిరాయిదారు పెట్టుకోవలెనా, ఇంటి యజమాని పెట్టుకోవలెనా ? ఇంటి యజమాని అన్నప్పుడు, గవర్నమెంట్, ప్రైవేటు యిద్దరు యజమానులు వస్తున్నారు ప్రైవేట్ ఓనర్స్ దగ్గర ప్రైవేట్ వారు పెట్టుకోవలసిందే. గవర్నమెంట్ క్వార్టర్స్ అయితే గవర్నమెంట్ పెట్టవలసిందే. ఏదైనా డిపార్ట్‌మెంట్ క్రింద ఉన్నట్లయితే డిపార్టుమెంట్ వారు పెట్టుకోవాలి. కాని అందులో ఉన్నటువంటి టెనెంట్ మాత్రం పెట్టుకోడానికి వీలు లేదు గదా ? ఈ ఏర్పాట్లు అయ్యేదాకా పెంచిన 30 రూపాయలు వసూలు చేయకుండా, ఆ మినిమమ్ వసూలు చేయకుండా ఆ మినిమమ్ వసూలు చేయండి. దానికి టైమ్ గడువు పెట్టండి. డిపార్ట్‌మెంట్ మీటర్స్ పెట్టి నెలకు యింత అని వసూలు చేయండి. ఉచితంగా దానం యివ్వమని అనడం లేదు. ఆ ఏర్పాట్లు చేయండి.

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి :— గవర్నమెంట్ క్వార్టర్స్ అయితే Certainly we will provide — but in respect of other cases అది నేను ఒప్పుకోను. కనెక్టెడ్‌వి 1,02,555 అన్ కనెక్టెడ్‌వి 2,900 ఉన్నాయి. We will get the other question examined in detail. But the proposition that until then Rs. 30 must not be collected cannot be accepted. అది ఒప్పుకోడానికి వీలు లేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— సిటీలో 10 లక్షల జనాభాకు సంబంధించినది. రిపేర్‌కు పోయినా గాని 30 రూపాయలు వసూలు చేస్తున్నారు. అది ఆలోచించాలి నీరు దొరకదు అని మంత్రిగారు రెండు మూడుసార్లు చెప్పారు. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి మంజీరా వచ్చినాక కూడ సిటిలో నీరు దొరకదు అంటే - గవర్నమెంటే నీరు దుబారా ఖర్చు చేస్తున్నారు. హైదరాబాద్‌లో ఏ స్ట్రీట్‌లో నైనా పోండి. కాల. వలు వృధాగా మంచినీళ్లు పోతున్నాయి. దానిని కంట్రోల్ చేయలేని మునిసిపల్ అధికారులు, మంత్రిగారు ప్రజలను దండించడం అంటే- 12 రూపాయలు 30 రూపాయలంటూ ఒకసారి నిర్ణయం తీసుకోవడం మంచిగా ఉండదు. 12 రూపాయలకు రెండు మూడు రూపాయలు యాడ్ చేసి 15, 16 రూపాయలు చేయాలి గాని ఒకేసారి 30

సహాయలు నిర్ణయం చేయడం మంచిది కాదు. మరల రివైజ్ చేయాలి. నీరు వృధాగా పోయే బాధ్యత ప్రభుత్వానిదే. గవర్నరుగారి యింటిలో మంత్రుల యింటిలో ఎలువ అయిన నీరు వృధా చేస్తున్నారు. ప్రజలకు త్రాగడానికి నీరు లేదు. బజారులో, గవర్నరుగారి యింటిలో, మంత్రుల యింటిలో విపరీతంగా దుబారా చేస్తున్నారు. మొదలు వారిని ఫైన్ చేయాలి.

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి :— జనార్ధనరెడ్డిగారు అన్ని లేన్స్‌లో వరదలై పారుతున్నాయి అంటున్నారు. అంత నీరు లేన్స్‌లో వరదలై పారుతూ ఉంటే We will certainly rectfy. But it is not true to say that there are so many lanes.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— ఇప్పుడు నేను తీసుకుపోయి చూపుతాను. మీరు కూడ రండి.

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి :— అక్కడక్కడ పోతున్నమాట నిజం I have seen. It is a lapse on the part of the Government. We wil certainly rectify.
చేతగాని మంత్రి ఏమి చేస్తారు, ఈ డిపార్టుమెంట్ ఏమి చేస్తారు అంటే చేతనైన జనార్ధన రెడ్డిగారి ప్రభుత్వం వచ్చే దాకా అగుతాము.
Meanwhile we will certainly rectify.

శ్రీ ఎస్. జై పాల్‌రెడ్డి :— ఏ జనార్ధనరెడ్డి ?

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి :— పి. జనార్ధనరెడ్డి. మంత్రుల యిండ్లలో వృధా చేస్తున్నారని యాలిగేషన్ చేశారు. మంత్రులు రోజూ నాకు టెలిఫోన్ చేస్తూ ఉంటారు. నీళ్లు లేవు, స్నానం లేదు అని. నేను అయితే కంటోన్మెంట్‌లో ఉంటాను. బావి నీళ్లు చేదుకొని స్నానం చేస్తున్నాను.

Mr. Janardan Reddy can also come and inspect. There is no use of making vague allegations. Certainly there are some places where leakage is taking place. We will certainly rectify.

అంతవాకా ఆపమంటే ఆపడానికి వీలు లేదు.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :— మంత్రిగారు సిటీలో మంచినీళ్లు యింప్రూవ్ చేసే దానికొరకు ప్రయత్నం చేస్తున్నారు. ఆమె చురుకుగా పని చేస్తున్నది. మేము

అభినందిస్తున్నాము. కాని ఈ సందర్భంలో మంచినీళ్ళ రేట్స్ ఇంత విపరీతంగా పెంచడం అన్యాయం. 12 రూపాయల నుంచి 30 రూపాయలు చేయడం అన్యాయం. ఈ రేట్స్ పెంచడం వల్ల ఎవరైతే ఎక్కువ నీరు ఉపయోగిస్తారో వారికి లాభం వున్నది. రెండు కుండలు, మూడు కుండలు నీరు పట్టుకునే వారికి చాల నష్టం అవు తున్నది. వీకర్ సెక్షన్స్ యొక్క ప్రభుత్వం మైనారిటీస్ యొక్క ప్రభుత్వం అని చెప్పుకునే ప్రభుత్వం వారి మీద ఇంత బరువు వేయడం న్యాయం కాదు. వెంటనే ఈ రేట్స్ రివైజ్ చేసి తక్కువ ఆదాయం ఉండే వారికి, తక్కువ నీరు వాడుకొనే వారికి తక్కువ చేయాలి. మీటర్స్ ఎవరైతే పెట్టుకోలేదో వారి మీద ప్రెషర్ చేస్తు న్నారు. ఓంకార్ గారు చెప్పినట్లు లక్ష మీటర్స్ రావడం సాధ్యం కాదు. ఫ్యాక్టరీస్‌లో ఉత్పత్తి లేదు. కాబట్టి ఈ మీటర్స్ లేని వారిపైన ఒత్తిడి చేయకూడదని మనవి చేస్తున్నాను.

శ్రీమతి ఎం. స్వరాజ్యం :— మీటర్లు లేని వారికి ఛార్జి పెంచారు. మీటర్లు పెట్టుకోలేని వారెవ్వరనేది మంత్రిగారు ఆలోచించవలసి ఉంటుంది. క్రింది వర్గాల వారో కిరాయికి ఉన్న వారో అయి ఉంటారు. వారి విషయంలో మీటర్లు ఎవరు పెట్టాలో తెలియదు. మూల సమస్యను పరిష్కరించి పన్ను వేస్తే ప్రజలు ఏదో విధంగా ఎడ్జస్ట్ అవుతారు. మీటర్లు పెట్టడానికి ఏర్పాట్లు చేయాలి. అది చేయకుండా రు. 12 ల నుంచి రు. 30 ల వరకు పెంచారు. రు. 12 లకు రు. 30 లకు తేడా మంత్రిగారికి తెలియకపోవచ్చు. మామూలు స్త్రీలకు తెలుసు. నెలకు రు. 30 లు జీతం సంపాదించే కుటుంబాలు చాలా ఉన్నాయి. మీరు చేసిన చట్టాన్ని మీరు మార్చుకోలేరు. మీటర్లు మీరు సప్లయి చేయలేకపోతే మినిమం కంటె వసూలు చేయడానికి వీలు లేదు. అందువల్ల మీటర్లు ఇచ్చే బాధ్యత తీసుకోవాలి. మేము క్వార్టర్సులో ఉన్నాం, మీటర్లు ఎవరు పెట్టాలి? మీటర్లు పెట్టి వసూలు చేయండి.

శ్రీ కొరటాల సత్యనారాయణ (రేపల్లె) :— అధ్యక్షా, మీటర్లు పెట్టుకోలేని వారు పేదవారై ఉంటారు. ఈ రోజునే వారు మీటర్లు పెట్టుకోవాలన్నా వారికి ఆర్థిక భారం అవుతుంది. మీటర్లు కూడా దొరికే పరిస్థితి లేదు. ప్రభుత్వమే బాధ్యత తీసుకుని కంపల్సరీగా మీటర్లు పెట్టి అందుకయే ఖర్చు ఐదారు వాయిదాలలో తీర్చుకునే ఏర్పాటు చేయాలి. అంతవరకు మినిమం మాత్రమే తీసుకోవాలి. మీటర్లు పెట్టు కోడానికి ఎల్‌ఐసి వంటి సంస్థల నుంచి వారు అప్పు తీసుకుని చేయవచ్చు. ఒకేసారి రు. 12 ల నుంచి రు. 30 లు చేయడం అన్యాయం. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటువారు కెపాసిటర్లు పెట్టుకోవాలన్నప్పుడు ఈ సమస్య వచ్చింది. మేము చెప్పిన తరువాత

ప్రభుత్వం తిరిగి ఆలోచించి కేటాయిస్తే పెట్టే బాధ్యత తీసుకోవడానికి అంగీకరించింది. మీటర్లు కూడా వారే పెడుతున్నారు. ఇక్కడ కూడా ప్రభుత్వమే బాధ్యత తీసుకుని వ్యవహరిస్తే బాగుంటుంది. Government is installing the meters and charging from the consumer. Like that the Municipal Department can also instal the meters and collect from the consumer.

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి :— Smt. Swarajyam referred to the plight of the poor people. I know their difficulty.
ఆమెకు తెలియకపోవచ్చును. రు. 12 లకు రు. 30 లకు ఉన్నా లేదా నాకు బాగా తెలుసు. వారు పోయేదాని కంటె ఎక్కువగా నేను స్లమ్సులోనికి పోతాను. అండర్ ఎస్టిమేట్ చేయకండి, నాకు బాగా తెలుసు. కుండలు మోసుకుపోయేటందు ఒల వెంట్రుకలు పోయిన సంగతి కూడా నాకు తెలుసు. The scheme does not affect the poor people.

పేదవారు దీనివల్ల ఎఫెక్ట్ కారని చెబుతున్నాను. స్లమ్సులో ఉంటూ నిజంగా పేదవారుగా ఉండి నెలకు రు. 30-40ల కూలి సంపాదించుకునే వారు పబ్లిక్ టాప్సులో ఫ్రీ సప్లయి పొందుతున్నారు. మెనంట్సు విషయం ఎగ్జామిన్ చేస్తాం. అయితే ఆపుచేయడానికి వీలు కాదు.

The must bear with me. It is a necessity; we have to do a lot of expansion with plans for various localities. There are so many mushroom growths coming up. We have to do quite a lot. I would like the hon. Members to cooperate with us.

శ్రీ ఎం. ఓంకార్ :— కోఆపరేషను ఇస్తాం. ప్రస్తుతం ఆపుచేయడానికి చూడండి. మీటర్లు మార్కెట్టులో దొరకడం లేదు. మీటర్లు ఏర్పాటు చేయకుండా అంతవరకు రు. 30 లు తీసుకుంటే ఎట్లా ? మర్యాదగా చెబితే వినరు, అల్లరిచేస్తే వింటారా ? ఓపిగ్గా మేము మెత్తగా చెబుతుంటే వినకపోతే ఏమి చేయాలి ? రీజనబుల్‌గా అడుగుతున్నాం. మీటర్లు మార్కెట్టులో దొరికే వరకైనా రు. 30 లు పెంచే పద్ధతి ఆపండి. మినిమం వసూలు చేయండి అంటున్నాము.

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి :— చివరి మూడు నెలల్లో ఎంత వాటర్ కన్స్యూమ్ చేసారో చూసి దానినిబట్టి ఎసెస్ చేస్తారు. వాడినా వాడక పోయినా వేయడం ఉండదు. The question will be examined.

శ్రీ ఎం. ఓంకార్ :— రు. 30 ల గురించి ఎగ్జామిన్ చేయిస్తారా ?

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి :— మూడు నెలల ప్రీవియస్ కన్‌సంప్షన్ తీసుకుని చేస్తారు. ఖర్చు అనా కాకున్నా చేయరు.

శ్రీ ఎం. ఓంకార్ :— మంత్రి గారు కన్‌ఫ్యూజ్ చేస్తున్నారు. ఇదివరకు మీటరు ఉందే వాటికి మూడు నెలల యావరేజి తీయడానికి వీలుంటుంది. మీటరు లేని చోట యావరేజి ఎట్లా తీస్తారు ? రెంటిని కలగాపులగం చేయకండి. మీటర్లు చెడిపోతే బాగు చేయించండి. ఇన్‌ఫీరియర్ క్వాలిటీ మీటర్లను ఏమి చేస్తారు ? మీటర్లు దొరికే ఏర్పాటు చేయించండి. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వారు వారే మీటర్లు పెడుతున్నారు. ఇంటి యజమానులను పెట్టుకోవాలని అనడం లేదు. మీరూ అదే పని చేయండి.

**Smt. B. Sarojini pulla Reddy :** The Department will try to fix up the meters soon.

శ్రీ ఎం. ఓంకార్ :— అంతవరకు పీనల్ ఛార్జి వసూలు చేయకుండా హామీ ఇవ్వండి.

## STATEMENT BY THE MINISTER FOR TRANSPORT Re : STRIKE BY THE WORKERS OF A.P.S. R T.C.

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి :— అధ్యక్షా, నిన్న ఉదయం సభ వారి ముందు ఆర్టీసి సమ్మె గురించి ఒక స్టేటుమెంటు చేసాను. తిరిగి కొన్ని క్లారిఫికేషన్లు నేషనల్ మజ్‌దూర్ యూనియన్ వారికి మిగతా సంఘాల వారికి చేయవలసిన సందర్భం ఉంది కనుక వారితో చర్చ జరిగిన తరువాత తిరిగి సభ వారికి నివేదిస్తానని మనవి చేసాను. తమరు నాకు ఈ అనుమతి ఇచ్చినందుకు ధన్యవాదాలు. నిన్న ఉదయం నేను స్టేటుమెంటు ఇచ్చిన తరువాత కౌన్సిలులోని మా ఛాంబరులో నేషనల్ మజ్‌దూర్ యూనియన్ వారిని మిగతా వారిని రమ్మని కోరాం. మజ్‌దూర్ యూనియన్ వారు అడిగిన వాటిపై కొన్ని క్లారిఫికేషన్లు ఇచ్చిన తరువాత మిగతా సంఘాల ప్రతినిధులను ప్రతిపక్ష నాయకులలో ఒకరైన మహేంద్ర గారిని తదితరులను పిలిచి వారికి ఏమి చెప్పింది వివరంగా చెప్పడం జరిగింది. ఉదయం పదిన్నర గంటల నుంచి సాయంత్రం ఐదు గంటలవరకు చర్చలు జరిగిన తరువాత నేషనల్ మజ్‌దూర్ యూనియన్ వారు— మెజార్టీ యూనియన్ కనుక వారిని రికగ్నైజ్ చేసామని తమకు తెలుసు— వారు సమ్మె విరమించుకుంటున్నామని చెప్పారు. మధ్యాహ్నం ఏ సూచనలైతే చేసామో వాటిని మిగతా యూనియన్ల వారికి చెప్పినప్పుడు వారు సాయంత్రం ఐదు, ఐదున్నర గంటలకు వచ్చి వారి అభిప్రాయం మేము చేసిన సూచనలకు

సంబంధించి చెబుతామని అన్నారు. తరువాత సాయంత్రం ఆరున్నర ఏడు గంట లకు వివిధ సంఘాల వారు వచ్చి మేము ఇచ్చిన సూచనలు వారికి అంగీకారంగా లేవని ఇంకా వారు సంతృప్తి పడలేదు కనుక మా విజ్ఞప్తి ప్రకారంగా సమ్మె విర మించే స్థితి లేదని దురదృష్టవశాత్తు చెప్పడం జరిగింది. దాని పర్యవసానంగా గుర్తించబడిన సంఘంగా ఉన్న నేషనల్ మజ్దూర్ యూనియన్ వారు సమ్మె విర మించుకున్నారు. మిగతా వారు ఇంకా దురదృష్టవశాత్తు సమ్మె కొనసాగిస్తున్నా రని మనవి చేస్తున్నాను.

Sri M. Venkaiah Naidu : You have not taken them to confidence.

Sri B. Venkatram Reddy : I have taken them into my confidence more than needed.

Sri M. Venkaiah Naidu : You have first dealt with one Union.

Sri B. Venkatram Reddy : The clarifications were sought from the Union and the Union gave the clarifications. Again, I told the other Unions about what we have clarified.

Sri S. Jaipal Reddy : With whom you consulted ?

Sri B. Venkatram Reddy : With National Mazdoor Union and other Unions. I have already stated. Perhaps my Hon. Friend was not available yesterday.

(Many members rose up)

Sri B. Venkatram Reddy ; I have not completed my statement. My friends are impatient.

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ :— అధ్యక్షులవారు పెర్మిషన్ యివ్వ కుండా వారు లేవడం ధర్మమా ? దానికి సంబంధించిన వివరణతో మంత్రిగారు స్టేటుమెంటు యిస్తున్నారు. అదయిన తరువాత ఏదైనా అడగడం న్యాయము.

శ్రీ పూల సుబ్బయ్య :— విభజించి, పాలిస్తున్నారనే సూత్రాన్ని విన్నవే చెప్పాము. ఈ సమస్యను పరిష్కారం చేయాలన్నా ఈ విధంగా చేశారా ? అందు వల్లనే పరిష్కారం చేయలేకపోయారు.

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి :— గౌరవ సభ్యులు పూల సుబ్బయ్యగారు ప్రీకన్‌సీవ్డ్ నోషనుతో వుంటే నా దురదృష్టము. వారి మనస్సులోని ఆ తెర పోయే వరకు వారిని కన్విన్స్ చేయలేను.

శ్రీ గౌతు లచ్చన్న (సోంపేట) :— ప్రీకన్‌సీవ్డ్ నోషన్ వుంటే దుర దృష్టము. కన్‌సీవ్డ్ నోషను వుంటే అదృష్టము.

శ్రీ పూల సుబ్బయ్య :— నాకు ప్రీకన్‌సీవ్డ్ నోషన్ ఏమీ లేదు.

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి :— ఇందాక రెయిజ్ చేసిన విషయాన్ని క్లియర్ చేయడానికి మరల చెబుతున్నాను. మొన్న గుర్తింపబడిన సంఘము అయిన నేషనల్ మజ్దూర్ యూనియన్‌తో మాట్లాడిన సంగతులన్ని కూడ మిగతా రిజిష్టర్డ్ యూనియన్ వారిని కూడ రాత్రి 12 గంటలప్పుడు పిలిపించి గౌరవసభ్యులు ఎం.ఎల్.సి మహేంద్రగారిని పిలిపించి, మిగతావారు ఎంతమంది అయితే దొరికితే వారందరిని పిలిపించి అన్ని విషయాలను చెప్పడం జరిగింది. ఆ తరువాత వారు మరల రేపు ఉదయము వచ్చి ఏ విషయం చెబుతామని చెప్పారని చెప్పాను. తరువాత నేషనల్ మజ్దూర్ యూనియన్ వారు ఏవైతే విషయాలను చర్చించామో వాటిమీద మాకు సందేహాలున్నాయి. క్లారిఫికేషన్స్ కావాలని కోరారని చెప్పి వున్నాను. ఈ స్టేటుమెంటు ఇచ్చిన తరువాత క్లారిఫికేషన్స్ ఇవ్వబోతున్నామని మనవి చేశాను. అందువల్ల వారినిపిలిపించి మీకు ఏ యాస్పెక్ట్స్‌లో క్లారిఫికేషన్స్ కావాలని అడగడంజరిగింది. వారు దేనిని అడిగారో దాని విషయం క్లారిఫికేషన్ ఇచ్చిన తరువాత వారికి ఏవైతే క్లారిఫికేషన్ చేశామో అది మిగతా సంఘాలకు తెలియచేయడం మా ధర్మమనే ఉద్దేశ్యముతో వారిని పిలిపించి ఈ క్లారిఫికేషన్స్‌ని వారు అడిగారు, మీకు మొన్న రాత్రి 12 గంటలకు చెప్పిన తరువాత క్లారిఫికేషన్ ఇది మేము ఇచ్చినది అని చెప్పడం ధర్మమని వారిని పిలిపించి అన్ని విషయాలు చెప్పి మీరు రాత్రి చర్చ చేసిన తరువాత తిరిగి ఏ సంగతి చెబుతారు అన్నారు, మీ నిర్ణయం చెబుతారా అని అడగడం జరిగింది. దానిమీదట మరల మాకు 6 గంటల వరకు టైము కావాలని వెళ్ళిన తరువాత మీరు ఇచ్చిన క్లారిఫికేషన్‌తో తృప్తి పడ్డాము కాబట్టి మేము సమ్మె విరమించుకొని పనిలో చేరడానికి సిద్ధముగా వున్నామని నేషనల్ మజ్దూర్ యూనియన్స్ చెప్పడం జరిగింది. వారు చెప్పిన తరువాత తిరిగి మిగతా యూనియన్స్‌కి ఇట్లా వారు అన్నారు. మీరు కూడ త్వరగా నిర్ణయము తీసుకొంటే బాగుంటుంది అంటే అన్నీ చర్చించి తరువాత వస్తామని చెప్పారు. చెప్పిన తరువాత మరల వారికి కావలసిన క్లారిఫికేషన్స్ కొన్ని వుంటే ఆ అంశాలను సంబంధించిన వివరణలను ఇచ్చిన తరువాత దురదృష్టవశాత్తు మేము సంతృప్తి పడలేదు కాబట్టి సమ్మె

కొనసాగిస్తాము, నేషనల్ మజ్దూర్ యూనియన్ విరమించినా మేము కొనసాగించ వలసివుంటుందని చెప్పారు. ఇందులో విభజించి పాలించడమనే మాట ఏ మాత్రమూ లేదు. ఏ అంశాలు అయితే నేషనల్ మజ్దూర్ యూనియన్‌వారికి చెప్పామో ఆ అంశాల కాపీలో వహా వారియుందు పెట్టాము. అట్లా కాక వారికి వేరుగా వారందరికీ ఒకే సారి ఒకచోట కూర్చొనే అవకాశం కలిగే దానందేది. కలుగలేదు. అంతకు ముందు చర్చలు ప్రారంభమైన విషయం వారికి తెలుసు. నేను మధ్యలో బ్రేక్ చేయకుండా కంటిన్యూ చేయనిచ్చి మరొక అభిప్రాయం లేకుండా చేయడానికి వారికి ఏదైతే చెప్పామో అదే వ్రాత పూర్వకముగా యిచ్చామని మనవి చేస్తున్నాను. ఇందులో ఏ రకమైన అబద్ధము చెప్పడమనేది లేదు. విభజించి పాలించాలనే ఉద్దేశ్యము లేదని పూల సుబ్బయ్యగారికి మనవి చేస్తున్నాను. నేషనల్ మజ్దూర్ యూనియన్‌కి ఏ అంశాలపైన ఒప్పుకోవడం జరిగింది వివరాలు నివేదిస్తాను. 1-1-80 తేదీన ఒక ఒప్పందం ప్రకారంగా పే రివిజన్ చేయాలని అనుకొన్నారు. ఇప్పటి వరకు అది జరగలేదు. పే రివిజన్, అలవెన్సుల విషయంలో వారు కొన్ని డిమాండ్స్ పెట్టడం జరిగింది పే రివిజన్ అలవెన్స్ విషయంలో ఎంతవరకు చేయ గలుగుతామనేది అంచనా వేసుకొని చెప్పడం జరిగింది. వాటిని మనస్సులో పెట్టుకొని ఎంతమంది అయితే రోల్సులో వున్నారో వారికి 1-1-80 నుంచి 31-12-80 వరకు పే రివిజన్, వెయిటేజి, ఇతర అలవెన్సుల క్రింద 8.6 కోట్లు యివ్వడం జరిగింది. ఈ పే స్కేల్సుకి సంబంధించి మేనేజిమెంటు యూనియన్ మ్యూచ్యువల్ కన్సల్టేషన్‌తో నిర్ణయం చేసుకోవాలనే మాట నిర్ణయం చేయడం జరిగింది. పే రివిజను, పే స్ట్రక్చర్‌ని రివైజ్ చేసేటప్పుడు ప్రొడక్టివిటీని మనస్సులో పెట్టుకోవాలి. వారి ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషన్స్‌ని మనస్సులో పెట్టుకోవాలి. వారు చేసే జాబ్‌లోని స్కిల్‌ని మనస్సులో పెట్టుకోవాలని నిర్ణయం చేయడం జరిగింది. డి.ఏ పేమెంటుకు న్యూ ఫార్ములా కావాలని అడిగారు. ఇప్పటివరకు గవర్నమెంటు రేట్ల ప్రకారం డి.ఏ యివ్వడం జరుగుతున్నది. న్యూ ఫార్ములాను నిర్ణయం చేయడానికి ఒక కమిటీకి రిఫర్ చేయాలని అనుకోవడం జరిగింది. న్యూ ఫార్ములా ఏది అనేది నిర్ణయము అయ్యేవరకు గవర్నమెంటు రేట్ల ప్రకారం డి.ఏ. యిస్తూ వచ్చినా ఒక వేళ గవర్నమెంటు రేట్ల ప్రకారం కావాలంటే కంటిన్యూ చేయవచ్చు. లెవెల్స్ ఆఫ్ పేస్కేలు. పేస్కేలు ఫిక్సేషన్‌లో ఏమైనా అన్యాయం జరిగిందనుకొంటే మేనేజమెంటు యూనియన్ మ్యూచువల్ కన్సల్టేషన్‌తో పరిష్కారము చేసుకోవచ్చు. ఒక వేళ అన్యాయం జరిగిందనుకొంటే ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ ఆక్టు క్రింద కన్సిలియేషన్ రిఫర్ చేసుకోవచ్చు. తుది నిర్ణయము అయ్యేవరకు స్టేటస్‌కో మెయింటెయిన్ కావాలని నిర్ణయం చేయడం జరిగింది.

అట్లాగే కాజువల్ వర్కుమెన్ 240 రోజులు ఎవరైతే సర్వీస్ పుటప్ చేస్తారో
11-00a.m. వారిని రెగ్యులర్ పేస్కేల్సులలో ఎబ్జార్బ్ చేసుకునేట్లు ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయం చేసుకోవడం జరిగింది. ఎవరైనా ఇల్లిగల్‌గా రిట్రెంచి అయిన వారు కాజువల్ వర్కర్సులో ఉన్నట్లయితే వారి కేసులు అన్ని లేబర్ కమీషనర్‌కి రిఫరు చేయాలని వారికి రాబోయే ఖాళీలలో ప్రిఫరెన్షియల్ ట్రీట్‌మెంటు ఇవ్వాలని నిర్ణయం చేయడం జరిగింది. అట్లాగే ఒకే పనిచేస్తూ 10, 15 సంవత్సరాలు స్టాగ్‌నేటు అయిన వారు ఉన్నట్లయితే వారిలో ప్రమోషనల్ ఎవిన్యూస్ కలిగిన వారు కొంతమంది లేనటువంటి వారు కొంతమంది ఉంటారు కాబట్టి వారందరికి న్యాయం జరిగేటటువంటి పద్ధతిలో ఉండడంకోసం ఏమిచేస్తే మంచిది అనే విషయాన్ని నిర్ణయం చేసే దానికి ఒక కమిటీని వేయాలని ఆ స్టాగ్‌నేషన్ ఏర్పడు చేయడానికి ఏమిచేస్తే మంచిదో వారు వెంటనే ఒక రిపోర్టు ఇచ్చే అవకాశం కలగజేయాలని ఎడిషనల్ కమిషనర్, లేబరు కూడా ఆ కమిటీలో ఉండే అవకాశం కలగజేయాలని నిర్ణయం చేయడం జరిగింది. అట్లాగే నైట్‌వెహికిల్ డ్రయివర్సుకి1-3-1982నుంచి స్పెషల్‌ఎలవెన్సు నెలకు వంద రూపాయల చొప్పున మొత్తం 12 గంటలలో 8 గంటల తరువాత పని చేసిన దానికి వారికి ఇవ్వాలని నిర్ణయం చేయడం జరిగింది. సర్వీస్ మేటర్సు ఫైనాన్షియల్ కమిట్‌మెంట్సు లేకుండా ఉండేవి అవి కార్మిక సంఘము మేనేజిమెంటు మ్యూచ్యువల్ డిస్కషన్సులో సెటిల్ చేసుకోవాలని తరువాత ఇప్పుడు ఇచ్చినటువంటి ఇంటెరిమ్ రిలీఫ్ ఇప్పుడు ఇస్తున్నటువంటి రిలీఫ్‌లో డిడక్టు చేసుకోవాలనీ ఇప్పుడు కొత్త స్కేలుస్సవల్ల ఎరియర్సు ఏవైతే వస్తాయో వాటిని అన్నిటిని కూడా అప్పుడు ఇచ్చిన తరువాత, దాని ఫిక్సేషన్ జరిగిన తరువాత మూడు నెలలలో సెటిల్ చేయాలని నిర్ణయం చేయడం జరిగింది. అట్లాగే 8.33 ఎక్స్‌గ్రేషియా పేమెంటు ఇంతకుముందు ఏదైతే ఇస్తూ వచ్చారో ఈ సెటిల్‌మెంటుతో నిమిత్తం లేకుండా ఉండేవాటిని, అది కొనసాగించాలని నిర్ణయం చేయడం జరిగింది. ఈ పై విషయాలతోటి దాదాపు 8.5 కోట్లు చొప్పున బేస్ ఇయర్ 1-1-1980 నుండి 31-12-80 వరకు 8.5 కోట్లు అట్లాగే 1-1-1981 నుండి 31-12-1981 వరకు తరువాత అప్పాయింటు అయిన వారికి 8.5 ప్లస్ ఎడిషనల్ సర్వీస్‌లో ఉండే వారికి ఆ తరువాతకూడా ఇచ్చే మొత్తం దాదాపు 20 కోట్ల పైననే ఉంటుంది. మిగతా రిలీఫ్ దానిలో తగ్గించుకోవాలి. ఈ విధంగా సెటిల్‌మెంటు కుదిరిందని మనవి చేస్తున్నాను. ఈ నిర్ణయాలను బట్టి నేషనల్ మజ్దూర్ యూనియన్‌వారు సమ్మె విరమించుకోవడం జరిగింది. వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. మరి మిగతా వారు కూడా సమ్మె విరమించుకోవాలని వారిని ప్రత్యేకంగా మేమందరము కోరడం జరిగింది. వారు సానుభూతితో ఆలోచించారు గాని ఎందుకో ఇంకా కొన్ని కారణాల వల్ల వారు విరమించుకోవడం

జరగలేము. ప్రజల శ్రేయస్సును మనస్సులో పెట్టుకుని ఆ సంఘాలవారు కూడా అర్థం చేసుకుని పనిలోనికి వస్తారని ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తారని నేను ఆశిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— మంత్రిగారు సుదీర్ఘమైన ప్రకటన చేశారు. ఈ కార్మికులు అన్ని సంఘాలవారు కలిసి జాయింటు ఏక్షన్ కౌన్సిలు ఏర్పాటు చేసుకుని వారి ఆధ్వర్యంలో పెద్ద పోరాటం సాగించారు. సమ్మె చేశారు. అంతకు ముందు నెగోషియేషన్సు చాల చేశారు. అటువంటప్పుడు, రికగ్నైజుడు యూనియన్‌తో చర్చించడం పొరబాటు అని కాదు నా అభిప్రాయం. జాయింటు ఏక్షను కౌన్సిలుతో కూడా అన్ని సంఘాలు బలమైన సంఘాలుగా ఉన్నప్పుడు వారితో కూడా చర్చించి నెగోషియేషన్సు చేయకపోవడంలో ప్రభుత్వం యొక్క అభిప్రాయం ఏమిటి ? రెండవది, ఈ వివరాలు చర్చించిన తరువాత ఈ చర్చలలో వేరే యూనియన్‌వారు మెజారిటీ యూనియన్ కాకుండా వేరే యూనియన్‌వారు ఏ కారణాలవల్ల, ఏ డిమాండ్సు పూర్తి కాలేదని మంత్రిగారు చెప్పారో ఆ వివరాలు కూడా మాకు చెప్పినట్లయితే అసలు పరిస్థితి కార్మికులయొక్క స్థితి మాకు పూర్తిగా అర్థమవుతుంది.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :— జాయింటు ఏక్షన్ కౌన్సిలులో నేషనల్ మజ్దూరు యూనియన్‌వారు సభ్యులు కారని, నేషనల్ మజ్దూరు యూనియన్‌వారు ఇచ్చిన కాలు సెపరేట్ కాల్ అని, జాయింటు ఏక్షన్ కౌన్సిలువారు మరొక కాల్ ఇచ్చారని అందువల్ల వారితో వీరితో కూడా చర్చ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— [illegible] మాదిరిగా అది మూసు లేనట్లుగా ఉంది వ్యవహారం. ఇప్పుడు వారు కుదుర్చుకున్న ఒప్పందాన్ని గురించి రెండు పేచీ అబ్జక్షన్సు ఉన్నాయి. మొదటిది ఏమిటంటే ఒక యూనియను పోటీ అది రికగ్నైజుడు యూనియన్ అయినంతమాత్రాన ఒక్కదానితోనే సెపరేటుగా మాట్లాడి ప్రత్యేకంగా ఒప్పందం చేసుకున ఆ తరువాత మరి మీరు ఏమంటారు చెప్పండి. మీ ఇష్టము ఒప్పుకుంటే ఒప్పుకోండి లేకపోతే లేదు అనే పెడసరి ధోరణిలో ఒక రకంగా అహంకార అధికార మదాంధతతోటి వ్యవహరించిన తీరు అది చాల ప్రమాదకరమైనది. కార్మిక వర్గంలో మీకు కావాలనిపెట్టే చిచ్చు తప్ప మరొకటి కాదు. ఈ కుదుర్చుకున్న పద్ధతి చాల తప్పు విన్న చెప్పినట్లుగా విభజించి పాలించు అన్నట్లు ఉంది. రాజేశ్వరరావు గారు అడిగినట్లు మిగిలిన యూనియనులు ఏ కారణాల చేత అంగీకరించలేదు ? మజదూరు యూనియన్‌వారు ఎందుకు అంగీ

కరించారు అనేది వారి తరఫున జవాబు చెప్పలేను గాని నిన్న మేము ఒక భయ సందేహాన్ని మీకు వెలిబుచ్చాను. మీరు ఏర్పాటు చేసిన కొత్త ఫార్ములా ప్రకారంగా 1976 నాటికి సర్వీస్‌లో ఉన్నవారు మీరు ఇచ్చిన ఈ స్కేల్సులో వారికి ఒక పైసా వచ్చేది ఉండదు సరికదా పైగా 22 రూపాయలనుంచి 32 రూపాయలవరకు వాళ్లే మీ డిపార్టుమెంటుకి వాపసు ఇవ్వవలసిన గతి పడుతుందనికూడా చెప్పాము. సరిగా ఇప్పుడు మీరు చేసిన పని అదే. తరువాత ఈ ఒప్పందం ఎంతకాలము దాకా అమలులో ఉంటుంది ? ఎంతకాలం దీనియొక్క ఆయుస్సు ?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :— నాలుగు సంవత్సరాలు.

శ్రీ ఎం. ఓంకార్ :— అటువంటప్పుడు రాజేశ్వరరావు గారు అడిగినట్లు మిగిలిన యూనియనుల వారు ఏ కారణాల చేత వారు అంగీకరించలేదు, అది కూడా చెప్పండి ? వాళ్ళ డిమాండ్సు కూడా చెప్పండి.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :— ఏ కారణాలచేత మిగతా యూనియనులు అంగీకరించలేదు అనే విషయం నాకన్న మీకే ఎక్కువ తెలుసు. వారు ఏమి అడిగారు అనే వివరాలు నేను చెబుతాను. వాంట్లో ఒకటి మేము కాంక్రీటు రివైజుడు పేస్కేల్సు క్వాంటమ్ ఆఫ్ ఫిక్సేషన్ బెన్‌ఫిట్సు సర్వీస్ వెయిటేజి కోరుతున్నాము అని అన్నారు. దానికి మేనేజిమెంటు వారు ఏమి చెప్పారు అంటే 8.5 కోట్లు బేసుగా పెట్టుకుని వారు వివరణ చెప్పేటప్పుడు 6 కోట్లు కన్నా మించి పేస్కేల్సు ఉంటుంది. మిగతావి ఎలవెన్సు క్రిందికి వస్తుంది ఇది ఏది ఎట్లా అనేటటువంటి విషయం ఇండివిడ్యువల్‌గా ఏ వర్కరుకి ఆ వర్కరు డిసైడు చేసుకోవాలి కాబట్టి అవి మ్యూచువల్ డిస్కషన్సులో చేసుకుందాము అని చెప్పినటువంటి మాట ఒకొక్క వర్కరుకి ఎంత ఈ 8.5 కోట్లలో అంటే 1-1-1980 నుండి 31-12-1980 వరకు వచ్చేదాంట్లో నిర్ణయం తీసుకోవలసి వస్తుంది అనే విషయానికి వారు ఒక ప్రోఫార్మా తయారు చేసుకుని అది నెగోషియబుల్‌గా డిస్కస్ చేసుకోవాలి అనే విషయం సెటిల్‌మెంటులో నిర్ణయం చేశారు కాబట్టి ఈ రివైజుడు పే స్కేల్సులో వచ్చే క్వాంటమ్ ఆఫ్ ఫిక్సేషన్ బెనిఫిట్ సర్వీస్ వెయిటేజి ఇవి రెండూ కూడా డిస్కషనులో ఫిట్ చేసుకోవచ్చు అని చెప్పాము.

కాబట్టి యీ రివైజ్డు స్కేల్స్‌లో క్వాంటం ఆఫ్ బెనిఫిట్ ఎంత యిచ్చామనే దానిపై డిస్కషనులో యిట్ కేన్ బి విదిన్ అనే 8.5 ఔటర్ లిమిట్ ఫస్ట్ యియరు, సెకండు యియరు 8.5 తరువాత మిగతా కార్మికులకు ఎంత రావాలనే ఎమౌంటు

దాదాపు 11 కోట్ల చిల్లర అవుతుంది. అంటే మూడవ సంవత్సరమునకు 31.12.82 కు దాదాపు 14 కోట్లకు పెరిగేటే ఎడిషనల్ వేజెస్ ఎంప్లాయి అయ్యేదాని కొరకు పస్ప్రపుట్ చేయాలి.

This can be fit in.

ఫిటిన్ చేసేప్పుడు ఏ ఏ కేటగిరీకి ఎంత జీతం అనేది నిర్ధారించుకోవచ్చు, అది స్ప్రెలౌట్ చేసుకోవచ్చునని వారికి ఎక్స్‌ప్లైన్ చేయడం జరిగింది. వారు ఒకటే మాట అడిగారు. అట్లా కాదు, మాకు ప్రతి వర్కరుకు కనీసం నెలకు వంద రూపాయలు పెరగాలి, మీరు ఏ స్కేలు యిస్తారో, ఏమి చేస్తారో మాకు అనవసరం, ప్రతి వర్కరుకు వంద రూపాయలు యిస్తారా లేదా అంటే 65 వేల మంది వర్కర్స్‌లో వుంటే 65 వేల మందికి వారు అడిగిన లెక్క ప్రకారము, యీ అగ్రిమెంట్ ప్రకారం నెలకు ఒక్కరికి వంద రూపాయలు అంటే సంవత్సరానికి 1200 రూపాయల చొప్పున ఆర్.టి.సి. యివ్వవలసి వస్తుంది గనుక అది సాధ్యం కాని పని అని మనవి చేయడం జరిగింది. ఈ బెనిఫిట్ 37 రూపాయలకు తగ్గకుండా రిలీఫ్ వుండేట్లు ప్రయత్నం చేస్తామని ప్రతివారికి చెప్పడం జరిగింది. కాని యింటీరియం రిలీఫ్ డిడక్ట్ చేయకూడదని వారు చెప్పారు. అట్లా యింటీరియం రిలీఫ్ డిడక్ట్ చేయకూడదని చెప్పడం న్యాయం కాదు అంటే అది డిడక్ట్ చేయకుండా వుండాలి, గతంలో 20, 25 రూపాయలు యిచ్చారు. అది మరిచిపోండి అని ఇప్పుడు కొత్తగా యివ్వండి అని చెప్పడం ఎతవరకు సబబో అర్థం చేసుకోవాలి. ఇందులో సబబు లేదని చెప్పడం జరిగింది. రెండవది, వారు ఆబ్జెక్ట్ చేసిందేమంటే

**Due regard should be given to productivity.**

అనే విషయంలో పే స్కేల్స్‌తో అది లింకప్ చేయకూడదని చెప్పారు. వారికి క్లారిఫై చేయడం జరిగింది. పే స్ట్రక్చరుతో లింకప్ చేయడం జరుగుతుంది, ఎలౌన్సుతో కలిపి వుంటుందని. అట్లాగే ప్రొడక్టివిటీ యింప్రూవ్ చేసుకోడానికి సంబంధించి - ప్రొడక్టివిటీ యింప్రూవ్‌మెంట్ అనేది మ్యానుఫ్యాక్చరింగ్ కన్సర్న్స్‌లో

In terms of the products, in terms of the produce.

లెక్క చేయవచ్చును గాని ఆర్. టి. సి. కార్పొరేషనులో వారు చేసే సర్వీసెస్‌కు సంబంధించిన విషయం. అందులో వుండే స్కిల్. ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషన్సు, వారు చేసే పనుల్లోవుండే హజార్డును మనస్సులో పెట్టుకొని ప్రొడక్టివిటీ యింప్రూవ్‌మెంట్ అనేదానికి కమన్సురేట్‌గా పే స్ట్రక్చరు వుండాలి.

It is not a question of pay scales alone.

అట్లా వుండడానికి లేదని వారు అన్నారు. సెటిల్‌మెంటు పైసలు చేసే దానిలో బొటర్‌లిమిట్

This is a matter of convenience.

తప్పకుండా చూస్తామని చెప్పడం జరిగింది. రెండు నెల్లలో పే స్ట్రక్చరు చూచుకుందామని జనరల్ మేనేజర్ చెప్పారు. అట్లాగే డి. ఎ. ఫార్ములా, ప్రమోషనల్ ఎవిన్యూస్, లెవలర్స్ ఆఫ్ సీనియారిటీ, యివి అన్ని డిస్కస్ చేసే దానికి కమిటీ ఎప్పుడు వేయాలని నిర్ణయం చేశారంటే తప్పకుండా రెండు మూడు నెలల్లో పూర్తి చేసే ఏర్పాటు చేస్తామని జనరల్ మేనేజరు చెప్పారు. టైమ్‌ల్యాగ్ లేకుండా చేస్తాము యాజ్ యిర్లియెస్ట్ యాజ్ పాజిబుల్, మీరు కోఆపరేట్ చేస్తే ఎంత త్వరగా వీలైతే త్వరగా నిర్ణయం చేస్తామని ఖచ్చితంగా చెప్పడం జరిగింది. ఇందులో చెప్పినటువంటివి గాకుండా ఏదైన ఎడిషనల్ ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ వుంటే యీ అగ్రిమెంటు పీరియడ్‌లో రేజ్ చేయకూడదనే మాట ఎందుకు చేర్చుతున్నారంటే ప్రతి ఎగ్రిమెంటులో వుండే షరతు. ఫైనాన్షియల్ కమిట్‌మెంటుకు సంబంధించి యిన్ని సంవత్సరాలకు యీ ఒప్పందం అన్నప్పుడు- ప్రత్యేకమైనటువంటి పరిస్థితులు ఏమైనా వస్తే తప్ప - ఎడిషనల్ ఫైనాన్సియల్ కమిట్‌మెంట్సు లేకుండా చూచుకోవాలి. పీస్ ఎన్స్యూర్ చేయడానికి అది వుంటుందని చెప్పడం జరిగింది. ఇన్ని వివరాలు చెప్పినా కూడా దురదృష్టం, మేము కన్విన్స్ కాలేదు, సమ్మెను విరమింజేయలేమని చెప్పి వెళ్లిపోయారు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— ఈ టాక్స్ బ్యాడ్ బిగినింగ్‌తో మొదలైనవి. మొదట్లోనే పొరపాటు చేయడం జరిగింది, కార్మికుల వుద్యమములో చీలికలు తీసుకురావడం ద్వారా వారిలో మీరు నమ్మకం పోగొట్టారు. రాష్ట్ర లేబరు మినిష్టరుగారు, మంత్రి కేశవరావు గారు మీ ప్రక్కన కూర్చుని సంభాషణలు జరిపారు. ఎన్.ఎం.యు.ను ఐ.ఎన్.టి.యు.సి.లో విలీనం చేయడానికి కార్మికుల్లో చీలికలు తీసుకరావడానికి మంత్రిగారి మీద వత్తిడి తెచ్చారు.

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి :— నా మీద ఎవరు వత్తిడి తీసుకురాలేదు. అందరు సహకరించారు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— ఐ ఎన్ టి యు సి, ఎన్నికల్లో గెలువలేరని యీబ్యాక్‌డోర్ మెథడ్స్ అవలంభించారు.

శ్రీ పొత్తిన చిన్న (విజయవాడ వెస్ట్) :— ఎన్ ఎం యు, ఐఎన్‌టియుసి లో కలుస్తుందని చెప్పడం శుద్ధ తప్పు, అసలు అసత్యమే, రేజ్ చేయడమే తప్పు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— వారు ఏవిధంగా అయితే సంబంధం లేని వ్యక్తులను వెంకటస్వామిగారిని, కేశవరావుగారిని ప్రక్కన కూర్చోబెట్టుకొని చర్చలు జరిపారో అదే విధంగా గుర్తింపు లేని యూనియన్‌వారిని కూడా మొదట్లోనే కాన్ఫిడెన్సులోకి తీసుకొని చర్చలు జరిపివుంటే యీ అపవాదులకు తావు వుండేది కాదు.

You have made a bad beginning.

అందుకని సమ్మె యిటూ అటూ కాని పరిస్థితిలో వుంది. అది కూడ మంచిది కాదు. మీరు రిలీఫ్ యిచ్చారు.

But still in majority of the places the buses are not plying.

మీరు యిప్పుడు ఏమి చేయబోతున్నారు.

How you want to settle it and difuse the crisis ?

వారిని యిప్పటికైనా యింకొకసారి పిలిచి కన్విన్స్ చేయడానికి వారి కోరికల్లో కొన్నింటినైనా అంగీకరించేదానికి చొరవ తీసుకుంటారా, రాజకీయాలకు తావు లేకుండా.

శ్రీ టి. వెంకట్రామ రెడ్డి :— వెంకయ్యనాయుడుగారు చెప్పిన దానిలో, ఎవరితోనైనా చర్చలు జరిపేటప్పుడు పెద్దమనుషులు ప్రక్కన కూర్చొని సలహాలు యిస్తే అందువల్ల నష్టం లేదు— విషయానికి భగ్నం గాకుండా, ఆశయానికి భగ్నం గాకుండా వున్నంతవరకు— పోతే లేబరు మినిష్టరు గారు— లేబరు ప్రాబ్లమ్స్ వున్నప్పుడు— వుండడములో తప్పు లేదని వెంకయ్యనాయుడు గారికి మనవి చేస్తున్నాను. మరొక విషయం. వారు ఐ.ఎన్.టి.యు.సి. లో చేరుతారా, ఎన్ఎంయు గానే వుంటారా, సెపరేట్‌గా వుంటారా అనేది నాకు సంబంధించిన విషయం కాదు. ఆ యూనియన్‌కు సంబంధించిన విషయం. ప్రభుత్వానికి ఏమి సంబంధం లేదు. చర్చ చేసే సందర్భములో ఏవైతే గుర్తించిన సంఘముతో చర్చించామో, ఏవైతే సెటిల్ చేయడానికి

These will be the broader outlines.

అని అనుకున్నామో, వారికి ఏవైతే టైపు చేసి ఇచ్చామో

These are the points for consideration. అని ఉన్నామో, వాటినే తు.చ. తప్పకుండా అదే కాపీని వారి చేతిలో పెట్టి చర్చించడం జరిగింది. అందువల్ల వారు ఏ స్పిరిట్‌తో కావాలన్నారో, ఒక రకంగా వారితో చర్చ ప్రాక్టికల్‌గా అదే విధంగా జరిగిందని మనవి చేస్తున్నాను. వారు నిన్న సాయంత్రం యిచ్చిన లెటరులో వున్న విషయాలు మనవి చేసి వున్నాను. దానిలో టర్మ్స్ ఆఫ్ సెటిల్‌మెంటులో ఒక క్వాంటం ఆఫ్ రిలీఫ్ వంద రూపాయలు యిచ్చే పరిస్థితి కావాలనే మాట తప్ప మిగతా దానిలో మౌలికమైనటువంటి భేదం లేదని మనవి చేస్తున్నాను. అందుకని యీ విషయాన్ని ప్రిస్టేజ్ యిస్యూగా తీసుకోకుండా మిగతా కార్మిక సంఘాలను దేశ శ్రేయస్సు దృష్ట్యా ప్రజల సౌకర్యం దృష్ట్యా ఒప్పించేదానికి గౌరవ సభ్యులు సహకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :— ఇంత చర్చ జరిగిన తరువాత కూడ జాయింటు కౌన్సిల్‌తో చర్చలు జరిపిన తరువాత కూడ మిగిలిపోయిన చిన్న సమస్య— సమ్మె కంటిన్యూ కావడం అనే పరిస్థితి కన్పిస్తున్నది— ముఖ్యంగా వారు అడిగింది, వంద రూపాయలు మాకు కావాలని అడిగారని వారు తెలియజేశారు.

ఇందులో ఉన్నటువంటి ఇంటెరియం రిలీఫ్ పోను తరువాత మిగిలింది ఇస్తామని ప్రభుత్వం అంగీకరించిందా ?

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి :— వారు ఇచ్చిన డిమాండ్స్‌లో వారు ఇచ్చినటువంటి సూచన లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. గోవిందరావు :— ఇప్పటికైనా ఆ 100 రూపాయలలో ఇంటెరియం రిలీఫ్ తీసివేసిన తరువాత మిగిలింది ఇస్తామని ప్రభుత్వం ఆఫర్ చేసిందా ? అరెస్టు అయిన వారిని విడిచి పెట్టారా ?

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి :— 100 రూపాయలతో ఇంటెరియం రిలీఫ్ పోను ఇవ్వడమనేది ఫైనాన్షియల్‌గా ఆర్‌టిసి ఉన్న పరిస్థితులలో సాధ్యమయ్యే పని కాదని మనవి చేస్తున్నాను. నష్టాలలో ఉన్నా కార్మికులమీద ఉన్న అభిమానంతో ఎంతవరకు ముందుకు సాగాలో అంతవరకు మించి ప్రభుత్వం సాగిందని, మంచిరోజులు వస్తే వారి శ్రేయస్సు కోసం మేనేజిమెంటు పాటుపడుతుందని మనవిచేస్తున్నాను. ఇచ్చిన దానితో వారు సమ్మె విరమించుకునేట్లు చేయాలని, ఈ విషయంలో గౌరవ

పక్షాలు ప్రత్యేకంగా సహకరించాలని మనవిచేస్తున్నాను. ఇప్పటికే అయినవాటి గురించి చెప్పారు.

There will not be any victimisation. because of their participation in the strike.

ఆ విషయంలో నేషనల్ మజ్దూర్ యూనియన్ వారికి ఎటువంటి హామీ ఇచ్చారో ఆ హామీ వారికి ఇవ్వడానికి వెంటనే సమ్మె మానుకుంటే ప్రజలకు సేవ చేయడానికి వీలుగా పరిశీలించడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ కొరటాల సత్యనారాయణ :— వారు అడిగినది 100 రూపాయలు ఇస్తే 7 కోట్ల 80 లక్షలు అవుతుంది. ఇందులో ఇంటీరియం రిలీఫ్ 27 రూ. లు, 32 రూ. లు ఇచ్చారు. అది మినహాయిస్తే 5 1/2 కోట్లు అవుతుంది. వారి పే స్కేల్సు అన్నీ ఇస్తే అదనంగా 5 1/2 కోట్లు అవుతుంది. కాని మేము 10, 12 కోట్లు ఇస్తున్నామని మీరు చెప్పవద్దు. జాయింటు యాక్షను కౌన్సిలు అడిగిందేమిటంటే నిర్దిష్టంగా మీ పే స్కేల్సు తెలియజేయండి, అప్పుడు మాకు అర్థం అవుతుంది అని, మీరు ఎప్పుడో వాటిని ఫిక్సు చేస్తామని చెప్పడంవల్ల లాభం లేదు. ఇదివరకు పత్రికలలో పే స్కేల్సు ప్రకటించారు. ఆ ప్రకారం అయితే ఇంతకుముందు సర్వీసులో ఉన్నటువంటివారికి ఇచ్చిన ఇంటీరియం రిలీఫ్ తిరిగి చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. అందువల్ల వారు నిర్దిష్టంగా అడుగుతున్నారు. కండక్టరు పే స్కేలు ఇది, డ్రైవరు పే స్కేలు ఇది, హెల్పరుకు ఇది, వర్కరుకు ఇది అని స్పెల్ అవుట్ చేయాలని అడుగుతున్నారు. వారిని పిలిచి తెలుసుకొని మీ డిటెయిల్సు వర్కు-అవుట్ చేసి అది స్పెల్ అవుట్ చేయండి. అప్పుడు వారికి అర్థం అవుతుంది. ప్రతి ఎంప్లాయీకి ఇంటీరియం రిలీఫ్ కాకుండా అదనంగా 60 రూ. లు ఇస్తున్నాము, 40 రూ. లు ఇస్తున్నాము, 60 రూ. లు ఇస్తున్నాము అని మీరు ప్రకటించండి. అప్పుడు ఆ డిటెయిల్సులోకి పోవలసిన అవసరం ఉండదు. అప్పుడు స్ట్రైకు కాల్ ఆఫ్ చేయడానికి అభ్యంతరం ఉండదు. మీరు సమ్మెను విరమించండి, మేము కమిటీలు వేసి వాటిని పరిష్కారం చేస్తామని చెప్పడం న్యాయమెలా అవుతుంది, మీరు సమ్మెను పరిష్కారం చేయాలి. ఒక యూనియన్‌తో చేసుకొని అది పరిష్కారం అయినట్లు ప్రభుత్వం భావిస్తే అది పొరపాటు అని మనవిచేస్తున్నాను. మిగిలినవారితో కూడా కూర్చొని డిస్కస్ చేసి పరిష్కారం చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. అప్పన్న :— జాయింటు యాక్షను కమిటీ పిలుపు ఇచ్చిన తరువాత

నేషనల్ మజ్దూరు యూనియన్ సమ్మెకు పిలుపు ఇచ్చిందని స్పష్టంగా కనిపిస్తున్నది.

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి : నేషనల్ మజ్దూరు సమ్మె పిలుపు ఇచ్చింది. అట్లాగే జాయింటు యాక్షను కౌన్సిలు వారు కూడా పిలుపు ఇచ్చారు. ఈ జాయింటు యాక్షను కౌన్సిలులో నేషనల్ మజ్దూరు వారు ఒక భాగం కాదు. వారు, వీరు వేరువేరుగా ఇచ్చారనే మాట మనవిచేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న :— వేరు వేరుగా వారు పిలుపు ఇచ్చారని అన్నప్పుడు వారు వేరువేరు అని తేలిపోయింది. నేను చెప్పింది వాస్తవం. జాయింటు యాక్షను కమిటీ స్ట్రయికు పిలుపు ఇచ్చిన తరువాతనే నేషనల్ మజ్దూరు యూనియన్ కూడా పిలుపు ఇవ్వడం నిజం. ఆ నిజ పరిస్థితుల దృష్ట్యా డివైడ్ అండ్ రూల్ అనే కుటిలత్వం మీలో లేదన్నది నిజమైతే ఈ జాయింటు యాక్షను కమిటీని, నేషనల్ యూనియన్ మజ్దూరు యూనియన్‌ను - రెండింటిని కలిపి కూర్చోబెట్టి చర్చించడం అవసరమా లేదా ? సమ్మె ఏదోవిధంగా విఫలం చేసామని సంతృప్తి పడితే మరో విధంగా అరిష్టాలు దాపురించక మానవు. అందువల్ల ఇప్పటికైనా జాయింటు యాక్షను కమిటీతో సంప్రదించి ఈ సమ్మె పరిష్కారం అందరికి ఆమోదయోగ్యంగా ఉండేట్లు చేయడానికి మంత్రిగారు ప్రయత్నం చేస్తారా ?

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి :— విభజించడం అనే దానిలో శ్రీ లచ్చన్న గారు ఇచ్చిన నిర్వచనం ఎట్లాగుందో వారు కోపం తెచ్చుకోకపోతే చెబుతాను. అసలు సమ్మె నోటీసు కూడా మీరు కలసి ఇస్తారా, లేదా అని అడిగితే బాగుండేది కదా అన్నట్లుగా ఉంది. జాయింటు కౌన్సిలు యాక్షనుతో కలిసి మీరు నోటీసు ఇవ్వండి లేకపోతే ఒప్పుకోము అని చెప్పి ఉంటే బాగుంటుందని అన్నట్లుగా కనిపిస్తున్నది. రేపు వారు చేసేటటువంటి దానిలో అట్లాంటి పిలుపు ఇస్తే బాగుంటుంది. మేము చేసే దానిలో ఆ విధంగా చేయలేదని మనవిచేస్తున్నాను. శ్రీ లచ్చన్నగారు దీనిని లైటర్ వెయిట్‌తో తీసుకోవాలని మనవిచేస్తున్నాను. శ్రీ కొరటాల సత్యనారాయణ గారు చెప్పారు. వారు ఏదైతే అడిగారో దానికన్నా ఎక్కువ వివరణ ఆ కార్మిక సోదరులకు, ఆ కార్మిక ప్రతినిధులకు ఇవ్వడం జరిగిందని మనవిచేస్తున్నాను. అన్నీ వర్కవుట్ చేసి ఇదిగో ఈ విధంగా ఉంటుందని చెప్పడం జరిగింది. మనకున్నటువంటి ఆర్థిక స్తోమతను మనసులో పెట్టుకొని ఆర్‌టిసి మీది, మాది కాదు, ఇది మీరు ఎలాగ చేస్తారో చెప్పండి అని వివరణ ఇచ్చి చెప్పడం జరిగింది. ఈ విధంగా వర్కవుట్ చేద్దామని చెప్పి చాలా వివరంగా చెప్పడం

జరిగిందని మనవిచేస్తున్నాను. గుర్తింపు పొందిన సంఘంతో మాట్లాడినదానికన్నా మిగిలిన సంఘాలతో 5 1/2 గంటలు చర్చించడం జరిగిందని మనవిచేస్తున్నాను. మొత్తం 7 1/2 గంటలు వారితో డిస్కస్ చేయడం జరిగింది. స్టాటిస్టికల్ డేటా యివ్వడంతో సహా వారికి వివరాలు ఇవ్వడం జరిగిందని మనవిచేస్తున్నాను. వారు చెప్పినట్లు 100 రు. లు ఇస్తే 9.2 కోట్లు సంవత్సరానికి అదనంగా అవుతుంది. ఆ తరువాత సంవత్సరం 9.2 కన్నా ఎక్కువ అదనంగా 9.2 కోట్లు అవుతుంది. అంటే దాదాపు 30 కోట్లు ఖర్చు అయ్యే పరిస్థితి ఉంటుంది. అది వారికి ఇవ్వగలిగితే సంతోషమే. ఇవ్వలేని పరిస్థితులలో ఆలోచించి ఉందనే విషయాన్ని మనవిచేస్తున్నాను. పబ్లిక్ సెక్టారులో ఉన్నటువంటి ఆర్గనైజేషన్సు సక్సెస్‌ఫుల్ కావాలి. అది కాకుండా ప్రయివేటు సెక్టారు సక్సెస్‌ఫుల్ అయిందంటే అసలు అనుకున్న ఆశయానికి, ధ్యేయానికే పూర్తిగా విరుద్ధం అవుతుంది. సోషలిస్టు సమాజంలో ప్రయివేటు సెక్టారు సక్సెస్‌ఫుల్ అయ్యే పరిస్థితి ఉంటే ఆ విధానానికే పూర్తిగా విరుద్ధమనే విషయాన్ని నమ్మే శ్రీ కొరటాల సత్యనారాయణగారు కార్మిక సంఘాలవారందరికీ, మిగిలిన వారికి విజ్ఞప్తిచేసి వారిని విరమింప జేయాలని కోరుతున్నాను. ఒక చక్కటి సుహృద్భావ వాతావరణం నెలకొల్పడానికి వారు సహకరించాలని ప్రత్యేకంగా కోరుతున్నాను.

## PAPERS LAID ON THE TABLE

re : Annual Report of M/s. Nagarjuna Fertilisers and Chemicals Limited.

**Sri B. Venkatram Reddy** :— Sir. I beg to lay on the table a copy of the Annual Report of M/s. Nagarjuna Fertilisers and Chemical Limited for the year 1980-81 together with the Audit Report and the comments of the Comptroller and Auditor General of India thereon, in compliance with section 619-A(3) of the Companies Act, 1956.

re : Annual Report of M/s. Praga Tools Limited.

Sir, I beg to lay on the Table a copy of the Annual Report of M/s. Praga Tools Limited for the year 1980-81 together with the Audit Report and the Comments of the Comptroller and Auditor General of India, in compliance with section 619 (A) (2) of the Companies Act, 1956.

re : Notifications under A. P. Grampanchayats Act, 1964 and A.P. Panchayat Samithis and Z.P. Act, 1959.

Sri N. Sreenivasulu Reddy :— Sir, I beg to lay on the Table copies of the following notifications in which certain amendments to rules have been made as required under sub-section (t) of the section 217 of the Andhra Pradesh Gram Panchayats Act, 1964 and sub-section (2) of section 69 of the Andhra Pradesh Panchayat Samithis d Zilla Parishads Act, 1959.

| Sl. No. | Reference to the G.O. and Date. | Reference to the Gazette and Date. |
|---|---|---|
| 1. | 2 | 3 |
| 1. | G.O.Ms. No. 693, P.R. (S.I.) dept. dt. 3-11-81. | Rules Supplement to Part VII of A.P. Gazette dt. 26-11-1981. |
| 2. | G.O.Ms.No. 757, P.R. (S.I.) dept. dt. 10-12-81. | Rules supplement to Part-VII extraordinary of the A.P. Gazette. dt. 11-12-1981. |
| 3. | G.O.Ms.No. 767, P.R. (S.I.) Dept. dt. 11-12-1981. | Rules supplement to part-VII extraordinary of the A.P. Gazette dt. 14-12-1981. |
| 4. | G.O.Ms.No. 785 P R. (S.I.) Dept. dt. 19-12-1981. | Rules supplement to Part-I extraordinary of the A.P. Gezette dt. 21-12-1981. |
| 5. | G.O.Ms.No. 786, P.R. (S.I.) Dept. dt. 19-12-1981. | Rules supplement to part-I extraordinary of the A.P. Gazette dt. 21-12-1981. |
| 6. | G.O.Ms.No. 787, P.R. (S.I.) Dept. dt. 19-12-1981. | Rules supplements to Part-I extraordinary of the A.P. Gazette dt. 21-12-1981. |
| 7. | G.O.Ms.No. 788, P.R. (S.I.) Dept. dt. 19-12-1981. | Rules supplement to Part-I extraordinary of the A.P. Gazette dt. 21-12-1981. |

Mr. Deputy Speaker :— Papers Laid.

## PRESENTATION OF PETITION

re : demaed of Executive Officer for treating them as Government employees —

Sri M. Venkaiah Naidu : Sir, on behalf of the Executive Officers of Temples, I am presenting a petition, regarding their demand for treating them as Government Employees.

Mr. Deputy Speaker : Presented and it is referred to the Petitions' Committee.

## MOTION ON ADDRESS BY THE GOVERNOR

(Discussion Contd—)

(Sri K. Govinda Rao in the Chair)

శ్రీ పూల సుబ్బయ్య :— అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం ప్రభుత్వ 11-30a.m.
విధాన ప్రకటన. ఈ ప్రసంగం వాసన లేని పుష్పం లాంటిది. వాసన లేని పుష్పం ఎంత నిరుపయోగమో ఈ ప్రసంగం కూడా అంత నిరుపయోగముగా ఉన్నదని మనవి చేస్తున్నాను. ఈ ప్రసంగం గత సంవత్సరాల ప్రసంగాలలో పోల్చిచూస్తే ఇంత నిరుత్సాహంగా అసలు సమస్యలకు పరిష్కార మార్గం అనేటటువంటిది లేని విధంగా ఈ ప్రసంగం చేయబడ్డదని మీ దృష్టికి తీసుకువస్తున్నారు. ఈ రాష్ట్రానికి ప్రధానమైన సమస్యలు— 1. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, 2. దారిద్ర్యము. ఈ దారిద్ర్యానికి గవర్నరు ప్రసంగంలో ఏమైన దారి ఉన్నదా ? అంటే మొట్టమొదటి భూసంస్కరణలు అనేటటువంటి మనం దాదాపుగా అన్ని ప్రసంగాలలో చేయబడ్డది. కాని ఈ ప్రసంగంలో ఏమి దురదృష్టమో గాని భూసంస్కరణలకు సంబంధించి నటువంటి మాటే చెప్పబడలేదు. భూసంస్కరణలు సక్రమంగా అమలు జరపకుండా మన రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితులుగాని దారిద్ర్య నిర్మూలనగాని జరుగుతుందా అని ప్రశ్నిస్తున్నాను. అది ఏమీ జరగదు అనేటటువంటిది స్పష్టంగా చెబుతున్నాను. భూసంస్కరణలకు బదులు భూములు ఉనంటువంటి వారికి అండగా ప్రభుత్వం దాని విధానం కొనసాగిస్తూ ఉన్నది. శ్రీకాకుళము జిల్లాలో పలాసా తాలూకా కంబర్ గామ్‌లో అక్కడ ఉన్న భూస్వామి 700 నుండి 800 ఎకరాల భూమి ఈ రోజుకి కూడా దానిమీద పెత్తనం కలిగి ఉన్నాడు. రైతాంగం చేసుకుంటున్నారు రైతాంగానికి పట్టాలు దానిమీద హక్కు లేదు గాని ఆ భూములను భూస్వామి అమ్ముకొని

పేదలనోరు కొడుతున్న ఘటన జరుగుతూ ఉంటే ప్రభుత్వము చూస్తూ ఉన్నది. ఎలా ఆర్థిక పరిస్థితులు బాగు పడతాయని నేను ప్రశ్నిస్తూ ఉన్నాను. అంతేకాదు చెల్లపల్లి జమీందారు మూడునుంచి నాలుగువేల ఎకరాల భూమి ఇప్పటికి కూడా పంపకం జరపకుండా అది రైతుల స్వాధీనంలో ఉంటే వారిని వెళ్ళకొట్టే పరిస్థితులు కొనసాగిస్తున్నారు. ఈ విధంగా ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను ఏ విధంగా మెరుగు పరుస్తారని నేను మొట్టమొదటిసారిగా ప్రశ్నిస్తున్నాను. రెండవ అంశం నిరుద్యోగం. మన రాష్ట్రంలో నిరుద్యోగులు ఈ రోజుకి వారి సంఖ్య 16 లక్షల 2 వేలకి పెరిగింది. గవర్నరుగారి ప్రసంగంలో నిరుద్యోగాన్ని గురించి ఏమైనా సూచన చేశారా అంటే లేదు. నిరుద్యోగ భృతి కల్పించండి అని మేము అడిగితే నిరుద్యోగ భృతి ఎందుకు వారికి స్వయం పోషకంగా ఉండేటటువంటి టెక్నికల్ నాలెడ్జి వారికి ఇస్తామని చెన్నారెడ్డిగారు చెప్పారు. కాని ఆ నాలెడ్జి వారికి అందుబాటుకాలేదు. మేము అంటున్న నిరుద్యోగ భృతి వారికి ఇప్పించమని మనవి చేస్తున్నాను. కేరళలోను వెస్టు బెంగాలులోను నిరుద్యోగ భృతి ఇస్తున్నారు అట్లా ఇక్కడ కూడా ఇవ్వమని అంటే దానిని ప్రభుత్వం ఖాతరు చేయడంలేదు. నిరుద్యోగ సేన సంవత్సరానికి సంవత్సరం పెరిగి పోతూ ఉన్నది. ఇది రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి రాష్ట్ర లా అండ్ ఆర్డరు ప్రోబ్లెమ్‌ను కూడా తలక్రిందులు చేసే పరిస్థితిలో ఉన్నది. ఇక పెరిగే ధరలు. ఈ పెరిగే ధరల గురించి ఏమైనా చెప్పబడ్డదా అంటే దీనిలో ఏమీ లేదు. ఫెయిరు ప్రయిసు షాపులు పెట్టామని ప్రభుత్వం అంటుంది. ఫెయిరు ప్రయిసు షాపు పెట్టాము వాటిద్వారా కంట్రోలు చేస్తాము అని చెబుతున్నారు. కాని ఫెయిరు ప్రయిసు షాపులలో ఏమీ అందుబాటు కావడంలేదని నూనె పగైరాలు ఇవ్వడంలేదని బ్లాకులో పోతున్నదని స్పష్టంగా మనకు తెలుసు. అంతే కాదు. ఫెయిరు ప్రయిసు షాపు ఏమైనా సక్రమంగా పని చేస్తున్నాయా అని చూస్తే నూటికి 10 కూడా గ్రామాలలో సక్రమంగా పని చేయడం లేదు. దానికి ప్రభుత్వము ఏమీ ప్రత్యామ్నాయ ఆలోచన చేయడం లేదు. నేను చెబుతున్నాను. మీరు ఉత్పత్తి డిస్ట్రిబ్యూషను తీసుకోవాలి. అంటే ఈ ప్రభుత్వం ఆహార పదార్థాలను అమ కొన్ని స్టేటు ట్రేడింగు ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని, ఉత్పత్తి పైన అట్లా డిస్ట్రిబ్యూషన్ పైన మీకు యాజమాన్యం ఉంటే తప్ప ఈ ధరలను మీరు అదుపు పెట్టలేరు. ఈ ధరల విషయంలో ప్రజానీకానికి ఎంత ఇబ్బందిగా ఉన్నది అం అసలు ఈ రోజున గ్రామ సీమలలో పేదవారు పప్పు తినే పరిస్థితిలో లేరు. మిర కాయ చింతపండు పచ్చడి చేసుకుని తినే పరిస్థితి కూడా లేదు. దీనిని ప్రభుత్వ గమనంలోకి తీసుకున్నట్లు ఈ గవర్నరు ప్రసంగంలో దానికి ప్రత్యామ్నాయ సూ నలు లేకపోవడంలోనే స్పష్టమవుతోంది. మన రాష్ట్రంలో లంచగొండి తనం

కీటంగా ఉన్నది. ఇది గ్రామాల దగ్గరనుంచి పై దాకా ఉన్నది. చెన్నారెడ్డిగారి హయాములో మహబూబ్ మంజిల్ వ్యవహారం ప్రస్తావనకు వచ్చింది. ఈ ప్రభుత్వ హయాములో బంజారా హిల్సులో ఉన్న స్థలం 400 ఎకరాలు నైజాము నవాబుది దానిని కొంతమంది స్వాధీనం చేసుకోవాలని ఈ మంత్రి మండలిలో ఉండే సభ్యునకు 2 కోట్లు అప్పుడే ముట్టింది అనేది ప్రబలంగా తెలుస్తోంది.

కాబట్టి యీ లంచగొండితనం పై నుంచి క్రిందివరకు యే విధంగా విశ్వ రూపం దాలుస్తున్నదో గమనించాలి. ఈ విధంగా అవినీతి, లంచగొండితనం బాగా విస్తరించి ఉన్నదనేది చూసినాము. ఇందులో ప్రధానమైన మార్పులు గురించి గవర్నరు ప్రసంగంలో చేయకపోవడం దురదృష్టం. ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న పెట్టుబడిదారీ విధానం వల్ల ప్రజల సమస్యలు పరిష్కారం కావు. దీనికి భిన్నమైన వ్యవస్థలోనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని స్పష్టంగా మనవిచేస్తున్నాను. కనుక సామాజిక మార్పులు మౌలికంగా జరగాలి. దీనికి ప్రజానీకం ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అంతేకాదు యీ కరప్షన్‌ను అరికట్టేదానికి లోకాయుక్త బిల్లును తీసుకొని వస్తామని అన్నారు. కాని యీ లోకాయుక్త బిల్లు గురించి యీ గవర్నరు ప్రసంగంలో యెక్కడయినా చేసినారా ? లేదు. లోకాయుక్త బిల్లు యీ లోకంలో లేదు. ఏ లోకంలో ఉందో వారే చెప్పాలి. ప్రధానంగా చెప్పేదేమిటంటే ప్రతిసారి చెప్పే యీ 20 అంశాల కార్యక్రమానికి కాల దోషం పట్టిందని మనవిచేస్తున్నాను. ఈ 20 అంశాల కార్యక్రమం ఎమర్జన్సీ టైము నుంచి యిప్పటివరకు జరుగుతూనే ఉంది. దీనిని గురించి మీరు పెద్దగా తీసుకున్న విశిష్టమైన చర్యలు యేమిటి ? ఇప్పుడు గవర్నరు గారి ప్రసంగంలో చివరి భాగంలో

"My Government will continue to strive earnestly to alleviate the distress of the poor and the downtrodden and raise their level of living".

ఈ లెవెల్ యెంతవరకు తీసుకొని వచ్చినారు ? ఈ లెవెల్ పెంచేదానికి మీరు తీసుకునే నిర్దుష్టమైన చర్యలు యెవరికి అర్థం కాకుండా ఉన్నాయి. ఆ దరిద్రం ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉంది. ఈ పావర్టీ లైన్ యిదివరకు 45 పర్సెంటు ఉంటే యిప్పుడు 50 పర్సెంటుకు పెరిగింది. ఈ దరిద్రాన్ని యింకా పెంచితే యీ లెవెల్ ఆఫ్ లివింగ్‌ను పెంచగలమని చెప్పడం హాస్యాస్పదం. అసలు ప్రభుత్వ విధానం యెట్లా ఉందంటే మంత్రులు వారి పోషణలో ఉన్నారా? తక్షాడు

ప్రశ్నల సమయంలో మూడు ప్రశ్నలకు ముగ్గురు మంత్రులు లేకుండా పోయినారు. ఒకసారి మంత్రి లేకపోతే ఆ మంత్రి యింకొక మంత్రికి అప్పగించి సమాధానం చెప్పడం లేదా ? వారు వారికి సూచనలు చేసి సమాధానం యిప్పించడం అన్నది ఉంది. ఈసారి అట్లా జరగలేదు. ప్రభుత్వమే పోతుందనేది ఉద్దేశ్యంతో మంత్రి మండలి యిప్పటికే పాలిపోయిన నిస్సార హృదయాలతో ఉన్నదేమో నాకు అర్థం కావడం లేదు. కాని యీనాడు ప్రభుత్వ వ్యవహారం చూస్తే యీ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కారం చేయగలదా అనేది అనుమానాస్పదంగా ఉందని మనవిచేస్తున్నాను. ఇంకొక విషయం యేమిటంటే మన రాష్ట్రానికి తలవంపు తీసుకొని వచ్చిన ఒక సమస్య యేర్పడింది. అదేమిటంటే ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిని, ఒక పార్లమెంటు మెంబరు ఆయన ప్రధానమంత్రి కొడుకు కావచ్చు కాని ఆయన యిక్కడకు వచ్చి అన్నటువంటి మాటలు, అంజయ్యగారిని గురించి పర్సనల్‌గా అయితే మనము బాధపడవలసిన అవసరం లేదు, కాని మన ముఖ్యమంత్రి గారిని గురించి అన్నమాటలు మన రాష్ట్రానికి తలవంపులు తీసుకొని వచ్చేవి కావా అని అడుగుతున్నాను. అంతే కాదు యీ నాడు యీ ప్రభుత్వం యెవరి చేతులలో ఉంది ? ఏదో కేంద్రంలో అమ్మ చెబితే తప్ప యిక్కడ ఏమీ జరగదు. అందుకే ప్రజలు అంటున్నారు మీరు అమ్మ బొమ్మలు ? యీ మంత్రులు, ముఖ్యమంత్రులందరూ అమ్మ బొమ్మలని సర్వసామాన్యంగా అందరూ చెబుతున్న విషయం తమకు తెలియనిది కాదు. బ్రహ్మానందరెడ్డి గారు తర్వాత యిప్పటివరకు వచ్చినటువంటి ముఖ్యమంత్రులు యెంతకాలం ఉంటారన్నది యెవరికి తెలియకుండా ఉంది. ఇందిరాగాంధిగారు మన రాష్ట్రాన్ని సక్రమంగా పరిపాలించే సుస్థిరమైన ప్రభుత్వాన్ని యేర్పాటు చేస్తామని చెప్పారు. బ్రహ్మానందరెడ్డి గారు యీ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వచ్చినప్పటినుంచి అసంబ్లీలో కాంగ్రెసు పార్టీ మెజారిటీగా ఉన్నప్పటికి తరచు మంత్రివర్గాన్ని మార్చడం, మరియు యిప్పుడు యింకొకసారి మంత్రివర్గాన్ని మార్చేదానికి దారితీస్తోంది. ఇట్లా ఉంటే యీ మంత్రివర్గం యెంతకాలం ఉంటుంది? మంత్రులు కూడా తమ విధులు సక్రమంగా నిర్వహించేదానికి యిటువంటి అనిశ్చిత పరిస్థితికి తోడ్పడితే ప్రజల సమస్యలను యెట్లా పరిష్కరిస్తుందని తమ తీసుకువస్తున్నాను. అంతేకాదు మన రాష్ట్రంలో యీనాడు ఉన్న పరిస్థితి తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ ప్రసంగం యెట్లా ఉందంటే మామూలుగా

"The Law and Order situation in the State has been by and large peaceful".

పోయినసారి గవర్నరు ప్రసంగం చూసినాము. అంతకు ముందు గవర్నరు ప్రసంగం కూడా చూసినాము. ఈసారి కూడా అదేవిధంగా వస్తోంది.

"The Law and Order situation in the State has been by and large peaceful".

అనేటటువంటిది వస్తోంది. అందరం ఆలోచన చేస్తే దీనికి భిన్నంగా ఉన్నాయి. అసలు రాష్ట్రంలో దొంగతనాలు, మార్కాపురంలో దొంగతనాలు విపరీతంగా జరిగినాయి. పోలీసులను అడిగితే మమ్ములను యేమి చేయమంటారు, మీరే కాపాడుకోండి అని చెప్పడం, ఒంగోలులో, అట్లాగే గుర్కాలగూడాలో, హైదరాబాద్‌లో పట్టణాలలో, గ్రామాలలో, దొంగల బెడద విపరీతంగా ఉంది. ప్రభుత్వం దీనిని యేమి చేయలేని పరిస్థితిలో ఉంది. ఈ విధంగా ఉన్నప్పుడు రాష్ట్రంలో లా అండ్ ఆర్డరు ఉన్నదా అని అడుగుతున్నాను.

అంతేకాదు, రాత్రిపూట వెళ్లుతున్న లారీలను ఆపి దారిదోపిడి చేయడం, బస్సులను ఆపి ఆత్మకూరు, కర్నూలు, నంద్యాల, మాచెర్ల తదితర ప్రాంతాలలో ప్యాసింజర్లను బెదిరించి, కొట్టి వారి దగ్గరున్న నగానట్రా ఎత్తుకొని పోతున్నారు. బస్సు ప్రయాణము చేశామంటే ఇంటికి వచ్చే పరిస్థితి వుందోలేదోననే భయాందోళన ప్రజలలో ఆవరించింది. ఇది ఇలా వుండగా మరి లా అండ్ ఆర్డరు సిట్యుయేషన్ ఈ రాష్ట్రములో 'బై అండ్ లార్జ్ పీస్‌ఫుల్' అని గవర్నరుగారి అడ్రసులో చెప్పారు. అయితే ఆ విధంగా చెప్పడానికి ఏమాత్రం ఆస్కారం కనబడుటలేదు. కాని ఇది గవర్నరుగారి అడ్రసుపై అభినందన తీర్మానం ప్రభుత్వ పక్షమువారు బలపరుస్తున్నారు. ఇది అభినందన తీర్మానమా ? లేక అభిశంసన తీర్మానమా బాగా ఆలోచన చేస్తే అర్థమవుతుంది. రాష్ట్రములో వున్న అధిక ధరలు, నిరుద్యోగ సమస్య, లంచగొండితనం మొదలగు ప్రధానమైన సమస్యలకు పరిష్కార మార్గము చూపలేని ఈ ప్రభుత్వము సోషలిస్టు విధానాలకే పూర్తిగా స్వస్తి చెప్పిందనడానికి ఎంతైన ఆధారాలు కండ్లకు కట్టినట్లు కనబడుతున్నాయి. ఈ ప్రజల సమస్యలకు పరిష్కార మార్గము చూపుటకు ఈ రాష్ట్రములో సోషలిస్టు వ్యవస్థ లేదని మహాశయులవారి దృష్టికి తెస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న :— అధ్యక్షా, సుందరయ్య గారు, తదితర సభ్యులు చాలా విషయాలు చెప్పారు. మొట్టమొదటిసారిగా ద్రోణంరాజు సత్యనారాయణ గారు ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, ప్రతిపక్షాలన్నీ ఐక్యతకు ప్రయత్నిస్తున్నాయి, వారు ఐక్యతను ఎందుకు కోరుకొంటున్నారంటే అరాచకాన్ని సృష్టించి అధికారాన్ని చేపట్టడానికి అని అంటే వారి భాషలో ఇప్పుడేదో రాజకీయమైన ఒక అరాచకము కావటం వంటి పరిపాలన సాగుతున్నదని అందరూ అనుకోవలెనని భ్రమపడుతూ మాట్లాడిన

ట్లుంది. ఇపుడు సాగుతున్నదే అరాచకము. ఈ సాగుతున్న అరాచకాన్ని అరికట్టడానికి ప్రతిపక్షాలనేవి, అధికారములో వున్న పక్షానికి చెక్క భజన చేయటానికి కాదనే సంగతి సభ్యులందరికి తెలిసిన నగ్న సత్యము. అధికార పక్షములో వున్న లోపాలను అరాచకాలను, ఈ సభద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావటానికి ప్రతిపక్షాలనేవి వుంటాయి. అంతేగాని ప్రతిపక్షమనేది చెక్క భజనకు వుండదనేది అందరికి తెలుసు. ద్రోణంరాజు సత్యనారాయణ గారు ప్రతిపక్షము ఏకమైతే మాకేమి గతిపడుతుందో అని ఒక భయాందోళనతో కాపాడుకోడానికి అరాచకాన్ని సృష్టించి అధికారాన్ని చేపట్టడానికి ప్రయత్నిస్తున్నారని ప్రసంగించడం అది వారియొక్క లోపాన్ని వారియొక్క అరాచకాన్ని కప్పిపుచ్చుకోడానికి చేస్తున్న ప్రయత్నమేననిపిస్తున్నది. వ్యవహారం చాలా తక్కువగా వుంది. గవర్నరు గారి ప్రసంగములో లా ఎండ్ ఆర్డరు సుమారుగా మొత్తము మీద అంతా ప్రశాంతంగా వుందని అన్నారు. ఈ ప్రశాంత వాతావరణములోనే నెషనల్ హైవేస్ మీద లారీలను పట్టపగలు నిలుపు దోపిడి చేస్తున్నపుడు ప్రశాంతత అవుతుందా? బెజవాడ పట్టణము దగ్గర బస్సును ఆపి 10 మందిని హత్య చేయడం ప్రశాంతత అవుతుందా? ప్రశాంతతకు అర్థమేమిటో ఇప్పుడున్న మోడరన్ డెమొక్రసీలో అధికార పక్షమువారు ఒక కొత్త డిక్షనరిని వ్రాయిస్తారేమో తెలియదు. మొత్తముమీద ఎక్కడయినా దోపిడీలు, హత్యలు, మానభంగాలు, మారణ హోమాలు వీటికి పోలీసు స్టేషన్లే నిలయాల క్రింద మారిపోతున్నాయి. అందువల్ల ఇటువంటి పరిస్థితిని కాపాడుకోడానికి ఈ ప్రతిపక్షాల గురించి ఆందోళన పడవలసిన అవసరమేముందని మనవి చేస్తున్నాను. ఇపుడు, మొన్న మొన్న జరిగిన విషయం చూడండి ఇది ఎంత రాజకీయమో? గిట్టుబాటు ధరలు గురించి ప్రతిపక్షాలందరూ కూడ ఏదో సారథ్య సంఘము ఏర్పరచుకొని, ఆ సారథ్య సంఘములో వున్నవారు, లేనివారు అందరూకూడా పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కావాలంటే మేము తప్పకుండా మీతో సంప్రదిస్తామని చెప్పారు. సంప్రతింపులు జరిగాయి. శాసన సభలో స్పష్టంగా మేము, చెప్పినదంతా ఇవ్వలేము, అని అన్నారు. కాని ఈ ప్రభుత్వము, ఈ సభావేదికమీద, వ్యవసాయ శాఖా మంత్రి అయితేనేమి ముఖ్యమంత్రి అయితేనేమి, ఒక టన్ను ధాన్యము పండించడానికి కనీసము 150 రు.లు పెట్టుబడి పెడితేగాని వీలులేదని మాకు లెక్కలు తేలాయి. ఆ లెక్కలను మేము కేంద్ర ప్రభుత్వానికి, ప్రయిస్ ఫిక్సేషన్ కమీషనర్ వారికి తెలియజేశాము. రు. 150లు ధర నిర్ణయించాలని, వారితో మేము వాదిస్తాము అని అన్నారు. కాని తీరా ఏమన్నారు, కేంద్ర ప్రభుత్వము ఒప్పుకోలేదు, మేము ఏమి చేస్తాము కాని రు. 10లు సపోర్టు ప్రయిస్ యివ్వటానికి హామీ ఇస్తున్నామని అన్నారు. ఇపుడేమీ అంటున్నారంటే ఇపుడు మా అమ్మ ఒప్పుకోలేదు, ఇవ్వటానికి వీలులేదని, అంటున్నారు. ఇదేనా

యాచకీయం ? ఇది ప్రభుత్వమా ? ఇదొక శాసనసభా ? మంత్రులిచ్చిన మాటలకు, పన్నులకు, విలువలకు, మర్యాదకు విలువ వుందా ? ఈ మాటలను నమ్మవచ్చా ? రైతులవల్ల సంపాదించగలిగే రైతుల గురించి నేనుకాదు, మరెవరోకాదు, చెప్పింది, ఈనాడు లోకసభస్పీకరు బలరాం జక్కాగారు కాంగ్రెసు అధ్యక్షులున్న సెమినార్‌లో చెప్పిన మాటలు చదివి వినిపిస్తాను :—

"I am a farmer getting my living from mother earth. Political independence is something but without economic independence everything is lost and economic independence comes only if there is more production for distribution and facilities for the people are provided. This is why the public undertakings were taken up. Since we thought the people should be more concerned with the economic health we thought of having these enterprises in the public sector and that is why we have put them up so that the profits are again pumped into the economy to make it more vigorous. But what we find is quite contrary. I am also concerned about it. I have seen the working of certain undertakings. I have before me a list of 40which have wiped out their own capital. They are just parasites living on the counry. Who is responsible ? I have certain other names - engineering and textile industries — what are they doing ? They are just white elephants. They are just eating into the vitals of our economy. Now we take the Food Corporation of India. It is eating right into the earnings of the farmers. We have worked, we have toiled, we have sweated and we have brought this nation from nowhere to this eminent position and we are toiling without any remuneration, without any incentives. Now our role has been at least recognised and we are trying to get round these people. They eat up about 600 crores annually".

ఇది మన ఫుడ్ కార్పొరేషన్ చేస్తున్నది, పబ్లిక్ సర్కారు చేస్తున్న పనులు. దీన్ని గురించి గౌరవ ప్రతిపక్షము వారు విమర్శిస్తున్నారని చెప్పటానికి వీలులేదు, ఒక అంతర్జాతీయ కామన్‌వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ సెమినార్‌లో ఈనాటి భారతదేశపు లోకసభ అధ్యక్షుల వారు చెప్పిన ఉపన్యాసములలోని మాటలివి. మీరు వీటిని గమనించాలని కోరుతున్నాను. ఉద్యోగస్తులకు డి.ఎ.పి.ఎ.లు ఇస్తున్నారు. ఇవ్వటము తప్పని అనను. రైతులకు కూడ డి.ఎ. లాగా వారు పండించిన ధాన్యానికి గిట్టుబాటుధర ఇస్తున్నారా ?

ఇప్పుడే ఆర్.టి.సి. సమ్మె గురించి చర్చించాము. ఇటు ఆర్.టి.సి. ఉద్యోగస్తులకు న్యాయము జరగలేదు. ఇటు ప్రయాణికుల మీద రేట్లు పెంచుతూ

బరువు మోపుతున్నారు. ఈ డబ్బు ఎవరు తింటున్నారు? అని నిన్న నేను మనవి చేసినపుడు రవాణా శాఖ మంత్రిగారు ఒక ప్రయివేటు బస్సు ఓనరుకు రెండు షార్టు రూట్స్ పల్లెటూరులో యిస్తే ఆయన రెండు సంవత్సరాలలో రెండు డాబాలు కట్టు కొంటున్నారు, ఇన్ని సంవత్సరాలయింది. ఇన్నివేల ఆర్.టి.సి. బస్సులు తిరుగు తుండగా కోట్ల కొలది రూపాయలు నష్టము వచ్చే పరిస్థితి ఎందుకు వచ్చిందని నేను అడిగితే, మేము ఎన్నో సౌకర్యాలు చేస్తున్నాము, బస్సు డిపోలు కడుతున్నాము అవి చేస్తున్నాము ఇవి చేస్తున్నామని సమాధానము చెప్పారు. గాని అందులో దుబారా ఖర్చులు "తల బరువు తోక సన్నము" అవుతున్నవి అంటే ఈ తల బరువు తోక సన్నము పరిపాలనా విధానము జరుగుచున్నది. దీనిని సరిపెట్టుకోడానికి ఈ ప్రభుత్వము ఏమి ప్రయత్నమూ చేయలేదు.

ఆర్.టి.సి. విషయంలో ఏలాగా ఉన్నదంటే అది తలబరువు తోకసన్నముగా ఉండి పరిపాలన సాగుతున్నది. దాని పరిపాలన సరిగా సాగకపోయినా గవర్నమెంటు ఏమి పట్టించుకోవడంలేదు. అట్లాగే ఎలక్ట్రిసిటీ బోర్డు, సివిల్ సప్లయిస్ కార్పొరేషనే పరిస్థితికూడా ఉన్నది. సివిల్ సప్లయిస్ క్రిమినల్ సప్లయి కార్పొరేషన్‌గా తయారైంది తప్ప మరే పని అందులో సాగడంలేదు. ఇపుడు మన రాష్ట్రంలో 72 కార్పొరేషన్స్ వరకు ఉన్నవి. వాటికి చైర్‌మెన్ 72 మంది ఉన్నారు. ఈ కార్పొరేషన్స గురించి మన ముఖ్యమంత్రిగారు ప్రతికలవారికి చెప్పిన విషయం ఏమిటంటే కార్పొరేషన్స్ చైర్‌మెన్ల నియామకపై మొదటినుంచి ఇందిరా కాంగ్రెస్ పార్టీ పట్ల విధేయతతో ఉన్నవారినే చైర్‌మెన్‌గా నియమిస్తామని అంజయ్యగారు చెప్పారు. అంతే కాదు ఇందిరా కాంగ్రెస్ పార్టీ స్థిరత్వము కోసము యీ కార్పొరేషన్స్ పెట్టి వారికి చైర్‌మెన్ వేస్తున్నామని స్పష్టంగా మన ముఖ్యమంత్రిగారు చెప్పారు. ప్రజలు డబ్బు యీ కార్పొరేషన్స్‌పై ఖర్చుపెడుతున్నామని వారు చెబుతున్నపుడు డబ్బు దుబారా అవుతున్నదనే దానికి యింతకన్నా నిదర్శనం ఏమికావాలి? కాంగ్రెసు ఐ పార్టీవారి పొలిటికల్ ఎండ్స్ తీర్చుకొనే కోసము ప్రజల సొమ్ము యీకార్పొరేషన్స్ పేరుతో వినియోగిస్తున్నారు. ఆవే సత్యము వెల్లడి చేయడానికి ఇంతకంటే తార్కాణం వేరొకటి లేదు. ఈ డబ్బు వృథా అవుతున్నదన్న మాట నేను అన్న మాట కాదు. పార్లమెంటు స్పీకర్ శ్రీ బలరామ్ జక్కర్ గారు యీనాడు లోకసభలో కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా పొరపాటున అన్నారో దేనికన్నారో కాని ఆయన అన్న మాటలు ఏమిటంటే.

These Undertakings have also become means for providing jobs to the political people.

ఈ కార్పొరేషన్స్ నిజమైన ప్రజా సమస్యలను పరిష్కరించడంలేదు. ఈ కార్పొరేషన్ ఛైర్‌మెన్ డి.ఏ. మరియూ టి. ఏ ఖర్చులకే కార్పొరేషన్‌కు ఏలోటు చేసినది సరిపోవడంలేదు. ప్రయివేటు లిమిటెడ్ కంపెనీవారితో నైనా కొంత న్యాయం జరుగుతోంది. ఆ లిమిటెడ్ కంపెనీల ఎక్కౌంట్సు చెప్పకపోతే షేర్ హోల్డర్సు చెప్పులు తీసుకుంటారనే భయం వారికి ఉన్నది. కాని యీ పబ్లిక్ అండర్ టేకింగ్సులో ఏవరు అడిగేవారు లేక ప్రజల సొమ్ము పంచదారలాగా పంచుకుతినడం జరుగుతోంది. తరువాత మన ప్రధాన మంత్రిగారు కొత్త 20 సూత్రాల పథకం అంటున్నారు. పాత 20 సూత్రముల పథకం ఏమి అయినదో తెలియదు. ఇవి పాత సూత్రాలు కావు కొత్తవి అంటున్నారు. అంటే ఓల్డ్‌వైన్ యిన్ న్యూ బాటిల్స్ అన్న మాట. అంటే పాత సారా కొత్త సీసాలలో వేసి కొత్త లేబుల్స్ అతికించడమేనా? యీ కొత్త సూత్రాలు అంటే, ఈ 20 సూత్రాలు ఏమిటో మన ప్రధాన మంత్రి గారికి ప్రపంచంలో అందరికీ కూడా తెలుసు. ఈ సూత్రాలు ఎందుకొచ్చాయంటే వాటి పని ఒకే ఒక సింగిల్ ప్రోగ్రాము. అదేమంటే సంజయ్‌గాంధీ పోయిన తరువాత రాజీవ్ గాంధీని అధికారంలోనికి పెట్టాలని చెప్పి వేసిన ఒక కార్యక్రమము తప్ప మరొక కార్యక్రమము ఏమైనా ఉందా? ఆ విషయం కూడా అందరికీ తెలుసు. ఈ 20 సూత్రాల పేరుచెప్పి స్త్రీలయొక్క మంగళ సూత్రాల అపహరణ జరిగి పోతున్నవి. గతములో జనతాపార్టీ అధికారములో ఉన్నప్పుడు ఇందిరాకాంగ్రెసు వారు ప్రతిపక్షము వైపు ఉండి బంగారం ధర పెరిగిపోతున్నది, కనీసము మంగళ సూత్రమైనా కొనుక్కొనేందుకు తులం బంగారం కూడా లేదని గగ్గోలు పెట్టారు. ఈ విషయంలో లోక్ సభలో, ప్రతి శాసన సభలో మాట్లాడిన మాటలు, చేసిన ఆందోళనలు యీ రోజున ఎక్కడికి పోయినవో తెలియదు.

జనతా పార్టీ ఉండగా 1200 రూపాయలు తులం బంగారం ఖరీదు అయిందని గగ్గోలు పెట్టారు కాని యిపుడు అదే బంగారం ధర ఇందిరా కాంగ్రెసు పాలనలో 2000 రూపాయలకు తులం అయినపుడు వారి కాంగ్రెసు ఐ పార్టీల వారు ఎందుకు మాట్లాడరు? ఎవరూ నోరు మెదపడంలేదు. అంతేకాకుండా 3-50 రుపాయలకు పంచదార విచ్చలవిడిగా ఓపెన్ మార్కెటులో దొరికినపుడు కొనుక్కొనే అవకాశం ఉండేది. కాని అదే ధర యిపుడు 10, 12 రూపాయలు, బొంబాయిలో అయితే 15 రూపాయలు ఉంది. తరువాత సిమెంటు ధర చూసుకుంటే మార్కెట్‌లో టన్ను 75 రూపాయలు బజారులో రేటు ఉంటే బయట బ్లాకు ధర 150 రూపాయలు అయింది. ఇదంతా రాజకీయం అంటారా? ఇదంతా కూడా యిక్కడ ద్రోణంరాజు సత్యనారాయణగారు అరాచకం కాదంటారా ఈ అరాచకాలను బయటపెడుతూ ఉంటే ప్రతి

పక్షాలవారు మామీద పడిపోతున్నారని గోలపెడుతున్నారు. ఇపుడు సభా నాయకులే ఏమంటున్నారంటే యిది పాస్ అయిపోయిన తీర్మానమేలే అంటున్నారు. అట్లా ఉంది సభానాయకుల ఆలోచన. ఇపుడు నేను చెప్పేది ఏమిటంటే యీ 5 1/2 కోట్ల ప్రజలకు ప్రతినిధి అయిన ముఖ్యమంత్రిగారు యీ రోజున రాజీవ్ గాంధీగారు వస్తే ఏదో ప్రధానమంత్రి కుమారుడు కదా అని ఆహ్వానించడానికి విమానాశ్రయానికి వెడితే ఆయన ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి ముఖ్యమంత్రి అని 5 1/2 కోట్ల ప్రజలకు ప్రతినిధి అనే జ్ఞాపకం లేకుండా ముఖ్యమంత్రిగారిని అవమానపరచడం జరిగింది. ఇక్కడ ఇద్దరు ముఖ్యమంత్రులు మారినారు. మరొక ముఖ్యమంత్రి రాబోతున్నారు. అట్లాగే ముగ్గురు స్పీకర్లు మారినారు. వారు ఒకరు దివి కొండయ్య చౌదరిగారు రెండవవారు కె. ప్రభాకర రెడ్డిగారు మూడవవారు కోన ప్రభాకరరావుగారు ఇపుడు స్పీకరును తాత్కాలిక స్పీకర్ అంటున్నారు. ఇపుడు ఉన్న వారిని ఇన్‌చార్జ్ స్పీకర్ అని ఎందుకు పెట్టినారు. వారినే స్పీకర్‌గా డిక్లేర్ చేయడానికి అభ్యంతరం ఏమిటి ? ఇందులో కూడా రాజకీయం ఏమిటంటే వీరిని స్పీకర్ అంటే వీరుకూడా రాజీనామా యివ్వాలని అట్లాగ చేస్తున్నారేమో తెలియదు. అంతేకాకుండా నేను ఒక మాట విన్నాను. యీనాడు సెంట్రల్ బ్యాంకులకు ఎలక్షన్స్ ప్రోగ్రాము డిక్లేర్ చేసినా మరల ఢిల్లీనుంచి ఆదేశం వచ్చిందని మరల లీడరు ఎలక్షన్ అయ్యేవరకూ ఆ సెంట్రల్ బ్యాంకు ఎలక్షన్స్ ఆపమని ఉత్తర్వు పైనుంచి రాగా దానిమీద యిక్కడ ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని ఆర్డరు చేసినట్లు కూడా వింటున్నాము. ఇది నిజమా ? అబద్ధమా అనేది బయటపెట్టాలని అడుగుతున్నాను. యిక్కడ ఎక్కడనుంచో వచ్చిన ఆర్డర్సు తీసుకొని పరిపాలన చేయడం జరుగుతోంది. ఢిల్లీలో వైర్‌లెస్ స్విచ్‌తో ప్రభుత్వం నడుస్తున్నది కాని యీ ఆంధ్రప్రదేశ్ 5 1/2 కోట్ల ప్రజల ప్రతినిధులు పరిపాలన చేస్తున్నారా అని అనిపిస్తున్నది. ఇట్లాంటి పనులు చేయడం అంటే ప్రభుత్వం ఆత్మ వంచన చేసుకోవడం కాదా అని అడుగుతున్నాను ఇది ప్రజాస్వామ్యం ఎట్లాగు అవుతుంది ? నిన్నటితో యిక్కడ శాసన సభలోని ఇందిరాకాంగ్రెసు ప్రతినిధుల సంఖ్య 260 కు పెరిగింది. ఎన్ని కప్పకాటకాలు వచ్చినా మీకు మెజారిటీకి లోటురాదుకదా ? మీరు ఎంత చెత్తను కాంగ్రెసు ఐ లో చేర్చుకున్నా అది ఎంత కల్తీ సరుకు అయినా దానిని మంచి సరుకు అంటున్నారు. కాని మీరు నిజంగా మీ ఆత్మ గౌరవం నిలబెట్టుకోండి. ఎం. ఎల్. ఏ. లుగా చాలా మంది కొత్తవారు వచ్చారు.

12-10a.m. ఒకవేళ ముఖ్యమంత్రి మార్పు వస్తే మళ్ళీ హరిజనుడికి ఛాన్స్ యివ్వాలని తీర్మానం చేశారు. ఛాన్స్ వారు ఎవరో యివ్వాలిట. ఢిల్లీ నుంచి ఛాన్స్ రావాలిట. ఈ ఎమ్. ఎల్. ఎ. ల చేతులలో లేదా ? ఎమ్. ఎల్. ఎ. లు కలిసి ఒక

రిజర్వేను ఎన్నుకొనే అధికారం, హక్కు వీరి చేతులలో లేదా ? వీరు ఒక అభ్యర్థిని పెట్టుకోలేరా ? ఎక్కడ నుంచో ఛాన్సు రావాలని చెప్పుకోవలసిన గతి ఎందుకు పట్టాలి ? ఏమిటి ఈ అరాచకం ? మనం ఎక్కడ ఉన్నాము ? ఇంకా ఎంత మంది ముఖ్యమంత్రులు మారుతారో తెలియదు. ఎలక్షన్స్ పెట్టండి. ఎలక్షన్స్ కావాలనే మేము కోరుతున్నాము. ప్రజలకు ఒక ఛాన్సు కావాలి. ఈ అరాచకానికి జవాబు చెప్పవలసిన అవసరం ప్రజలకు వున్నది. తప్పకుండా ఎలక్షన్స్ పెట్టమని కోరుతున్నాను. మేము రాక్‌బాటమ్‌కు వచ్చి ఉన్నాము. పోగొట్టుకోడానికి మాకేమి లేదు. వన్ ప్లస్ వన్ తప్ప మైనస్ లేదు. పోయేది లేదు. మేము రాక్‌బాటమ్‌లో ఉన్నాము. మా సరుకు ఎంతవరకు లాగాలో అంతవరకు ఆ వైపుకు లాగారు. ఇక లాగలేని సరుకు మిగిలిపోయింది. ఈ సరుకును వారు ఏమీ చేయలేరు. వారు కాదు గదా, వారి అమ్మ కాదుగదా, వారిని పుట్టించిన దేవుడు వచ్చినా ఏమి చేయలేరు. ఈ దేశంలో మనం రాజకీయం నడుపుకుంటున్నామా? ఆత్మ పరిశీలన చేసుకోండి. ఊరికే వాదన గురించే చెప్పడం కాదు. దేనికి ఈ శాసనసభ్యత్వం ? దేనికి ఈ ప్రభుత్వ పరిపాలన ? ప్రజల యొక్క అభీష్టాన్ని, మంచిని చెడ్డను గమనించి మాట్లాడితే ఆ మాటలు ఏ మాత్రం అయినా చేదుగా ఢిల్లీ లెవెల్‌లో కనబడితే ఆ మనిషికి అడ్రస్ లేకుండా పోయే దౌర్భాగ్య పరిస్థితి ఈ దేశానికి ఎన్నాళ్లు అని అడుగుతున్నాను. ఎంతకాలం ఉండాలని అడుగుతున్నాను. ఇంతకంటె అవమానం మరొకటి ఉంటుందా అని అడుగుతున్నాను. రాజీవ్‌గాంధీని మర్యాద చేయవచ్చు. వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉండేటప్పుడు సంజయ్‌గాంధి వచ్చినప్పుడు అన్ని ఏర్పాట్లు చేయించి ఆయన మాత్రం ఎయిర్‌డ్రోమ్‌కు వెళ్ళలేకపోయారు. వెడితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఎంత అయినా అపవాదు వస్తుందేమోనని భయపడి వెళ్ళలేదు. ఆ భయాన్ని కూడ వదలివేసి, ఆ భయాన్ని లక్ష్యపెట్టకుండా రాజీవ్‌గాంధి వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు వెడితే ఎయిర్‌పోర్ట్‌లో ఏమి జరిగింది? ఇంతకంటె అవమానకరమైన పరిస్థితి దేశంలో మరొకటి ఉంటుందా ? ఏదో మేము ఆడిపోసుకుంటున్నామని కాదు. అయిదున్నరకోట్ల ఆంధ్రజాతికి సంబంధించిన సమస్య. దక్షిణ భారత దేశంలో ఈ రాష్ట్రం ఉన్నందుకు ఈ దౌర్భాగ్యమా ? ఉత్తర భారతదేశంలో ఉన్న ఏ రాష్ట్రానికి అయినా ఇది జరిగితే మర్యాద దక్కేదా? ఆలోచించండి. ఇటువంటి అరాచకమైన పరిస్థితిని మనం ఎన్నాళ్లు కాపాడుకోవడం ?

లోక్‌అయుక్త్, ఉపలోకాయుక్త్ అనేది ఎవరికి ఉపయుక్తంగా వున్నదో నాకు ఏమి అర్థం కాదు. చెన్నారెడ్డిగారు వచ్చినప్పుడు ఒక మాట చెప్పారు. ఆయన

కేక వేశారు. వెళ్లిపోయారు. ఆయన శెలవు తీసుకున్నారు. తరువాత అంజయ్య గారు వచ్చి రావడంతోనే ఈ రాష్ట్రంలో చెన్నారెడ్డిగారి పరిపాలనలో అవినీతి విపరీతంగా పెరిగిపోయింది అని శాసనసభలో బల్లగుద్ది చెప్పి ఈ అవినీతిని అరికట్ట దానికి లోకాయుక్త ఉపయుక్త బిల్లులు పెడతాము అన్నారు. సంవత్సరం ఆరు మాసాలు అయిపోతున్నది. అక్టోబరువస్తే రెండు సంవత్సరాలు అవుతుంది. బిల్లు ప్రవేశపెట్టారు. సెలక్ట్ అయిపోయింది. సెలక్ట్ కమిటి రిపోర్ట్ వచ్చినది. రిపోర్ట్ శాసనసభకు యిచ్చారా ? అది చర్చించే అవకాశం ఈ సభకు ఉన్నదని చెప్పగలరా ? ముఖ్యమంత్రిగాని, సభా నాయకులు గాని ఉన్నదని చెప్పగలరా ? అసలు ఆ బిల్లులో

( మిస్టర్ డిప్యూటీ స్పీకర్ యిన్ ది చైర్ )

అనేక వంకలు, అనేక దొంకలు పెట్టారు. ముఖ్యమంత్రిగారిని విచారించడానికి వీలు లేదని. అది వేరే విషయం. డిటెయిల్స్‌లోకి పోవడం లేదు. ఈ బిల్లును శాసనసభలో పెట్టాలనే ఆకాంక్ష మాకు లేదా ? మేము ఎందుకు నోటీసు యిచ్చాము అనవచ్చు. నోటీసులు యిస్తూ ఉంటాము. అమలులోనికి రాని నోటీసులు. అమలులోకి రాని వాగ్దానాలు. అవన్నీ జరుగుతూనే ఉంటాయి. అందువల్ల లోకాయుక్త బిల్లు అయినా మార్చి ఆఖరికి తీసుకువస్తారా ? రేపు 15వ తేదీన ఎడ్జర్న్‌మెంట్ అనేది స్పష్టంగా తెలుస్తున్నది. పత్రికలలో వారు యదార్థం వ్రాస్తున్నారు. అది నిజం కూడనని స్పష్ట పడుతున్నది. మార్చిఆఖరుకో వోట్ ఆన్ ఎకౌంట్‌కు రావాలి గదా ? వోట్ ఆన్ ఎకౌంట్‌కు కాకపోయినా రాజ్యసభ మెంబర్స్ అయిదుగురిని ఎన్నుకోవడానికి పిలవాలి గదా ? అప్పుడు అయినా పెడతారా అని అడుగుతున్నాను. దానికి రెండు రోజుల చర్చ. ఎక్కువ రోజులు అక్కరలేదు. ప్రభుత్వం యిచ్చిన మాట నిలబెట్టుకోండి. మీ వాగ్దాన గౌరవాన్ని నిలబెట్టుకోండి. వచ్చే శాసనసభలో అయినా తప్పకుండా లోకాయుక్త బిల్లు పెడతారా ? పార్లమెంటులో కొన్ని సాంప్రదాయాలు ఉన్నాయి. సామ్రాజ్యవాదులు నశించాలి అని యిన్నాళ్లు కేకలువేశాము. రాజాధిరాజులు నశించాలి, జమీందారి పద్ధతి పోవాలి అన్నారు. రాజభరణాలు రద్దు అని చెప్పారు. ప్రతి పక్షాలు ఆటంకం వస్తున్నాయి. ఆనాటి స్వతంత్ర పార్టీ ఆటంకం వచ్చినది. వచ్చినా రాజభరణాలు రద్దు చేశాను అని చెప్పి రాజీవ్ గాంధీ ఏకైక రాజు అని ప్రచారం చేసుకోవడం కంటె అవమానకరమైన పద్ధతి యింకొకటి ఉంటుందా అని అడుగుతున్నాను. దయచేసి ఆలోచించండి. దేనికి ఈ ప్రజాస్వామ్యం ? రాజుల కొడుకులు రాజులు కరుదరనే సిద్ధాంతానికి బలి అయిపోయారు. వేలకొలది ప్రజల ప్రాణాలు బలి యిచ్చి ఈనాడు పరిపూర్ణ

స్వాతంత్ర్యం అని, ప్రజాతంత్రం అని చెప్పుకొన్నటువంటి ఈ దేశంలో రాజుల కొడుకులు రాజులు అనే సూత్రం క్రిందనే ప్రధానమంత్రి తరువాత ప్రధానమంత్రి కొడుకు ప్రధానమంత్రి అని చెప్పుకోవడం కంటె ఆత్మవంచనకరమైనది అవమానకరమైనది మరొకటి ఉంటుందా అని అడుగుతున్నాను. దయచేసి ఆలోచన చేయండి. ఎవరైనా వ్యక్తి వస్తే గౌరవించకూడదని కాదు.

గవర్నమెంట్ ఎవరిని ఏ స్థాయిలో ఎంతవరకు గౌరవించాలో దానికి కొన్ని నిబంధనలు ఉన్నాయి. దానికి కొన్ని నియమాలు ఉన్నాయి. గవర్నమెంట్ యంత్రాంగమంతా రెడ్ కార్పెట్ క్రింద సాష్టాంగదండ ప్రమాణము చేయించారు గదా? ఆరుమన్నర కోట్ల ప్రజల యొక్క ఆత్మ గౌరవాన్ని, మర్యాదను అంతటిని రెడ్ కార్పెట్ క్రింద దహనం చేశారు? దానికి ఏమైనా విలువ యిచ్చారా? రాజీవ్‌గాంధిగారు వచ్చిన సందర్భం మనవి చేస్తున్నాను. ఈ విషయాలన్ని ఆలోచన చేయండి. హై కమాండ్ నిర్ణయాలే మా పార్టీ నిర్ణయాలు కూడ కొంచెం మర్యాద ఉండాలి. రేపు ప్రొద్దున కాంగ్రెస్ ఐ ఎమ్. ఎల్. ఏ.ల చేత ఈ శాసన సభ రద్దు చేసి వెంటనే ఎలక్షన్స్ పెట్టాలని సంతకాలు పెట్టించుకున్నా ఆశ్చర్యం లేదు. సంతకాలు పెట్టక పోతే టికెట్ యివ్వము అంటే మూడు సంతకాలు పెడతారు, మాకు సంబంధించినంతవరకు మధ్యంతర ఎన్నికలను త్రికరణ శుద్ధిగా వాదిస్తున్నాము. ప్రభుత్వం అన్నిరంగాలలో, పరిపాలన దక్షతలో ఆర్థిక రంగంలో అన్నిటిలో విఫలం అయింది. మంత్రుల మాటలు ఎవరైన వింటున్నారా? ఉద్యోగస్థులు వింటున్నారా? మంత్రుల ఎదుటే ఉద్యోగులు నవ్వుకుంటున్నారు. పరిపాలన మంచి చెడ్డ అన్నదా? సపోర్ట్ ప్రైస్ 10 రూపాయలు యిస్తామని అసెంబ్లీలో ఉల్లిగడ్డ ప్రకటించి యింతకంటె తక్కువ ఇవ్వమని పట్టుదల పట్టి, యిచ్చి తీరుతామని, ప్రతి రైతుకు మళ్లీ చెప్తామని యిప్పుడు ఇవ్వలేము అని చెప్పుకోవడం ఎందుకు? అందువల్ల దయచేసి ఈ విషయాలన్ని ఆలోచన చేయండి. ఈ సూత్రాలు, ఆ సూత్రాలు అని పేరు పెట్టి దేశంలో, సమాజంలో ఉన్న మంగళ సూత్రాలు పీకే పద్ధతి చేయకండి. మంగళ సూత్రాలకు భంగం రాకుండా చూడండి. ఏ స్థితిలో ఉన్నామో అర్థం కావడంలేదు. 294 మందిలో 280 సంఖ్యాబలం కలిగి యింత బలంలో వున్న పార్టీ దాసానుదాసత్వం అనే పరిస్థితికి దిగజారిపోకుండా ఆత్మ గౌరవాన్ని కాపాడి, దేశం యొక్క ఆత్మ గౌరవాన్ని కూడ నిలబెట్టండి అని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. మచ్చేందరరావు (సికిందరాబాదు - కంటోన్మెంటు - ఎస్.సి.) :— అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంపైన తీసుకువచ్చిన అభివందన తీర్మానాన్ని

పరుస్తూ కొన్ని విషయాలు మనవి చేస్తాను. ప్రభుత్వం నెరవేర్చిన కార్యాలను అపోజిషన్ నాయకులు బలపరచకుండా ప్రతిదానిని విమర్శిస్తారు. కొన్ని సంఘటనలు చెపుతాను. హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరపలేదు అని కొన్ని ఆరోపణలు వచ్చినాయి. కార్పొరేషన్ ఎన్నికలు ఎందువల్ల జరపలేదో వారికి కూడ తెలుసు. మత కలహాలు, రెలిజియస్ ఫీలింగ్స్ దినదినము ఎక్కువ అవుతూ ఉంటే ప్రశాంత వాతావరణం వచ్చిన తరువాత జరుపుతాము అని ముఖ్యమంత్రిగారు హామి ఇచ్చారు. గ్రామ పంచాయితీ ఎన్నికలు, సమితి ఎన్నికలు జిల్లా పరిషత్ ఎన్నికలు, మునిసిపల్ ఎన్నికలు ఏ దుర్ఘటన లేకుండా సక్రమ పద్ధతిలో జరిపినందుకు ప్రభుత్వమును అభినందించాలి. అంజయ్యగారి ప్రభుత్వము వచ్చిన తరువాత కార్పొరేషన్స్‌కూ, జిల్లా పరిషత్‌లకు, సమితులకు అతి తొందరగా ఎన్నికలు జరిపించాలని గట్టి నిర్ణయం తీసుకొని తొందరగా ఎన్నికలు జరిపారు. ఈ ఎన్నికలలో ఏ దుర్ఘటనలు జరగలేదు. ఇవే బీహారులోగాని, మధ్యప్రదేశ్‌లోగాని, మద్రాసులో గాని జరిగితే ఎన్ని అల్లకల్లోలాలు అవుతాయనేది మీకు తెలిసిన, సంగతే. ఈనాడు భారీ పరిశ్రమలు నెలకొల్పడం లేదు అన్నారు. అల్యూమినియం ఇండస్ట్రి నెలకొల్పాలని క్లియరెన్స్ వచ్చినది. రంగారెడ్డి జిల్లాలో శంకరంపల్లిలో ఆర్డినెన్స్ ఫాక్టరికి క్లియరెన్స్ వచ్చినది. భారి పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. పబ్లిక్ అండర్ టేకింగ్స్ ఎంతో అధికోత్పత్తి చేస్తున్నవని రిపోర్టులు వస్తున్నాయి. గత సంవత్సరం నుంచి సింగరేణి కాలరీస్ గాని, అల్యూమినియం ఇండస్ట్రి గాని, ఆల్విన్ మెటల్ ఫాక్టరిలో గాని లాభాలు వస్తున్నాయి గాని, నష్టాలు రావడం లేదు.

శృంగేరి శంకరాచార్యులు వస్తూండడం వల్ల వారు మత గురువులు కావడం వల్ల తగిన రీతిగా సత్కారం చేసి ఆహ్వానించడం జరిగింది. దానికి కూడా ముఖ్యమంత్రి గారిపై ఆరోపణలు చేస్తున్నారు. రాజీవ్‌గాంధీ గారు పార్లమెంటు సభ్యుడు, ప్రధానమంత్రి సుపుత్రుడు, యువజన కాంగ్రెసు నాయకుడు కావడంవల్ల కొంతమంది ప్రత్యేకంగా ఆయనను అభినందించి ఉండవచ్చు, గౌరవించి ఉండవచ్చు. దానికి కూడా ముఖ్యమంత్రి గారిపై ఆరోపణలు చేయడం సబబు కాదు. ఏ ప్రభుత్వం ఉన్నా, కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వం ఉన్నా జనతా పార్టీ ప్రభుత్వం ఉన్నా, వారి వారి నాయకులు వచ్చినప్పుడు స్వాగతాలు మర్యాదలు జరుగుతాయి. వాజపేయి గారు వచ్చినా సుబ్రహ్మణ్య స్వామిగారు వచ్చినా హడావిడులు జరుగవా? కార్లు వెళ్ళవా, జీపులు వెళ్ళవా, జనం వెళ్ళరా ?

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :— వెళ్ళవద్దని అనలేదు. ముఖ్యమంత్రి గారిని న్యూనత పరచడం మంచిది కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. మహేందర్ రావు :— జనతా ప్రభుత్వం ఉన్నప్పుడు నేను అటు వైపు ఉన్నాను. 300 మంది పార్లమెంటు సభ్యులున్నప్పటికి ఎన్నో విభేదాలు వచ్చాయి. అట్లాగే కాంగ్రెసు పార్టీలోను కొన్ని ఉండవచ్చు. నేను కూడా మంత్రి కావాలని ఉండవచ్చు. దానిని గురించి విమర్శించడం సబబు కాదు. నిర్మాణాత్మకమైన సూచనలు ఇవ్వాలి. అంజయ్య గారి ప్రభుత్వంలో ఈ విధమైన పొరపాట్లు జరిగాయని చెప్పవచ్చు. ఈ విధంగా సరిదిద్దుకోవాలని చెప్పవచ్చు. కాని లేనిపోని ఆరోపణలు చేయడం మంచిది కాదని చెబుతున్నాను. పంచాయతీ రాజ్ కు సంబంధించిన ఎన్నికలను కె.ఎస్.ఆర్. మూర్తిగారు సక్రమంగా నిర్వహించారు. అదేవిధంగా మాధవరావు గారు మునిసిపల్ ఎన్నికలను జరిపించారు. కొంతమంది కమిటెడ్ ఆఫీసర్లు ఉండడంవల్ల కొన్ని చేసుకోగలుగుతున్నాము. సి. వి బ్యూటీపై చేయడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు. బుద్ధ పూర్ణిమ అని హుసేన్ సాగర్ వద్ద స్కీము తీసుకుని బొంబాయి, న్యూఢిల్లీలో మాదిరి చేయాలని కూడా వారు ప్రయత్నం చేస్తున్నారు. ఇనప్పటికీ విమర్శలు చేస్తున్నారు. అన్నింటి అభినందించాలని నేను అనడం లేదు. చేసిన పనులు ఇవి, చేయబోయే పనులు ఇవి అన్నారు గవర్నరు గారి ప్రసంగంలో, వట్టి ఆరోపణలు చేసే బదులు మంచి సూచనలు చేయాలి, నా నియోజక వర్గంలో కొన్ని ఇబ్బందులు ఉంటున్నాయి. మంచి నీళ్ల లేవు అన్నారు. అందుకే సివరేజి డ్రైనేజి బోర్డు ఒకటి వేయాలని ప్రభుత్వం నిర్ణయించారు. ఓంకార్ గారు మంచినీటి కొరత గురించి చెప్పారు. జనార్దన రెడ్డిగారు నీళ్ల వృధాగా పోతున్నాయన్నారు. దానికేమి చేయాలో చెప్పకుండా మంత్రుల ఇండ్లలో నీళ్ల వృధా అవుతున్నాయంటే ఏమి ప్రయోజనం ? మీ మంత్రులైతే మీరు చేయరా ? పురపాలక సంఘాల మంత్రి గారు చెప్పారు— కాంటోన్మెంట్ ఏరియాలో మంచి నీళ్ల లేవు, వారు బోర్ వెల్ వేసుకుని ఇండ్లలో పెట్టుకున్నారు. వాటర్ డ్రైనేజి డెవలప్‌మెంటు బోర్డు ఒకటి వేయాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నారు. అతి తొందరలో అటువంటి బోర్డు ఏర్పడి సిటీలోను పరిసర ప్రాంతాల్లోను నీటి కొరత తీరుతుందని అనుకుంటాము. గత సంవత్సరంలో నగరంలో 12 లక్షలు ఖర్చుచేసి సౌకర్యం పెంచారు. ఉస్మాన్‌సాగర్ మంచి తెచ్చినప్పటికి మంజీరా సెకండ్ ఫేజ్ వచ్చినప్పటికి కొన్ని భాగాలలో మంచి నీళ్ల లేవు. చుట్టుప్రక్కల రంగారెడ్డి జిల్లాలో మంజీరా సెకండ్ ఫేజ్ వచ్చే ఏరియాల్లో కూడా మంచి నీళ్ల ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. వీటితో డ్రైనేజి ఏర్పాటు సక్రమంగా